ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com
సుఖుం అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 5 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 229 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## బీఆర్ఎస్‌లోకి ఏనుగుల రాకేష్‌రెడ్డి

మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిక



2లో..

# ఎనీ టైమ్.. ఎనీ ప్లేస్..
# కేసీఆర్ క్రేజీ జోష్



**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):** ఊరేదైనా, నియోజకవర్గం ఏదైనా, మధ్యాహ్నమైనా, సాయంత్రమైనా ఎర్రటి ఎండలోనైనా, చలి ముసిరిన సందెవేళ అయినా.. అతడు వస్తున్నడంటే ఉత్సాహం ఉప్పెనవుతుంది. సభలు జనసంద్రాలవుతాయి. కారులో వస్తే పూలవర్షం కురిపిస్తారు. బస్సుల్లో బైలెల్లితే హారతులతో స్వాగతిస్తారు. హెలికాప్టర్‌లో ఉన్నా.. కిందినుంచే చేతులూపుతూ కేరింతలు కొడతారు. ఆ ప్రజానాయకుడు.. కేసీఆర్! జనమనోరథ సారథి.. కేసీఆర్! పదేండ్లలో మాట పదును తగ్గలేదు. పదేండ్లలో ప్రజాకర్షణ తగ్గలేదు. అతని మాటొక మంత్రం.. తూటా లెక్క సర్రున గుండెలోకి దూసుకుపోతది. అతని రూపే ఒక ఉత్సాహం.. వేల వోల్టుల కరెంటును నరానరాన నింపేస్తది.

కేసీఆర్ ప్రసంగం ప్రవాహంలా సాగుతుంది. తెలంగాణ యాస తలపాగా చుట్టుకుంటుంది. మాటలు మట్టివాసనై పరిమళిస్తాయి. ఒక ఉరుములాంటి మాట ఆయన నోటి నుంచి వెలువడితే చాలు, జనహోరుతో దిక్కులు దద్దరిల్లినట్టే! ఆలోచన–ఆవేశం సమపాళ్లలో దట్టించి



మాట్లాడితే లక్ష శతఘ్నులు ఒక్కసారి పేలినట్టే! కేసీఆర్ కండ్లముందు కనబడితేచాలు, ఆపమన్నా ఆపనన్ని ఈలలు, చప్పట్లు. 'నేనిక్కడ మొత్తుకుంటుంటే.. మీరక్కడ మొత్తుకుంటున్నరు. మీటింగ్ అయిపోయినంక ఇద్దరం కలిసి దుంకుదాం' అని బహిరంగ సభల్లో జనాన్ని ఆయన వారించిన సందర్భాలనేకం.

కేసీఆర్ పర్యటనల జోష్‌తో జిల్లా జిల్లా శిగమూగుతున్నది. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన బీఆర్ఎస్ 30 ఎన్నికల సభలు జనసునామీని తలపిస్తున్నాయి. ఏ ప్రజాఆశీర్వాద సభ చూసినా ఇదే పరిస్థితి. జననేత కోసం మిద్దెలు, చెట్లు ఎక్కి మరీ జనం ఎదురుచూస్తున్నారు.

మిగతా 2లో..



# ఢిల్లీ దొరలకు తలవంచం

- -కేసీఆర్ చేతిలోనే తెలంగాణ సురక్షితం
- -సీఎంగా ఎవరుండాలనేది నిర్ణయించేది ప్రజలే
- -గత 2 ఎన్నికల్లోనూ ప్రజలనే నమ్ముకున్నం: కేటీఆర్
- -అంబర్‌పేటలో భయంతో కిషన్‌రెడ్డి పోటీకి దూరం
- -స్వరాష్ట్రంలోనే న్యాయవాదులకు సరైన న్యాయం
- -24 నుంచి 42కు పెరిగిన హైకోర్టు జడ్జిల సంఖ్య
- -తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

మిగతా 2లో..

**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):** సావనైనా సస్తాంగానీ ఢిల్లీ దొరల ముందు కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వం తలవంచదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ చేతిలో ఉంటేనే తెలంగాణ సురక్షితంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎవరు ఉండాలని నిర్ణయించేది తెలంగాణ ప్రజలే తప్ప.. మోదీ, రాహుల్‌గాంధీలు కాదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ గత రెండు ఎన్నికల్లోనూ ప్రజలను మాత్రమే నమ్ముకున్నదని చెప్పారు. ఇప్పుడు కూడా తెలంగాణ సీఎంగా ఎవరుండాలి? ఈ రాష్ట్రాన్ని ఎవరి చేతిలో పెట్టాలి? అని ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. జలవిహార్‌లో శనివారం నిర్వహించిన '10 వసంతాల తెలంగాణలో–న్యాయ వ్యవస్థ ప్రగతిపథం' తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా? అని రాహు ల్ గాంధీ అంటున్నారని..



# 13 నుంచి సీఎం సభలు

**28 వరకు బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలు**
**16 రోజులపాటు నిర్వహణ**
**రెండో విడతలో మొత్తం 54 నియోజకవర్గాల్లో ప్రచారం**



**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):** సీఎం కేసీఆర్ నియోజకవర్గాల పర్యటన రెండో షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 13 నుంచి 28వ తేదీ వరకు సీఎం కేసీఆర్ 16 రోజులపాటు నియోజకవర్గాల పర్యటన కొనసాగనున్నది. 54 నియోజకవర్గాల సభల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. ఈ నెల 28న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభతో అధినేత పర్యటన ముగియనున్నది.ఈ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభల్లో ఈ నెల 25న జీహెచ్ఎంసీ పరిధిలోని 24 అసెంబ్లీ నియోజకవర్గాల సమాహారంగా బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించనున్నది. ఈ నెల 13 నుంచి 28వ తేదీ వరకు ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించనున్నారు.

# నేపాల్‌లో భారీ భూకంపం.. 128 మంది మృతి



# దేశానికి దారిదీపం తెలంగాణ

సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అద్భుత పురోగతి
ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వెల్లడి



మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులపై

# ఎల్‌అండ్‌టీ కీలక ప్రకటన..!

**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):** మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణ పనులపై ఎల్‌అండ్ సంస్థ కీలక ప్రకటన చేసింది. బ్యారేజీలో ఏడో బ్లాక్ పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నామని సంస్థ ప్రకటించింది. పగుళ్లు వచ్చిన పియర్ల పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేసింది. ప్రభుత్వం ఇచ్చిన డిజైన్లు, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగానే ఆనకట్టను నిర్మించినట్లు సంస్థ పేర్కొంది. ఐదు సీజన్లుగా వరదలను ఆనకట్ట ఎదుర్కొందని తెలిపింది. మేడిగడ్డ బ్యారేజీని 2019లో అప్పగించినట్లు తెలిపింది. మేడిగడ్డ అంశం ప్రస్తుతం అధికారుల పరిశీలన, చర్చల్లో ఉందని చెప్పింది. తుదిపరి కార్యాచరణపై అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, నిర్ణయం చెప్పగానే దెబ్బతిన్న భాగం పునరుద్ధరణ చర్యలు చేపడుతామని వివరణ స్పష్టం చేసింది.



# తెలంగాణపై కాంగ్రెస్ కుట్ర

**ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు తరలించే యత్నం**
**ఎన్నికల పేరుతో డీకే శివకుమార్ వచ్చేది అందుకే**
**రేవంత్‌రెడ్డి బెంగళూరు కోసం పనిచేస్తున్నారా?**
**బీఆర్ఎస్ సీనియర్ నేతదాసోజు శ్రవణ్ ఫైర్**

మిగతా 2లో..

**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):** తెలంగాణ పరిశ్రమలను దొడ్డిదారిన కర్ణాటకకు తరలించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని బీఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ ఆరోపించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని పరిశ్రమలను దొడ్డిదారిన



## ఎనీ టైమ్.. ఎనీ ప్లేస్..

# కేసీఆర్ క్రేజీ జోష్

ప్రతి నియోజకవర్గంలో సగటున 2 లక్షల మంది ఓటర్లు ఉన్నారనుకుంటే.. ఆ నియోజకవర్గంలో జరిగే కేసీఆర్ సభకు తక్కువలో తక్కువగా నాల్గోవంతు మంది హాజరవుతున్నారని ఒక అంచనా. అంటే ప్రతి నలుగురిలో ఒక్కరు సభకు వస్తున్నట్టే. అదీ ఆయన ప్రజాకర్షణ.. ప్రజాదరణ.. అదీ ఆయన సమ్మోహనశక్తి. అదీ క్రేజీఆర్!

గులాబీ వాన
సిద్దిపేట జిల్లా కోనాయిపల్లి మురిసిపోయింది. తమ ప్రాంత ముద్దుబిడ్డ, ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామానికి రావడంతో ఆనందానికి లోనైంది. ఎన్నికల్లో పోటీకి దిగిన ప్రతిసారి కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తారు కేసీఆర్. ఈసారి కూడా అదే పాటించారు. శనివారం పూజలు చేయడానికి వచ్చిన సీఎం కేసీఆర్‌కు గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గులాబీ పూలవర్షంలో ముఖ్యమంత్రి
తడిసి ముద్దయ్యారు.

అదిగదిగో సారు
మోతె మట్టిని ముడుపుగట్టి తెలంగాణ ఉద్యమాన్ని భుజానికెత్తుకున్న రోజునుంచీ నిజామాబాద్ జిల్లా వేల్పూర్ కేసీఆర్ వెంట నడిచింది. గురువారం ఎన్నికల ప్రచారం కోసం కేసీఆర్ వేల్పూరు రాగా జనం తండోపతండాలుగా తరలివచ్చారు. సభకు హాజరైన ఓ మహిళ తన కుమారుడిని భుజాలపై ఎత్తుకుని.. ముఖ్యమంత్రిని చూపిస్తూ, ఇలా పిడికిలి బిగించి ‘జై తెలంగాణ’ అని నినదించింది.

పూనకాలు లోడింగ్..
గత నెల 17న సిరిసిల్లలో ప్రజాఆశీర్వద సభకు ప్రజానీకం వేలాదిగా తరలివచ్చింది. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జేజేలు పలికింది. ప్రధానంగా యువత ‘జై కేసీఆర్’ ‘జైజై కేసీఆర్’ అంటూ నినదించింది. ‘ఓట్ ఫర్ కారు.. ఓట్ ఫర్ బీఆర్ఎస్’ అంటూ ప్లకార్డులను ప్రదర్శించింది. తెలంగాణ అంతటా ఇదే జోష్.

రీ సౌండ్..
సీఎం కేసీఆర్ సెంటిమెంట్‌గా భావించే సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో అక్టోబర్15న నిర్వహించిన ఆశీర్వాద సభలోని దృశ్యమిది. సీఎంను చూసి యువత పొంగిపోయింది. కేరింతలతో తమ ఆనందాన్ని వ్యక్తంచేసింది. మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారమని చెప్తూ.. కేసీఆర్‌పై తమ అభిమానాన్ని చాటుతూ యువతులు ఇలా జోష్‌ను నింపారు.

గులాబీల జెండలమ్మ..

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం జీళ్లచెర్వులో గత నెల 27న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ జోష్ ఇది. ఈ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేసీఆర్ తొలి ప్రచార సభ. ప్రత్యర్థులపై సీఎం వదిలిన ఒక్కో వాగ్బాణానికి గులాబీ శ్రేణులు, అభిమానుల నుంచి మంచి స్పందన వచ్చింది. సీఎం కేసీఆర్‌కు మద్దతు తెలుపుతూ ‘ఎత్తర గులాబీ జెండా’ అన్నట్లు పార్టీ నాయకులు గులాబీ కండువా ఎత్తిన దృశ్యమిదీ..!

గత నెల 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో జరిగిన ప్రజా ఆశీర్వాదసభలో సీఎం కేసీఆర్‌ను చూసేందుకు జనం ఎగబడ్డారు. సభా ప్రాంగణానికి కేసీఆర్ హెలికాప్టర్ రాగా, తమ అభిమాన నేతను ఫోన్లలో బంధించేందుకు యువకులు ఇలా పోటీపడ్డారు.

అభిమానం.. అభివాదం!
ఖమ్మం జిల్లాలో సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారం ఉద్వేగంగా సాగింది. ప్రజా ఆశీర్వాద సభకు హెలికాప్టర్‌లో వస్తున్న సీఎం కేసీఆర్‌ను చూసి చేతులూపుతూ సత్తుపల్లి ఇలా స్వాగతం పలికింది.

నారాయణఖేడ్ నియోజకవర్గం 30 అక్టోబర్ 2023

అభిమాన ప్రభం‘జనం’
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో అక్టోబర్ 30న నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభతో పట్టణం గులాబీమయమైంది. కేసీఆర్‌ను చూసేందుకు భారీగా ప్రజలు తరలిరావడంతో సభాప్రాంగణం కిక్కిరిసి పోయింది. దీంతో ప్రజలు సమీపంలో భవనాలపైకి ఎక్కి అభిమాన నేతను కండ్లరా చూసి ఆనందానికి లోనయ్యారు.

వన్స్‌మోర్.. సీటీ మార్..
ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని జీళ్లచెర్వులో గత నెల 27న జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన మొట్టమొదటి సభ. ఆయన్ను చూసేందుకు సభకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. సభలో ఓ మహిళ ఇలా విజిల్ వేస్తూ తన ఆనందాన్ని చాటుకున్నారు.

కేసీఆరే కల్పవృక్షం

అక్టోబర్ 18న మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌ను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. సభాస్థలికి చేరుకున్న వేలాదిమంది అభిమానులు, బీఆర్ఎస్ కార్యకర్తలు అక్కడున్న చెట్లు, పుట్టలు ఎక్కిమరీ కేసీఆర్‌ను చూసేందుకు ఎగబడ్డారు. సభ ముగిసేవరకూ ఇలానే ఉండి అభిమానాన్ని చాటుకున్నారు.

జైకొట్టె తెలంగాణ
అక్టోబర్ 29న కోదాడలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగిస్తుండగా చెయ్యెత్తి మద్దతు తెలుపుతున్న బీఆర్ఎస్ శ్రేణులు. గులాబీవనంలా మారిన సభాస్థలిలో కార్యకర్తలు కేసీఆర్‌కు జైకొట్టారు. ప్రవాహంలా సాగిన సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఫిదా అయిపోయారు.

# బీఆర్ఎస్‌లోకి ఏనుగుల రాకేష్‌రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):**
బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్.. భవిష్యత్ తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన నాయకుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రశంసించారు. బీజేపీకి రాజీనామా చేసిన రాకేశ్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ రాకేశ్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థి కడియం శ్రీహరి, జనగాం అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్.. భవిష్యత్ తెలంగాణ నిర్మాత కేటీఆర్. వారి సారథ్యంలో ఈ రోజు బీఆర్ఎస్‌లో చేరుతున్నందుకు సంతోషపడుతున్నాను. ఎంతో మంది యువ నాయకులను, ప్రజాప్రతినిధులను తయారు చేసి శరవేగంగా తెలంగాణను ముందుకు తీసుకెళ్తున్నారు. పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని, ప్రజాసేవకు అంకితం కావాలని నేను 11 ఏండ్ల క్రితం అమెరికాలో ఉన్నత ఉద్యోగం వదిలేసి వరగంగల్ గడ్డ మీద అడుగుపెట్టి, బీజేపీలో చేరాను. నాటి నుంచి మొన్నటి వరకు పార్టీయే ప్రాణంగా, కార్యకర్తలను కుటుంబ సభ్యులగా భావించి ప్రజలకు అంకితమై సేవలందించాను. ఎన్నో కార్యక్రమాలు, పోరాటాలు చేశాను. 6 వేల ఓట్లు ఉన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో బీజేపీ గెలుస్తద అన్న స్థాయికి తీసుకెళ్లాను. బీజేపీని ప్రతి గుడిసెకు తీసుకెళ్లాను అని రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.

బీజేపీలో యువతకు ప్రాధాన్యం లేదు..
భారతీయ జనతా పార్టీలో యువతకు ప్రాధాన్యం లేదు. ప్రతిభకు స్థానం లేదు. ప్రజాబలం ఉన్నటువంటి వారికి గుర్తింపు లేదు. డబ్బులు ఉన్నవారికే గుర్తింపు ఉంది. తేజస్వి సూర్యను చూపించి యువకులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పి దేశమంతా ప్రచారం చేస్తారు. తెలంగాణకు కూడా, వరంగల్ కూడా ప్రతి జిల్లాకు సూర్య కావాలని ఆలోచన లేదు. కానీ బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో యువ నాయకులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, జడ్పీ చైర్‌పర్సన్లు అయ్యారు. పనితనానికి ప్రాధాన్యం లేనటువంటి బీజేపీలో కొనసాగడం అవసరం లేదని చెప్పి రాజీనామా చేశాను. ఒక విజన్, ఎజెండా లేదు. ఒక మేనిఫెస్టోను కూడా విడుదల చేయలేదు. బీజేపీ ఆదరణ కోల్పోయింది. అగ్ర నాయకులు సైతం ఇతర పార్టీలకు వెళ్తున్నారు. బీఆర్ఎస్‌లో చేరుతున్నారు అని రాకేశ్ రెడ్డి తెలిపారు.

కేసీఆర్ జై తెలంగాణ అని నినదిస్తే.. పిల్లాజెల్లా ఏకమై రాష్ట్రం కోసం కొట్లాడారు..
సమైక్య రాష్ట్రంలో ఎన్నో రకాల వివక్షలు, అనేక రంగాల్లో నిర్లక్ష్యం. ఎడారిలో నీటి చెలిమెలాగా కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి ఆశాకిరణంగా కనబడ్డారు. ఉద్యమానికి ఊపిరిలూదారు. ఆవేశానికి ఆలోచన జోడించి, తెలంగాణను సాధించారు. నాయకుడు సమర్థుడు అయితే వానపాములు సైతం నాట్యమాడుతాయన్నట్లుగా కేసీఆర్ జై తెలంగాణ నినాదం ఎత్తుకుంటే పిల్లాజెల్లా ఏకమైన రాష్ట్రం కోసం కొట్లాడారు అని రాకేశ్ రెడ్డి గుర్తు చేశారు.

కేటీఆర్ 40 నిమిషాలు మాట్లాడి నేపథ్యం తెలుసుకున్నారు..
లక్ష్యం ఉంటే ఆ భగవంతుడే తోవ చూపిస్తడు. కొట్లాది గుండెల్లో అంతర్లీనంగా ఉన్నటువంటి తెలంగాణ వాదానికి కేసీఆర్ రూపురేఖలు ఇచ్చారు. తెలంగాణకు ఎప్పుడు ఏం అవసరమో, ఏం చేయాలని తెలిసిన వ్యక్తి కేసీఆర్. ఆ రకంగా గత 11 ఏండ్లుగా సంపూర్ణమైన అవగాహనతో తెలంగాణను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తున్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. శాశ్వత పనులకు శ్రీకారం చుట్టారు. ఒక దూరదృష్టితో నిర్మాణాత్మకంగా తెలంగాణను ముందుకు తీసుకెళ్తూ.. ద్వితీయ శ్రేణి నగరాలకు కూడా ఐటీని విస్తరించారు కేటీఆర్. వారిని నేను కొద్దిరోజుల క్రితం కలిశాను. 40 నిమిషాలు మాట్లాడారు. రెండు నిమిషాలు మాట్లాడి పంపిస్తరు అనుకున్నాను. కానీ నా నేపథ్యం తెలుసుకున్నారు. చాలా ఫ్రాంక్‌గా మాట్లాడారు. వారి మనస్తత్వం చూసిన తర్వాత ఇలాంటి నాయకుడి తోటి ప్రయాణం చేయాలనే భావన కలిగింది. బీజేపీలో 11 ఏండ్లు అగ్ర నాయకులతో పని చేశాను. కానీ 40 నిమిషాలు టైం ఇచ్చి నా నేపథ్యాన్ని కనుగొన్న నాయకుడు ఎవరూ లేరు. రామన్న ఒక విజన్ ఉన్న నాయకుడు.. అందుకే భవిష్యత్ తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని పేర్కొన్నానని రాకేశ్ రెడ్డి తెలిపారు.

అక్కున్న చేర్చుకున్నది కేసీఆర్, కేటీఆరే..
నాకు బీజేపీ టికెట్ ఇవ్వన్నప్పుడు కార్యకర్తలు బాధపడుతారు. అది సహజమే. కానీ గుడిసెల్లో ఉన్నవారు ఏడ్చారు. మా వారు ఎవరూ మందలించలేదు. కేసీఆర్, కేటీఆర్, పల్లా రాజేశ్వర్ రెడ్డి నన్ను అక్కున చేరుకున్నారు. ప్రశ్నించే గొంతుకను పాలనలో భాగస్వామం చేయాలని నన్ను ఆహ్వానించారు. మూడోసారి బీఆర్ఎస్ విజయం సాధించేందుకు అన్నిరకాలుగా పని చేస్తాను అని రాకేశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కాళరాత్రులే గతి

### బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రజల కష్టాలు దూరం

### ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి




మోర్తాడ్, నవంబర్ 4: అబద్ధాల కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేస్తే.. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో మళ్లీ కాళరాత్రులే మిగులుతాయని బీఆర్ఎస్ బాల్కొండ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సూచించారు. శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని సుంకెట్, దోన్‌పాల్, గాండ్లపేట్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్ల మాటలు నమ్మి వారికి ఓటేస్తే.. కరెంటు ఎప్పుడు వస్తుందో.. పోతుందో వేచిచూడాల్సిన పరిస్థితులు ఉంటాయని, అర్ధరాత్రుల్లో కాళ్లు కాలువలో పెట్టి పడుకోవాల్సిన రోజులు తిరిగి వస్తాయని హెచ్చరించారు.

మొన్ననే కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ వ్యవసాయానికి 5 గంటల కరెంటు కూడా ఇవ్వలేని స్థితిలో ఉందని దుయ్యబట్టారు. మహారాష్ట్రలో బీజేపీ అధికారంలో ఉన్న ప్రాంతంలో సాగుకు 5హెచ్‌పీ మోటరుకు కనెక్షన్ కావాలంటే ప్రభుత్వానికి రూ.2 లక్షలు కట్టాలి, కనెక్షన్ తీసుకోవడానికి ఖర్చులు, ఇక ఏటా సాగునీరు కోసం రూ.10,500 చెల్లించాలి. వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో చేయని పనులు తెలంగాణలో ఏవిధంగా చేస్తారో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్ 50 ఏండ్లు, టీడీపీ పొత్తుతో 20 ఏండ్లు పాలించిన బీజేపీలు ఇంటింటికీ నల్లాలు, ఆడబిడ్డల పెండ్లిలకు కల్యాణలక్ష్మి, బీడీ కార్మికులకు పింఛన్, రైతులకు సాగునీరు, రైతుబంధు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలో చేయని విధంగా ఇక్కడ అభివృద్ధి జరిగిందని, ఇదంతా సీఎం కేసీఆర్ వల్లే సాధ్యమైందని ఉద్ఘాటించారు.

## నేపాల్‌లో భారీ భూకంపం..

## 128 మంది మృతి



కఠ్మండూ: హిమాలయ దేశం నేపాల్‌లో భారీ భూకంపం వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రివేళ 11.32 గంటలకు భూమి కంపించింది. దీని తీవ్రత 6.4గా నమోదయిందని నేషనల్ ఎర్త్‌క్వేక్ మెజర్‌మెంట్ సెం తెలిపింది. జాజర్‌కోట్ జిల్లాలోని లామిదండా ప్రాతంలో భూకంప కేంద్రం ఉన్నదని వెల్లడించింది. భూఅంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని పేర్కొంది. నెల రోజుల వ్యవధిలో నేపాల్‌లో భూకంపం రావడం ఇది మూడోసారి.భూకంపం ధాటికి చాలా ఇండ్లు నేలమట్టమయ్యాయి. పలు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఇప్పటివరకు 128 మంది మరణించారని అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతుల్లో జాజర్‌కోట్ జిల్లాకు చెందినవారు 34 మంది ఉండగా, పశ్చిమ రుకుమ్ జిల్లాలో మరో 35 మంది ఉన్నారు.కాగా, మృతుల కుటుంబాలకు నేపాల్ ప్రధాని పుష్ప కమల్ సంతాపం తెలిపారు. దేశంలోని మూడు భద్రతా సంస్థలు రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయని, బాధితులను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నాయని చెప్పారు. దైలేఖ్, సల్యాన్, రొల్పా జిల్లాల్లో కూడా పలువురు మృతిచెందారని, ఆస్తి నష్టం సంభవించిందని చెప్పారు. నేపాల్‌లో గత నెల 3న 6.3 తీవ్రతతో భారీ భూకంపం వచ్చింది. దీనివల్ల భారత్‌లోని ఢిల్లీ–రాజధాని ప్రాంతంలో కూడా కదలికలు సంభవించాయి. నేపాల్‌లో 2015లో 7.8 తీవ్రతతో వచ్చిన భూకంపం వల్ల 12 వేల మంది మరణించారు. పది లక్షలకుపైగా నిర్మాణాలు ధ్వంసమయ్యాయి.

# దేశానికి దారిదీపం తెలంగాణ

**హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి దారిదీపమైందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అద్భుత పురోగతి సాధించిందని తెలిపారు. కేసీఆర్ పాలన దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని పేర్కొన్నారు. చేనేత కార్మికులకు అండగా నిలుస్తూ వారి సంక్షేమం కోసం దేశంలో ఎకడా లేనన్ని కార్యక్రమాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.

మహారాష్ట్రలో చేనేత కార్మికులు పడుతున్న బాధలు, కష్టాలు తీరాలంటే తెలంగాణ అభివృద్ధి నమూనానే ఏకైక పరిషారమని చెప్పారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా ఇటీవల మహారాష్ట్రలోని సోలాపూర్‌కు వెళ్లిన కవిత అకడి వస్త్ర పరిశ్రమలను సందర్శించారు. వాటి నిర్వాహకులతో, కార్మికులతో మాట్లాడారు.

ఆ సంభాషణ వీడియోను శనివారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. మహారాష్ట్రలో వస్త్ర పరిశ్రమలతోపాటు ఇతర పరిశ్రమలకు నీటి కొరత, విద్యుత్తు కొరత తీవ్రంగా ఉన్నదని, విద్యుత్తు చార్జీలు కూడా చాలా ఎకువగా ఉన్నాయని కార్మికులు కవిత దృష్టికి తీసుకొచ్చారు. మౌలిక సదుపాయాలు కూడా సరిగ్గా లేవని చెప్పారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం వస్త్ర, చేనేత పరిశ్రమదారులు, కార్మికుల అభివృద్ధి, సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలను వారు ప్రశంసించారు.

చేనేత పరిశ్రమకు అనేక రాయితీలు
తెలంగాణలో పవర్‌లూమ్ పరిశ్రమలకు సీఎం కేసీఆర్, టెక్స్‌టైల్‌శాఖ మంత్రి కేటీఆర్ అనేక రాయితీలు కల్పిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలకు నీటి కొరత, విద్యుత్తు కొరత లేకుండా సీఎం కేసీఆర్ దూరదృష్టితో అనేక సంసరణలు చేపట్టారని వివరించారు. ఈ చర్యల వల్ల పరిశ్రమలు నడుపుతున్న వారికే కాకుండా కార్మికులు, ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం చేకూరుతున్నదని చెప్పారు. బతుకమ్మ చీరలను రాజకీయం చేసిన కాంగ్రెస్‌కు మహిళలు కర్రుకాల్చి వాతపెడుతారని తేల్చి చెప్పారు.

# తెలంగాణపై కాంగ్రెస్ కుట్ర

బెంగళూరుకు తరలించడానికి ప్రయత్నిస్తున్న డీకే శివకుమార్, కాంగ్రెస్ ముమ్మాటికీ తెలంగాణ ద్రోహులేనని అన్నారు. ఈ దుర్మార్గంపై తెలంగాణ సమాజానికి రేవంత్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 24 గంటల కరెంట్ సరఫరా, సింగిల్ విండో పాలసీ టీఎస్ఐపాస్, అద్భుతమైన రాయితీలు, ఇండస్ట్రీ ఫ్రెండ్లీ మినిస్టర్ కేటీఆర్, ఇండస్ట్రీ ఫ్రెండ్లీ కేసీఆర్ గవర్నెన్స్, అద్భుతమైన లా అండ్ ఆర్డర్‌వంటి వాటితో హైదరాబాద్‌కు పరిశ్రమలు వస్తున్నాయని తెలిపారు.

డీకే శివకుమార్‌కు దమ్ముంటే బెంగళూరును కూడా హైదారాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేసుకోవాలని, అంతేతప్ప ఎన్నికల పేరుతో వచ్చి దొంగచాటున పరిశ్రమలు తరలించే కుట్రలు చేయడమేంటని మండిపడ్డారు. ఫాక్స్‌కాన్ కంపెనీని తెలంగాణకు తీసుకురావడానికి మంత్రి కేటీఆర్ ఐదేండ్లు కృషి చేశారని గుర్తు చేశారు. తద్వారా రూ.3,500 కోట్ల పెట్టుబడి, సుమారు 10 లక్షల మందికి ఉపాధి దొరుకుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఆ 10 లక్షల మంది పొట్టకొట్టాలని చూస్తున్నదని మండిపడ్డారు. హైదరాబాద్‌లో శంకుస్థాపన అయిపోయి.. పనులు జరుగుతున్న కంపెనీని బెంగళూరు తరలించే కుట్ర జరుగుతుంటే.. రేవంత్ ఎందుకు నోరెత్తడం లేదని ప్రశ్నించారు. డీకే శివకుమార్ నేతృత్వంలో రేవంత్ కర్ణాటక కోసం పనిచేస్తున్నారని, తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు.

రేవంత్, డీకే శివకుమార్‌లాంటి మోసగాళ్ల పట్ల తెలంగాణ సమాజం జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రూ.2.5 లక్షలకోట్ల పెట్టుబడులు, 50 లక్షల ఉద్యోగాలు వచ్చే ఐటీఐఆర్‌ను బీజేపీ తన్నుకుపోయిందని.. ఇవాళ ఫాక్స్‌కాన్‌ను కాంగ్రెస్ తన్నుకుపోవాలని చూస్తున్నదని మండిపడ్డారు. ఇలాంటి తెలంగాణ ద్రోహులకు కర్రుకాల్చి వాత పెట్టాలా? వద్దా? అనేది తెలంగాణ సమాజం ఆలోచించుకోవాలని సూచించారు. కర్ణాటక కాంగ్రెస్, తెలంగాణ కాంగ్రెస్ కలిసి నేడు ఇండస్ట్రీ పోచింగ్ చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు విజ్ఞత, వెన్నెముక లేని నాయకులని మరోసారి నిరూపించుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ బానిసత్వపు నాయకులవల్ల తెలంగాణకు న్యా యం జరగదని, తెలంగాణ సమా జం, యువత ఆ విషయాన్ని గుర్తించాలని కో రారు. ఆయన వెంట రాష్ట్ర టూరిజం కా ర్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కో లేటి దామోదర్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ దొరలకు తలవంచం

ఢిల్లీ దొరలకు, నాలుగు కోట్ల ప్రజలకు మధ్య ఇప్పుడు పోరాటం జరుగుతున్నదని చెప్పారు. 1969 ఉద్యమంలో 370 మందిని పిట్టలను కాల్చినట్టు కాల్చి చంపింది రాహుల్‌గాంధీ నాయనమ్మ అని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది యువకుల చావుకు కారణం ఢిల్లీ కాంగ్రెస్ నాయకులేనని, అందుకే సోనియాగాంధీని ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు బలిదేవతగా అభివర్ణించిన విషయాన్ని గుర్తు చేశారు.పైసలు పంచుకుంటూ అడ్డంగా దొరికిన రేవంత్‌రెడ్డి.. సీఎంని గన్‌పార్క్ వద్దకు రమ్మని అనడం సిగ్గుచేటని మండిపడ్డారు. వచ్చేది లేదు.. సచ్చేది లేదుగానీ.. బీజేపీ బీసీ సీఎంను చేస్తదట అని ఎద్దేవా చేశారు. అంబర్‌పేటలో పోటీచేస్తే ఓడిపోతానని కిషన్‌రెడ్డికి తెలిసే.. కాలేరు వెంకటేశ్ మీద నిలబడేందుకు భయపడ్డారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉద్యోగులకు 73 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామన్న కేటీఆర్.. మన కడుపుకొట్టే కాంగ్రెస్ కావాలా? కడుపు నింపే బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా? అనేది ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు. రిస్క్ తీసుకొని తెలంగాణను ఇంకోని చేతులో పెట్టొద్దని సూచించారు.

తెలంగాణలోనే న్యాయం
తెలంగాణ ఏర్పాటు తర్వాతే ఇక్కడి న్యాయ వ్యవస్థలోని వారికి న్యాయం చేకూరిందని, హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 24 నుంచి 42కు పెంచుకోవడంతోపాటు కొత్త జిల్లాల్లో కోర్టులను ఏర్పాటు చేసుకున్నామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్ని ఒడిదొడుకులు ఎదుర్కొన్నా.. న్యాయవాదులు వెనకడుగు వేయలేదని, విద్యార్థులతో సరిసమానంగా ఉద్యమం చేశారని చెప్పారు. ఉద్యమంలో వందల, వేల కేసుల్లో ఒక్క రూపాయి కూడా ఆశించకుండా తమతో నిలబడి, అండగా నిలిచారని ప్రశంసించారు. న్యాయవాదులందరికీ ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల డిమాండ్లను నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలి :

-ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించరాదు..
-ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలి..
-ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్...




భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/నవంబర్ 4/అక్షరం న్యూస్ :

అభ్యర్థుల ఖర్చులు కచ్చితంగా నమోదు చేయాలని శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదు చేయాలనీ ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల వ్యయ, ఎంసీఎంసి, ఆబ్కారీ, ఆదాయపు పన్ను శాఖ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసనసభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలను నామినేషన్ వేసిన నాటి నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు ఎన్నికల వ్యయ పరిశీలన బృందాలు ఖచ్చితంగా నమోదులు చేయాలని చెప్పారు. ఎన్నికల నిర్వహణ కోసం భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలైన్స్ టీములు, వీడియో సర్వేలైన్స్, వీడియో పరిశీలన టీము, అకౌంటింగ్ టీము సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో సమర్థవంతంగా తమ తమ బాధ్యతలను నిర్వర్తించేలా చూడాలని అన్నారు. ఎన్నికల వ్యయ ఖర్చులు పర్యవేక్షణకు ఏర్పాటు చేసిన టీముల విధుల నిర్వహణ పర్యవేక్షణ బావుందని జిల్లా ఎన్నికల అధికారి పర్యవేక్షణలో టీములు బాగా చేస్తున్నాయని కితాబునిచ్చారు. ఎన్నికల్లో పోటీచేసే రాజకీయపార్టీల అభ్యర్థుల ఖర్చుల వివరాలను సహాయ వ్యయ పరిశీలకులు, అకౌంటింగ్ టీం, వీఎస్టి, వీవీటీలు నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. రాజకీయపార్టీలు, అభ్యర్థుల నిర్వహించే ర్యాలీలు, బహిరంగసభలు, సమావేశాలు, రోడ్లన్నింటిని వీడియో సర్వేలైన్స్ టీం సభ్యులు రికార్డింగ్ చేసి వీడియో పరిశీలన సభ్యుల ద్వారా సదరు వీడియోలను పరిశీలించి వివరాలను అకౌంటెంట్ సభ్యులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అకౌంటింగ్ టీం సభ్యులు వివరాలను షాడో అబ్జర్వేషన్ రిజిష్టర్లో నమోదు చేయాలని, అనంతరం పూర్తి వివరాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించాలన్నారు. ర్యాలీలు, సమావేశాల ద్వారా నిర్వహించిన పార్టీ, ప్రచార ఖర్చులు నిర్ణయించిన రేట్ల ప్రకారం నమోదు చేయాలని, పోటీచేసే అభ్యర్థులు తమ ప్రచార వ్యయ ఖర్చులు, వ్యయ అకౌంట్లు, రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నామినేషన్ వేసిన సందర్భంగా, ఎన్నికల అనంతరం పరిశీలన చేయనున్నారని అన్నారు. పరిశీలనకు మధ్య మూడు రోజుల వ్యవధి ఉండాలని ఆయన స్పష్టం చేశారు. అనుమతి తీసుకున్న వాహనాలకంటే ఎక్కువ ఉపయోగించిన ఖర్చులు నమోదుచేసి అనుమతి రద్దు చేయాలన్నారు. ఒకరు అనుమతి తీసుకున్న వాహనం వేరే అభ్యర్థి ఉపయోగించరాదని,
ఆ అభ్యర్థి వ్యయంలో ఖర్చు నమోదుచేసి అనుమతులు రద్దు చేయాలన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలో ఎన్నికల ప్రకటనలు, జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సర్టిఫికేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఎస్ ఎస్ టికి మేజిస్ట్రేట్ పవర్ ఉన్న అధికారి, పోలీస్ సిబ్బంది ఉండాలని చెప్పారు. సమాస్మా ఇల్లందు, కొత్తగూడెం సెన్సిటివ్ నియోజకవర్గాలైనందున అదనపు ఏ ఈ ఓలను ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో వ్యయ పరిశీలన నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వేంకటేశ్వరరెడ్డి, ఎంసీఎంసి నోడల్ అధికారి, ఎంఎంసి నోడల్ అధికారి రుక్మిణి, ఆబ్కారి నోడల్ అధికారి జానయ్య, ఆదాయపు పన్ను నోడల్ అధికారి సింధు, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజకవర్గాల సహాయ వ్యయ నోడల్ అధికారులు, ఎఫ్ఎస్టీ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపే లక్ష్యం : తోకల శ్రీనివాస్‌రెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 04/ అక్షరం న్యూస్ :
భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు శ్రమించాలని బీజేపీ రాజేంద్రనగర్ అసెంబ్లీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రోజు శంషాబాద్ మండలం జుకల్ గ్రామం నుంచి యువకులు పెద్ద ఎత్తున బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఆయన పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌లు నియోజకవర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధికి దూరమైందన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రికూటేశ్వర ఆలయ చైర్మన్ గా సురేందర్ రెడ్డి

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 4 (అక్షరం న్యూస్):



మండలంలోని ముత్తారం గ్రామంలో అతి ప్రాచీన కాకతీయుల కాలంలో ప్రసిద్ధిగాంచిన త్రికూటేశ్వర ఆలయ చైర్మన్ గా ఏనుగు వెంకట సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా వనపర్తి రవీందర్, కోశాధికారిగా ఏనుగు ధర్మారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధిలో తాను నిరంతరం కృషి చేస్తూ, సరస్వతి ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని భక్తులకు అందుబాటులో తెచ్చి మహా శివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు వచ్చేలా తమ కార్యవర్గం కృషిచేసిందని అన్నారు. అలాగే నూతన కార్యవర్గాన్ని స్వాగతిస్తూ తాము ఎల్లవేళలా ఆ పరమశివుని సేవలో తమ వంతు సహకారం నూతన కార్యవర్గానికి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఊరడి జయపాల్ రెడ్డి, మోకిడి వరుణ్, సింగిరెడ్డి రాజు రెడ్డి, ఏనుగు విజయ ప్రసాద్ రెడ్డి, వడ్డేపల్లి చక్రపాణి, ఇంగే తిరుపతి, అరవింద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాలకు బిఆర్ఎస్ తీవ్ర అన్యాయం..

### – సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ రెడ్డి



రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ నవంబర్– 4 (అక్షరం న్యూస్):
సిరిసిల్ల మున్సిపల్ లో విలీనమైన గ్రామాలను బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోకుండా పక్కనపెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని, భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే విలీన గ్రామాలను గ్రామ పంచాయతీలుగా మారుస్తామని సిరిసిల్ల బిజెపి అభ్యర్థి రాణి రుద్రమ హామీ ఇచ్చారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డు రగుడు లో ప్రజా ఆశీర్వాద పాదయాత్ర స్థానిక బిజెపి నాయకులతో కలిసి రాణి రుద్రమ ప్రారంభించారు. ఈ సందర్భంగా రగుడు, చంద్రంపేట , శ్రీనగర్ కాలనీ, శాంతినగర్, అంబేద్కర్ నగర్, రెడ్డివాడ, రాళ్ళబావి, పెద్దబజార్, లాల మల్లేశం బజార్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా శాసనసభ్యుడిగా, 10 ఏళ్ళుగా కేటీఆర్
అధికారంలో ఉండి, సిరిసిల్ల ప్రజలకు ఏమాత్రం న్యాయం చేయకుండా నిర్బంధాలకు, అక్రమాలకు, అరెస్టులకు పూరి చేశాడని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశీర్వాదంతో బిజెపి అభ్యర్థిగా తాను సిరిసిల్లకు రావడం జరిగిందన్నారు. విలీన గ్రామాలకు న్యాయంగా దక్కవలసిన హక్కులను కేటీఆర్ కాలరాసాడని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా తనను అసెంబ్లీకి పంపిస్తే కొట్లాడి విలీన గ్రామాలను మళ్ళీ గ్రామపంచాయతీలుగా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో దేశం అభివృద్ధి పదంలో కొనసాగుతుందని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే సిరిసిల్లాను దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేస్తానన్నారు. విద్యా, వైద్యం ,ఉపాధికి బిజెపి పెద్దపీట వేస్తుందని, కమిషన్ల కోసం పనిచేస్తున్న బిఆర్ఎస్ నాయకులను ఓడించి, సబండ వర్గాల కోసం పనిచేస్తున్న బిజెపిని ఆదరించాలని కోరారు. మహిళా రిజర్వేషన్ తీసుకొచ్చి మహిళలకు అత్యధిక సీట్లు కేటాయించిన పార్టీ, బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని, గతంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు అవకాశాలు ఇచ్చారని ఇప్పుడు బిజెపి పార్టీ అభ్యర్థిగా ఒక ఆడబిడ్డగా వచ్చిన తనను సిరిసిల్ల ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో బిజెపి జిల్లా, మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పల్లె వెలుగు బస్సులో పటిక బెల్లం పట్టివేత


### పెద్దమ్మ స్టేజ్ చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్న పోలీసులు
### ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో సీజ్



రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్4(అక్షర న్యూస్)
గంభీరావుపేట మండల పెద్దమ్మ స్టేజి చెక్ పోస్ట్ వద్ద,కామారెడ్డి నుంచి కరీంనగర్ వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న15 కేజీలపటిక బెల్లం ను పోలీస్ లు శనివారం సాయంత్రం పట్టుకున్నారు.పటిక బెల్లం ఎవరిదో బస్సులో ఉన్న ప్రయాణికులు చెప్పకపోవడంతో దానిని చెక్ పోస్ట్ వద్దకు తెచ్చారు.ఆ విషయాన్ని పోలీస్ లు అప్పటికే అక్కడ ఉన్న ఎన్నికల వ్యయ పరిశీలకులు మణిగండసామి తెలియజేశారు.వ్యయ పరిశీలకుల సూచనలతో పట్టుకున్న బెల్లంను సీజ్ చేశారు.

## ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు చేయు ప్రచారాలకు సంబంధించి నిరంతర పరిశీలన చేయాలి :

-పెయిడ్ న్యూస్, ప్రకటనలపై నిరంతర పటిష్ట పరిశీలన చేయాలి..
-ఎన్నికల పరిశీలకులు సంజిబ్ కుమార్ పాల్...



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 4 /అక్షరం న్యూస్ :
నిరంతర పర్యవేక్షణతో పెయిడ్ న్యూస్ గుర్తించాలని ఎన్నికల పరిశీలకులు సంజిబ్ కుమార్ పాల్ తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ఎంసిఎంసి కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వివిధ దినపత్రికలు, శాటిలైట్ ఛానల్స్, కేబుల్, సిటీ కేబుల్ సామాజిక మాధ్యమాలలో ఎన్నికల్లో పోటీ అభ్యర్థులు చేయు ప్రచారాలకు సంబంధించి నిరంతర పరిశీలన చేయాలని చెప్పారు. గుర్తించిన పెయిడ్ న్యూస్ లపై ఆయా నియజకవర్గాల రిటర్నింగ్ అధికారుల ద్వారా అభ్యర్థులకు నోటీసులు జారీ చేయాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పెయిడ్ న్యూస్, ప్రకటనలపై నిరంతర పటిష్ట పరిశీలన చేయాలని చెప్పారు. గుర్తించిన పెయిడ్ న్యూస్, ప్రకటనలపై ఎంసిఎంసి ప్రతి రోజు పరిశీలన చేయాలని చెప్పారు. గుర్తించిన న్యూస్ ఆధారంగా అభ్యర్థుల యొక్క ఎన్నికల ఖాతాకు జమ చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో చెక్ పోస్టుల వద్ద కొనసాగుతున్న పర్యవేక్షణను సిసి కెమెరాల రికార్డింగ్ పనితీరును పరిశీలించారు. సి విజిల్ వచ్చిన ఫిర్యాదులు వాటి పరిష్కారాలు, ఎస్ఎస్, ఎఫ్ఎస్టి టీముల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సంఘ నియమావళి మేరకు పోటీ చేయు అభ్యర్థులు 40 లక్షల వరకు ఖర్చు చేసేందుకు అవకాశం ఉన్నందున తప్పని సరిగా ప్రత్యేకంగా ప్రారంభించిన బ్యాంక్ ఖాతా నుండి చెల్లింపులు జరగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఎంఎంసి నోడల్ అధికారి, డిపిఆర్డీఓ శ్రీనివాసరావు, వ్యయ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వరెడ్డి, మైనార్టీ సంక్షేమ అధికారి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం క్షమాపణ చెప్పాలి

### వ్యక్తిగత దూషణలు సరికాదు
### జడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 4 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ భేషరతుగా క్షమాపణ చెప్పాలని భీమదేవరపల్లి మండల జడ్పిటిసి సభ్యుడు వంగ రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ మచ్చలేని నాయకుడని, ఆయనపై అవాకులు, చవాకులు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ పై మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. తన ప్రచారంలో చేసిన అభివృద్ధిని చెప్పుకొని ఓట్లు అడగాలి తప్ప, వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదన్నారు. పొన్నం ప్రభాకర్ ప్యారాషూట్ లీడర్ అని, కరీంనగర్ నుండి ఇక్కడికి వలస వచ్చిన నాయకుడని ఎద్దేవా చేశారు. కరీంనగర్ లో మూడు సార్లు ఓడిపోయిన పొన్నం, బీసీ నినాదంతో హుస్నాబాద్ కు ఎందుకు వచ్చాడు. ఇక్కడ నాయకులు లేరా..? లేదా..కరీంనగర్ లో బీసీలు లేరా అని ప్రశ్నించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని, అవగాహన లేని మాటలు మాట్లాడడం మానుకోవాలన్నారు. ఎంపీపీ జక్కుల అనిత మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ పద్ధతి మార్చుకోవాలని, మా నాయకుడు సతీష్ కుమార్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే మా కార్యకర్తలు ఊరుకోరన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ఎంపీటీసీలు బొల్లంపల్లి రమేష్, అప్పని పద్మ, మండల సురేందర్, కొత్తకొండ దేవస్థాన చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ దార్న శ్రీనివాస్, లాజరస్, మాజీ ఎంపీపీ సంగ సంపత్, టిఆర్ఎస్ నాయకులు ఎల్తూరి ప్రభాకర్, శనిగరపు సదానందం, మాడుగుల అశోక్, మాడుగుల తిరుపతి, మాడుగుల నరేందర్, గొర్రె సదానందం, గుడికందుల రాజు ఎదులాపురం సంపత్, తదితరులు పాల్గొన్నారు.



## ఎక్లరా బాలికల గురుకుల ప్రిన్సిపాల్ సస్పెన్షన్



మద్నూర్ / నవంబర్ 04 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )
కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండలం పెద్ద ఎక్లరా గేటు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సావిత్ర సస్పెండ్ కు గురయ్యారు. గత నాలుగు రోజుల క్రితం గురుకులం లో వసుధ అనే ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థిని అనుమానస్పదకంగా మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిన విషయం . ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం మూలంగా విద్యార్థిని మృతి చెండటం జరిగిందని పేపర్లో రావడం తో రాష్ట్ర సూసైటీ అధికారులు ప్రిన్సిపాల్ సావిత్ర ను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ ప్రిన్సిపాల్ పైన ఆరోపణలు , నిర్లక్ష్యం, ఈమె బాధ్యతలు చేపట్టిన తరువాత వరుస రెండు సంవత్సరాలలో ఇంటర్ చదువే ఇద్దరు అమ్మాయిలు మృతి చెండటం నిర్లక్ష్యం కు మూలం అని తెలిపారు. విద్యను నేర్చుకోవడానికి వచ్చిన విద్యార్థిరెయులు ఆత్మ హత్యలుగా మృతి చెండటం పట్ల ఇటు విద్యార్థిరెయుల తల్లిదండ్రులు, బంధువులు , సామాన్య ప్రజలు ఆందోళన చెండటం జరుగుతుంది. అసలు ఈ గురుకులం ఎం నడుస్తుంది , అమ్మయిలు ఇలా ఎందుకు చనిపోతున్నారు అనే సందేహాలు కలుగడం జరుగుతుంది. ఏది ఏమైనా ఇంటర్ చదివే విద్యార్థిని వసుధ మృతి పట్ల న్యాయ నిపుణుల ద్వారా విచారణ జరిపి బాద్యులపై చర్యలు తీసుకోవాలని, ఈ గురుకులంలో విద్యను నేర్పించే మగ ఉపాధ్యాయులను వెంటనే విధుల నుండి తీసి వేసి వారి స్థానాలలో మహిళా ఉపాధ్యాయులను నియమించి విద్యార్థిన్నిలకు నాణ్యమైన విద్యను అందించి గురుకుల వ్యవస్తాను బలోపేతం చేసి ఆత్మ హత్యలను నియంత్రించాలని పలువురు కోరడం జరుగుతుంది.

## నీతికి నిజాయితీకి పట్టం కట్టండి-సిపిఎం ని గెలిపించండి

### నవంబర్ 8న సిపిఎం అభ్యర్థి నామినేషన్
### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 4 /అక్షర్సన్ న్యూస్ :
నీతి, నిజాయితీగా నిలబడి ప్రజా సమస్యలపై అనునిత్యం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థిని అసెంబ్లీకి పంపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాచలం నియోజకవర్గం కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో సిపిఎం పార్టీ పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ అభ్యర్థి నవంబర్ 8న నామినేషన్ వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సిపిఎం భద్రాచలం పట్టణ జనరల్ బాడీ సమావేశం ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం శాసనసభ సభ్యులుగా కుంజా బుజ్జి, ముర్ల ఏర్రయ్య రెడ్డి, సున్నం రాజయ్య నీతి నిజాయితీగా ప్రజలకు సేవ చేశారని గుర్తు చేశారు. భద్రాచలం నియోజకవర్గం లో వారు చేసిన కృషి ఫలితంగానే అభివృద్ధి జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేసిందని పోడు భూములకు పట్టాలు, తుని కాకు బోనస్ కోసం పోరాడి సాధించిన ఘనత కమ్యూనిస్టులదని అని అన్నారు. అసెంబ్లీలో ప్రజావాణిని వినిపించాలంటే సిపిఎం ను గెలిపించాలని మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం పార్టీ ప్రజలకు అండగా నిలుస్తూ అనేక కష్ట కాలాలలో కరోనా, వరదలు మొదలగు సమయాలలో ప్రజలకు అండగా నిలిచిందని అది నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని అన్నారు. నియోజవర్గంలో విలువలు లేని వారిని పోరాటం చేతకానివారిని ఓడించాలని ప్రజల పక్షాన నిరంతరం నిలబడి పనిచేసే సిపిఎం ను గెలిపించాలని అన్నారు. సిపిఎం పార్టీ అభ్యర్థి నవంబర్ 8 తేదీన నామినేషన్ వేయడం జరుగుతుందని ఈ సభకు ప్రజలు వేలాదిగా తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ ఎలమంచి రవికుమార్, జిల్లా నాయకులు మధు,పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ,ఎం రేణుక, సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి బండారు శరత్ బాబు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవ్, కుంజా శ్రీనివాస్, లక్ష్మీకాంత్, యు జ్యోతి, జీవనజ్యోతి, ఏ రత్నం, కోరాడ శ్రీనివాస్, సత్య, ఎన్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ధూమ్ ధమ్ గా వీరయ్య ఎన్నికల ప్రచారం ప్రారంభం...

**ఎన్నికల సమరానికి సై అంటూ దుమ్ము లేపిన భద్రాచల కాంగ్రెస్ శ్రేణులు..**
**భద్రగిరి అంతట కాంగ్రెస్ మూడు రంగుల జెండా రెపరెపలు..**
**భద్రాచలాన్ని నిండా ముంచిన బిఆర్ఎస్ పార్టీని ఓడిద్దాం ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కోసం నికార్సుగా,నిజాయితీగా నిలబడ్డ పొదెం వీరయ్య ని గెలిపిద్దాం.అంటూ కార్యకర్తల నినాదాల హోరు....**
**మొదటి రోజు ప్రచారంలోనే భద్రాచలం ప్రజల మనసును ఆకట్టుకున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ...**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 4/ అక్షరం న్యూస్ :**
సార్వత్రిక ఎన్నికల ప్రచార ప్రారంభంలో భాగంగా భద్రాచల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య ప్రచార ప్రారంభానికి ముందు సర్వమత ప్రార్ధనలు నిర్వహించారు.ముందుగా రామాలయం, సి.ఎస్.ఐ క్రైస్ట్ చర్చ్,మసీదు లలో ప్రత్యేకంగా ప్రార్ధనలు నిర్వహించి,మత పెద్దల ఆశీర్వదం తీసుకోవడం జరిగింది. అనంతరం క్యాంపు కార్యాలయం దగ్గర నుంచి భారీ ర్యాలీగా వేలాది మంది కార్యకర్తల తో అంబేద్కర్ సెంటర్ కు చేరుకొని,రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మన్యం వీరుల విగ్రహాలకు పూలమాలల వేసి ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది.భద్రాచలం గోదావరమ్మ పరవాళ్ళకు తలపించే విధంగా, భద్రాచలం పట్టణంలో వేలాదిమంది కాంగ్రెస్ శ్రేణులు జై కాంగ్రెస్,జై జై కాంగ్రెస్,హస్తం గుర్తుకే మన ఓటు వేద్ధం పొదెం వీరన్న గెలిపిద్దాం అంటూ,పోటెత్తిన గోదారమ్మ తల్లి ఉగ్రరూపాన్ని గుర్తు చేశారు.ప్రచారం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య మాట్లాడుతూ..శ్రీ సీతారామచంద్ర స్వామి వారు నడయాడిన పుణ్యస్థలం భద్రాచలం,ఎంతోమంది మన్యం వీరులకు జన్మనిచ్చిన స్థలం భద్రాచలం,ఎంతో చారిత్రక చరిత్ర కలిగిన భద్రాచలం ప్రాంతాన్ని విస్మరించి, ఈ బి ఆర్ ఎస్ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోకుండా చేసి, 100 కోట్లు, 1000 కోట్లు అంటూ కాలం వెళ్ళబుచుతూ ఈ ప్రాంత ప్రజలను విస్మరించింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎంతో వైభవంగా నిర్వహించే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి, సాంప్రదాయ బద్ధంగా ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలు తాళంబ్రాలను సీఎం హోదాలో ఉన్న వ్యక్తి తీసుకువచ్చేవారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి భక్తులకు,రామాలయ సాంప్రదాయాలకు విలువ లేకుండా, నయా నిజంగా, అధికారం ఉందనే మదంతో విర్రవీగుతున్న కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏ పదవిని చూసి అయితే విర్రవీగుతున్నాడో ఆ పదవి నుంచి ఆయను దించాల్సిన సమయం ఆసన్నమైంది. భద్రాచల ప్రాంతానికి ఇక్కడి ప్రజలకు ఇంత అన్యాయం చేసిన ఈ బి ఆర్ ఎస్ నాయకత్వానికి భద్రాచలం ప్రజలు కంకణ బద్ధులై బుద్ధి చెప్పేందుకు , రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ప్రతి ఒక్కరూ ఓటు వేసి ఈ బి ఆర్ ఎస్ రాక్షస పాలనను తెలంగాణ రాష్ట్రం నుంచి శాశ్వతంగా తరిమికొట్టి, బంగాళాఖాతంలో కలపాలని పిలుపునిచ్చారు.ఎన్నో మాయ మాటలతో పదేళ్లపాటు భద్రాచలం ప్రజానీకాన్ని మభ్యపెడుతూ మోసగించిన బి ఆర్ ఎస్ అభ్యర్థి మాయమాటలకు భద్రాచల ప్రజలు మోసపోవద్దని, భద్రాచలం ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు కూడా బి ఆర్ ఎస్ అభ్యర్థికి లేదు అని.....నమ్మి ఓట్లు వేసిన భద్రాచలం ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అనుక్షణం ప్రజల సమస్యల కోసం శ్రమిస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన నన్ను హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించి రాబోవు కాంగ్రెస్ ప్రభుత్వంలో భాగస్వామ్యెందుకు విజయం చేకూర్చాలని..మీరు నాకు ఓటు వేసి గెలిపించిన మరుక్షణం నుండి భద్రాచల ప్రాంత అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారనికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు.ప్రారంభమైన మొదటి రోజు కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో.... మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్,టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ డిపార్ట్మెంటల్ చైర్మన్ చింతరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,అడబాల వెంకటేశ్వరరావు,బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్,బత్తుల తిరుపతయ్య,ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గం అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ ఖాన్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాము, ఓబీసీ సెల్ పట్టణ అధ్యక్షులు సూరంపూడి రాంప్రసాద్,కావూరు గోపి,ఏసు రెడ్డి,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ సిద్ధి గణేష్, కను బుద్ధి దేవ,కుంద వరపు శ్యామ్,కొత్త హరీష్,బసవరాజు,సేలం రామ్మోహన్ రెడ్డి,కాపుల శీను,విక్కీ,వరుణ్,మహిళా కాంగ్రెస్ నాయకులు వసంతాల రాజేశ్వరి,తుమ్మల రాణి,పంధాల సరిత,బొంత రమణ,ఎస్ కే వసీమా,ఎస్ కే హసీనా,రూపా దేవి,పుట్ట జానకిరాణి, సోంపాక నీరజ,జగ్గా కుమారి,గౌరీ,రమ్య, మద్ది కుమారి, కట్ట కళ్యాణి, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, వార్డ్ నెంబర్లు,ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.


# రామగుండం నియోజకవర్గంలో వేడెక్కుతున్న ఎన్నికల ప్రచారం...

**ఈసారి పెద్ద ఎత్తున పార్టీలు మారుతున్న నాయకులు**







**జ్యోతి నగర్ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం వేడెక్కింది నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థులు పెద్ద ఎత్తున తమ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. ఈసారి పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుంచి నాయకుల మార్పులు చేర్పులు చేరికలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. నిన్న మొన్నటివరకు కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు ఎన్నికల సమయంలో తమ పార్టీలను మారి కొత్త పార్టీలకు రాజీనామా చేసి కొత్త పార్టీలో చేరుతున్నారు. రోజు ఈ పార్టీల మార్పుల ప్రక్రియ కొనసాగుతోంది. ఊహించని విధంగా పార్టీలు మారే వారి సంఖ్య పెరుగుతోంది. ఇక నిత్యం సమావేశాలు నిర్వహిస్తున్నారు అభ్యర్థులు ఇల్లు తిరిగి ప్రచారం కొనసాగిస్తున్నారు ఈసారి కొత్తగా పెద్ద ఎత్తున కుల సంఘాల సమావేశాలు జరుగుతున్నాయి ఈ కుల సంఘాల సమావేశాలు పెద్ద ఎత్తున అధికార పార్టీ టిఆర్ఎస్ కి మద్దతు పలుకుతున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే టిఆర్ఎస్ అభ్యర్థి కోరు కంటి చందర్ ప్రచారంలో అందరికన్నా ముందున్నారు. ప్రతిరోజు పాదయాత్రలు గ్రూప్ సమావేశాలు పార్టీలో చేరికల సమావేశాలతో బిజీ బిజీగా ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కూడా జోరుగా ప్రచారం కొనసాగిస్తున్నారు కాంగ్రెస్ పార్టీలోకి కూడా పెద్ద ఎత్తున వలసలు కొనసాగుతున్నాయి మరోవైపు బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి కూడా తమ ప్రచారాన్ని ఉధృతం చేశారు. జడ్పిటిసిగా ఉన్న సంధ్యారాణి తన అనుభవాన్ని కూడా కట్టుకొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ఆర్టీసీ చైర్మన్ సోమవారం సత్యనారాయణ కూడా ఈసారి ఇండిపెండెంట్గా పోటీలో ఉన్నారు. ఇండిపెండెంట్ గా పోటీ చేయడం ఆయనకు ఇది రెండవ సారి తన అభిమానులు శ్రేయోభిలాషులతో ఆయన ప్రచారాన్ని ఉధృతం చేసి ఓటర్లను కలుసుకుంటున్నారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రచార రథాలు వీధివాడ తిరుగుతున్నాయి. నామినేషన్ల పర్వం మొదలు కావడంతో ఎన్నికల పరిశీలకులు కూడా పెద్ద ఎత్తున నిఘా వేసి నివేదికలు తయారు చేస్తున్నారు ప్రధాన పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లను పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించి నామినేషన్ వేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. టిఆర్ఎస్కు పార్టీ ఇన్చార్జి నరదాసు లక్ష్మణరావు నాయకులను కార్యకర్తలకు మధ్య సమన్వయ కుదురుస్తూ ప్రచార కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. న్యూ ఇండియా పార్టీ నుంచి పోటీ చేస్తున్న వేముల అశోక్ కూడా తన ప్రచారాన్ని ఉదృతం చేయగా మరో ఇండిపెండెంట్ అభ్యర్థి మంచి కట్ల దయాకర్ ప్రచార రథాన్ని వీధుల్లో తిప్పుతున్నారు తెలంగాణ విద్యార్థుల పార్టీ నుంచి మన్మోహన్ గత కొంతకాలంగా బ్యాట్ గుర్తును ప్రచారం చేస్తూ వాహనం ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఈసారి పెద్ద ఎత్తున ఇండిపెండెంట్గా పోటీ చేయడానికి అనేకమంది రంగంలో దిగుతున్నారు. తెలంగాణ లేబర్ పార్టీ అధ్యక్షుడు గొర్రె రమేష్ ఆరు నెలల నుంచి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు

# జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీల నియామకం

**-జిల్లా సరిహద్దు లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ....**
**-సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలి..**
**-ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్ లాల్ చంద్....**

**భద్రాద్రిజిల్లా /కొత్తగూడెం /నవంబర్ 4/అక్షరంన్యూస్**
ఎన్నికల వ్యయ పరిశీలకులు సంజీబ్ కుమార్ పాల్, అజయ్ లాల్ చంద్ శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అలతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులకు ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల యొక్క వ్యయాల లెక్కలు నమోదుకు సహాయ వ్యయ పరిశీలకులు, వీడియో సర్వేలెన్స్ టీములు, ఎన్నికల నియమావళి అమలుకు చేపట్టిన చర్యలను కలెక్టర్ వివరించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలోని ఐదు నియోజకవర్గాలు ఉన్నాయని, వాటిలో పినపాక, భద్రాచలంలకు అజయ్ లాల్ చంద్, కొత్తగూడెం, ఇల్లందు, అశ్వారావుపేట నియోజక వర్గాలకు సంజీబ్ కుమార్ పాల్ వ్యయ పరిశీలకులుగా ఎన్నికల సంగం నియమించినట్లు చెప్పారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు కమిటీలను నియమించినట్లు చెప్పారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నట్లు చెప్పారు. సెన్సిటివ్ నియోజకవర్గాలైన ఇల్లందు, కొత్తగూడెం నియోజకవర్గాలలో అదనపు సహాయ వ్యయ పరిశీలకులను, విడియో వ్యూయింగ్ టైములను ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లా సరిహద్దు లో చెక్ పోస్టులు ఏర్పాటు చేసి పటిష్ట పర్యవేక్షణ చేస్తున్నామని, వాహనాలను నిశిత పరిశీలన చేస్తూ నగదు, మద్యం, ఇతర వస్తువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తూ నగదును స్వాధీనం చేసుకుంటున్నాయని అన్నారు. నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని, టీముల వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ చేస్తున్నామని వివరించారు. అలాగే సరిహద్దున గల మహారాష్ట్ర నుండి మద్యం, ఇతర వస్తువులను జిల్లాకు అక్రమంగా తరలించకుండా సరిహద్దు ప్రాంతాల్లో నాలుగు చోట్ల అంతర్రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేసి సి.సి కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురికాకుండా చేపట్టిన చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైతే ఎక్కువ సంఖ్యలో నిఘా బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. పోటీ చేయు అభ్యర్థులు ప్రత్యేకంగా ప్రారంభించిన బ్యాంకు ఖాతా నుండి చెల్లింపులు జరిగేలా చూడాలని చెప్పారు. బ్యాంకుల ద్వారా పెద్ద మొత్తంలో జరిగే లావాదేవీలతో పాటు యూ.పీ.ఐ ద్వారా జరిగే నగదు చెల్లింపులను సైతం నిశితంగా పరిశీలించాలని సూచించారు. ఎన్నికల్లో మద్యం, నగదు పంపిణీ జరుగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని, ఆర్టీసీ బస్సుల సైతం తనిఖీ చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పినపాక.రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, వ్యయ నియంత్రణ నోడల్ అధికారులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రెడ్డి, లైజన్ అధికారులు సంజీవ రావు, సీతారాం నాయక్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దారా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన సెయింట్ పాల్స్ విద్యార్థి.



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 4/ అక్షరం న్యూస్ :**
రాష్ట్ర స్థాయిలో నిర్వహించు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ఇండియా రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 14 బాలుర విభాగంలో భద్రాచలం పట్టణం సెయింట్ పాల్స్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న మారంరెడ్డి జస్వంత్ రెడ్డి ఎంపికయ్యాడు. ఖమ్మంలో ఇటీవల నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీలలో హై జంప్ ప్రథమ స్థానం మరియు 80 మీటర్స్ హర్డిల్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలవడం జరిగింది.ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె అబ్రహం తెలిపారు.పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంపట్ల కోచ్ గిరి ప్రసాద్ ఉపాధ్యాయ బృందం జస్వంత్ రెడ్డి నిఅభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి పాఠశాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పేరు తీసుకుని రావాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపించాలని వాకర్స్ ని కోరిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 4 /అక్షరం న్యూస్ :** పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ (రెడ్ క్రాస్) నందు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపించాలని వాకర్స్ లను అభ్యర్థించిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది సి ఎం కెసిఆర్ ప్రభుత్వమే నని అధికార పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు విజయంతో భద్రాచలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునేందుకు బీజం పడుతుందని తెలిపారు. అనంతరం వాకర్స్ తో కాసేపు ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## డా తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ 146 వ బూత్ లో ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 4 /అక్షరం న్యూస్ :**
డా తెల్లం వెంకట్రావు గెలుపు కోరుతూ 146 వ బూత్ లో ప్రచారం పాల్గొన్న భద్రాచలం మండల ఉపాధ్యక్షులు నర్రా రాము, భద్రాచలం డివిజన్ యూత్ అధ్యక్షులు మల్లెల లోకేష్ కుమార్ భద్రాచలం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకటరావు గెలుపును కోరుతూ బూత్ ఏజెంట్లు వార్డుల వారీగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో వివరించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాల్సిందిగా అభ్యర్థించారు.ఈ సందర్భంగా డివిజన్ యూత్ అధ్యక్షుడు మల్లెల లోకేష్ మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధి బీ అర్ ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేస్తారు అని అలానే భద్రాచలం నియోజకవర్గ ప్రజలు కూడా స్థానికుడు అయిన డా. తెల్లం వెంకట్రావు కి మీ అమూల్యమైన ఓటు కార్ గుర్తు పై వేసి గెలిపించుకొని కోరారు

## టిబిజికేఎస్ జనరల్ బాడీ సమావేశం

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 4 /అక్షరం న్యూస్ :**
టిబిజికేఎస్ కేజీఎం ఏరియా రామవరం కార్యాలయంలో టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు ఎండీ రజాక్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు ముఖ్య అతిధులుగా టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట రావు, స్థానిక ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వర రావు, రాజసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, టిబిజికేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, జనరల్ సెక్రటరీ మిర్యాల రాజిరెడ్డి, జెడ్ పివైస్ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్, బిఆర్ఎస్ నాయకులు కోనేరు చిన్ని, బిఆర్ఎస్ కొత్తగూడెం అధికార ప్రతినిధి జెవిఎస్ చౌదరి హాజరయ్యారు. ఈ సమావేశంలో అధిక సంఖ్యలో హాజరైన కార్మికులను ఉద్దేశించి టిబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట రావు మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు అనేక హక్కులను సాధించిపెట్టిన సీఎం కేసిఆర్ ని మూడవ సారి ముఖ్య మంత్రిని చేదయడానికి వనమా వెంకటేశ్వర రావుని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. స్థానిక ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి సీఎం కేసిఆర్ కొత్తగూడెం లో జరుగు ప్రజా ఆశీర్వాద సభకు వస్తున్నందున ఆ భహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. అదే విధంగా కొత్తగూడెం ప్రాంతాన్ని గత నాలుగు దశబ్దాలుగా నా హయాంలో జరిగిన అభివృద్ధి మన కళ్ళముందు కనబడుతుందని కొత్తగూడెం ప్రజలు, కార్మికులు అందరు గుర్తుచేసుకోవాలని కోరారు. తాగు నీటితో అల్లాడుతున్న కొత్తగూడెం ప్రజలకు కిన్నెరసాని జలాలను ఇప్పించడం జరిగిందన్నారు. ముర్రేడు వాగు మీద, గోధుమ వాగు మీద బ్రిడ్జ్ లను కట్టించడం జరిగిందని, అదే విధంగా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించడం ద్వారా కొత్తగూడెం ప్రజల ఇబ్బందులను తొలగించడం జరిగిందని, కొత్తగూడెం ఏరియా కార్మికుల సమస్యలు 5బి మూతపడే సమయంలో సింగరేణి అధికారులతో మాట్లాడి గని జీవితకాలం పెంచడం జరిగిందని తెలిపారు. వీకే 7మూతపడి అక్కడ పనిచేసే కార్మికులు ఇతర ఏరియాలకు పంపించకుండా ఈ ఏరియాలోనే సర్దుబాటు చేయించడం జరిగిందని, వీకే ఓసీ వల్ల ఇల్లు కోల్పోయిన వనమా నగర్, 5ఇంక్లైన్, మాయాబజార్, ఎస్ఆర్ టి వాసులకు ఇళ్ల స్థలాలను ఇప్పించి వారిని ఆదుకోవడం కొత్తగూడెం ప్రజలకు, కార్మికులకు ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించడంలో ముందు ఉంటానని కనుక మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి నన్ను గెలిపించడం ద్వారా కేసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిని చేయాలని కార్మికులను కోరారు. టిబిజికేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య మాట్లాడుతూ కేసిఆర్ నాయకత్వంలో టిబిజికేఎస్ యూనియన్ ద్వారా కార్మికులకు కారుణ్య నియామకాలు, కార్మికుల ఇళ్లకు ఏసి సౌకర్యం, వన్ పర్సెంట్ కరెంట్ బిల్లుల రద్దు, తెలంగాణ ఇంక్రిమెంట్ తదితర డిమాండ్ లు సాధించి పెట్టడం జరిదినది. ఈ హక్కులు కొనసాగాలంటే వనమా వెంకటేశ్వర రావుని గెలిపించడం ద్వారా కేసిఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ సమావేశంలో 11మెన్ కమిటీ మెంబర్ కాపు కృష్ణ, రీజినల్ సెక్రటరీ కూసన వీరభద్రం, ట్రెజరర్ గోపు కుమార్, బ్రాంచ్ సెక్రటరీ లు పిట్ సెక్రటరీ లు టిబిజికెఎస్ అన్ని కమిటీల సభ్యులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మానుకోట పీఠం ఎవరిని వరించునో ..?

- ప్రచారంలో దూసుకెళ్తున్న ప్రధాన పార్టీలు...
- అధికార పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు...
- ప్రజా బాట పట్టిన కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ...
- ఈ నెల 30న ఎన్నికల పోలింగ్...
- సీటు దక్కించుకోవాలని నాయకుల ఆత్రుతం...





మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 4/అక్షరం న్యూస్:-మహబూబాబాద్ నియోజకర్గంలో ఎన్నికల హవా కొనసాగుతోంది.కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నగారా మోగించిన మొదలు.. నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు ప్రచారం బాట పట్టాయి.రెండు దఫాలుగా అధికారం చేపట్టిన బీఆర్ఎస్.. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది.నియోజకవర్గంలో ప్రధానంగా బీఆర్ఎస్,కాంగ్రెస్,బీజేపీ మధ్యే పోటీ ఉండనుంది. జిల్లాలో యువ ఓటర్లు,మహిళా ఓటర్లే.. అభ్యర్థి ముఖచిత్రాన్ని నిర్ణయించనున్నారు.మహబూబాబాద్ నియోజకవర్గంలో 2023 లెక్కల ప్రకారం మొత్తం ఓటర్లు 2,36,954 కాగా.. అందులో పురుషులు 1,17,580 మహిళలు 1,19,343మంది ఓటర్లు ఉన్నారు.మహిళా ఓటర్లే ప్రధానంగా అభ్యర్థుల జాతకాన్ని నిర్ణయించనున్నారు.

- ప్రధాన పార్టీలే బరిలో....

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మానుకోట నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ నుంచి అభ్యర్థి మురళి నాయక్,బీజేపీ నుంచి జాటోత్ హుస్సేన్ నాయక్ బరిలో నిలవనున్నారు. కొసమెరుపుగా పలువురు స్వతంత్ర అభ్యర్థులు కూడా బరిలో ఉంటారని తెలుస్తోంది.ప్రధాన పార్టీల అభ్యర్థులు మానుకోట నియోజకవర్గంలో ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతున్నారు.ప్రజాక్షేత్రంలో పాదయాత్రల పేరిట బీజేపీ నుంచి హుస్సేన్ నాయక్ పలు మండలాల్లో పర్యటిస్తుండగా.. కాంగ్రెస్ నుండి మురళి నాయక్ సైతం ప్రచారంలో జోష్ పెంచారు. అటు అధికార పార్టీ ఎమ్మెల్యే రోజుకొక మండలంలో పర్యటిస్తూ.. ఓటర్లను ఓట్లు అర్థిస్తున్నారు.

- మరి ఓటర్ మాటేంటి...?

నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజలు భిన్న కోణంలో ఆలోచిస్తున్నారు.60ఏళ్లు పైబడిన వారి మాట ఒక రీతిగా ఉండగా.. 18 నుంచి 40ఏళ్ల వారి మాట మరోరరకంగా ఉంది.గతంలో 2014,2018లో గుండుగుత్తగా కేసీఆర్‌ను చూసి ఓట్లు వేసిన ఓటర్లు.. ఈ దఫా మాత్రం లోకల్ క్యాండెట్ ను చూస్తున్నారు. ఉద్యమ సమయంలో తెలంగాణ ఊపుతో మూకుమ్మడిగా కేసీఆర్‌కు ఓటు వేసిన



ప్రజలు.. ఇప్పుడు మాత్రం మానుకోట బరిలో నిలిచిన నేతలనే చూస్తున్నారు.ముఖ్యంగా అధికార పార్టీ నుంచి శంకర్ నాయక్‌ను పదేళ్లు చూసామన్న ఆలోచనలో ఓటర్లు ఉన్నారు.వృద్ధుల వరకు కేసీఆర్‌కే ఓటు వేస్తామంటుండగా.. యువజనులు,మధ్యతరగతి వయస్సు గల వారు మాత్రం లోకల్ అభ్యర్థిని బట్టి ఓటేస్తామని చెప్తున్నారు...

- ఏపార్టీకి కలిసొచ్చే మరి....

బీఆర్ఎస్:- మానుకోట నియోజకవర్గంలో ఓ వర్గం వరకు అధికారపార్టీపై గుర్రుగా ఉన్నారు.రెండు దఫాలుగా అధికారం అప్పజెప్పినా విద్యారంగ సమస్యలు పరిష్కరించలేదని విద్యార్థిలోకం ప్రశ్నిస్తుంది.కేవలం పింఛన్లు,సంక్షేమ పథకాలు చూపిస్తూ ఓట్లు అడుగుతున్న అధికార పార్టీ.. విద్యార్థులను,నిరుద్యోగులను నట్టేటా ముంచిందని వాదిస్తున్నారు.ఉద్యోగాల భర్తీలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపించిందని చెప్తున్నారు.గతేడాది సునీల్ నాయక్ అనే విద్యార్థి సైతం ఉద్యోగనోటిఫికేషన్లు రావట్లేదన్న మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్న ఘటనలు యువతలో మెదులుతున్నాయి.ఇక మనఊరు-మన బడి కింద పనులు పూర్తి కాలేదు అనేక మంది కాంట్రాక్టర్లకు చేసిన పనులకు నిధులు రావడం లేదని వాపోతున్నారు.దళిత బంధు,డబుల్ బెడ్ రూమ్‌లు అధికార పార్టీ అనుచరులకే ఇచ్చారనే ఆరోపణలు అధికార పార్టీపై ఉన్నాయి.అయితే.. వృద్ధులు, కొంతమంది రైతులు అధికార పార్టీపై సుముఖంగా ఉన్నారనడం సందేహమే.రైతు భీమా,రైతుబంధు, కళ్యాణలక్ష్మీ,షాదిముబారక్ లాంటి పథకాలు ఆసరాగా ఉన్నాయని భావిస్తున్నారు.

కాంగ్రెస్ :- కాంగ్రెస్ యమ జోష్‌లో దూసుకెళ్తుంది. ఏఐసీసీ ప్రకటించిన మురళీ నాయక్ ఎప్పటి నుంచో.. అధికార పార్టీ తప్పులను ఎత్తిచూపడంలో లోకల్ కాంగ్రెస్ లీడర్లు వెనకబడినా.. మురళి నాయక్ మాత్రం ప్రజల్లో ఉంటారన్నది ఆ పార్టీకి కలిసొచ్చే అవకాశంగా కన్పిస్తున్నాయి.ఓ కుటుంబంలో విషాదం తలెత్తినా.. నేను ఉన్నానంటూ ఆ కుటుంబాలను పలకరించడం, భరోసాను ఇవ్వడం తోచినంత ఆర్థిక సాయం చేస్తూ ఉండటం మురళి నాయక్ ఎప్పటి నుంచో చేస్తున్నారు. అటు ప్రజానీకంలో కూడా మురళీ నాయక్ చెరుగని ముద్ర వేసుకున్నారు.ఆపదలో అండగా ఉండే నేతగా ఆయన మంచి చోటు సంపాదించారు. నియోజకవర్గంలోని ఏ గ్రామంలోకి వెళ్లినా మురళినాయక్ తెలియని ఇళ్లు ఉండదు.అలా మురళీ నాయక్‌కు కలిసి వస్తుంది.అటు యూత్ ఫాలోయింగ్ కూడా మెండుగానే ఉందని చెప్పాలి. గిరిజన బంజారా జాతి బిడ్డగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది.కమ్మ సంఘం నేతలు సైతం లోకల్ నాయకుడిగా,బంజారా బాంధవుడిగా పేరు సంపాధించిన మురళీ నాయకే మద్ధతు ఇస్తున్నట్లు ప్రకటించడం ఆసక్తిగా మారింది.ఇలా ఒకటి కాదు.. అన్ని వర్గాల ప్రజలు మురళీ నాయక్ వెంటే ఉన్నామంటూ గ్రామాల్లో చర్చించుకోవడం కాంగ్రెస్ పార్టీకి కలిసిరానుంది.

బీజేపీ:- బీజేపీ నుంచి జాటోత్ హుస్సేన్ నాయక్ మానుకోట బరిలో నిలుస్తున్నారు.ఈయన కూడా ప్రజా ఆశీర్వాద యాత్ర పేరుతో గత నెల నుంచి ప్రచారం మొదలు పెట్టారు.గతంలో కూడా నియోజకవర్గంలోని పేద బిడ్డలకు ఆయన ఆసరగా నిలిచారనే చెప్పవచ్చు.ఏ ఇంట్లో విషాదం తలెత్తినా.. హుస్సేన్ నాయక్ చేరుకొని ఆ కుటుంబాలను పలకరించారు.నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల్లో బీజేపీకి ఓటు బ్యాంక్ లేకపోవడం హుస్సేన్ నాయక్‌ను కొంత ఇరకాటంలో పడేసే అవకాశాలు లేకపోలేదు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం,ఎమ్మెల్యే అక్రమాలపై కొన్ని సందర్భాల్లో నేరుగా నిలదీసిన సందర్భాలు హుస్సేన్ నాయక్‌కు కలిసిరానున్నాయి.

- ఓటింగ్ పై ఉత్కంఠ...

ఏ నాయకుడు ఎంతపెద్దవారైనా.. ఏ నాయకుడు ఎంత ప్రచారం చేసినా వారి భవిష్యత్‌ను నిర్ణయించేది మాత్రం ఓటర్లే.ఈ నెల 30న జరగనున్న పోలింగ్‌లో నేతల భవితవ్యం తేలనుంది.మానుకోట ఎమ్మెల్యే పీఠం ఎవరెక్కుతారనేది నియోజకవర్గంలో ఉత్కంఠగా మారింది.మరి ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సిందే మరి....!!!

# కాంగ్రెస్‌కు ఓటేస్తే.. కరంట్ కోతలే

### లెనిన్ నగర్ సమావేశంలోమంత్రి సబితా ఇంద్రారెడ్డి

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

బడంగ్‌పేట, నవంబర్ 4 : కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే కరంటు కోతలు తప్పవని విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఎన్నికలప్పుడు ప్రజలకు మాయ మాటలు చెప్పడానికి వస్తున్నారని, వారి మాటలు నమ్మొద్దని సూచించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఓటేస్తే ధరల భారం మోపి నడ్డి విరుస్తారని పేర్కొన్నారు. మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ%ా% బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్, పేద ప్రజలు ఇండ్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి పథకం కింద 3 లక్షలు ఇస్తామన్నారు.

బీజేపీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలపై భారం మోపిందని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదని, ఇది ప్రజలు గమనించాలని కోరారు. గతంలో లెనిన్ నగర్ వర్షాకాలంలో వరదలతో అల్లాడి పోయేదని, వరద ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని తెలిపారు. ప్రత్యేక ట్రంక్ లైన్లు ఏర్పాటు చేసి వరద నీరు ఇండ్లలోకి రాకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. మరోసారి అవకాశం ఇస్తే పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట మేయర్ దుర్గా దీప్‌లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల



విక్రంరెడ్డి, కార్పొరేటర్లు బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, నర్సింహ, మల్లేశ్ ముదిరాజ్, లావణ్య బీరప్ప, భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కామేశ్ రెడ్డి, భూపేశ్ గౌడ్, శ్రీను నాయక్, రవినాయక్, జంగయ్యగౌడ్, కృష్ణ, జోజి, రాము ఉన్నారు.

# ప్రచారం హెూరాహెూరీ

### భారీ మెజార్టీ లక్ష్యంగా బీఆర్ఎస్ ఎత్తుగడలు

### బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాలు, ఆత్మీయ సమావేశాలతో ప్రచారానికి పదును

హైదరాబాద్ నవంబర్ 4 (అక్షరం న్యూస్): గ్రేటర్‌లో రాజకీయం వేడెక్కింది..! పోరు బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలిపోవడంతో నామినేషన్లు వేసిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. పోల్ పోరులో తాడోపేడో తేల్చుకునేందుకు రె'ఢీ అయ్యారు.. జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలతో బహిరంగ సభలు, రోడ్ షోలు, అంతర్గత సమావేశాలతో పాటు స్టార్ క్యాంపెయినర్‌లను ప్రచారలోకి దించి ఓట్లను కొల్లగొట్టేందుకు అభ్యర్థులు పక్కా ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు. ఇప్పటికే రెండున్నర నెలలుగా గులాబీ పార్టీ అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ అన్ని వర్గాల ప్రజల మద్దతును కూడగట్టారు.



అంతేకాదు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇప్పటికే చాలా నియోజకవర్గాల్లో ఆత్మీయ సమావేశాలు, బూత్ లెవల్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు వంటి కార్యక్రమాలతో అభ్యర్థుల తరఫున ప్రచారం చేసి విపక్షాలకు దిమ్మతిరిగే షాకిచ్చారు. అభ్యర్థులు సైతం ఒకవైపు పాదయాత్రలు, మరోవైపు అన్ని వర్గాల మద్దతును కూడగట్టేందుకు ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు మీకు అన్ని విధాలుగా అండగా ఉన్న తమకు నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మద్దతుగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

ఇంటింటికీ ప్రచారం, పాదయాత్రలు ఒకవైపు.. మరోవైపు కలిసివచ్చే నేతలను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారు. నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలతో క్యాడర్‌లో నూతనోత్తేజాన్ని నింపుతూ అందరినీ ఒక్క తాటిపైకి తీసుకువచ్చి అభ్యర్థుల గెలుపునకు బాటలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పదేండ్ల అభివృద్ధి, ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టో ప్రచార అస్త్రంగా కాలనీలు, బస్తీలు తిరుగుతూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.

కాంగ్రెస్, బీజేపీలు 65 ఏండ్లు పాలించిన అభివృద్ధి జరగలేదని, గడిచిన పదేండ్లలోనే బీఆర్ఎస్ ప్రభుత్వం వందేండ్ల అభివృద్ధికి బాటలు వేసిందంటూ ప్రజల్లోకి తీసుకువెళ్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఎన్నికల ప్రచారం లో అన్ని పార్టీల కంటే ముందు న్న బీఆర్ఎస్ ప్రత్యర్థి పార్టీల డిపాజిట్లను గల్లంతు చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పావులు కదుపుతున్నారు. కలిసి వచ్చే ఇతర పార్టీల నేతలకు గులాబీ కండువాలు కప్పుతూ నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా ఎదుగుతూ ప్రతిపక్ష పార్టీలకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు.

# దొంగ సర్వేల పేరిట మోసం

### కాంగ్రెస్‌కు ఓట్లేస్తే.. పరిశ్రమలన్నీ కర్ణాటకకే

### మీడియా సమావేశంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 4: దొంగ సర్వేల పేరిట కాంగ్రెస్ నేతలు మోసానికి పాల్పడుతున్నారని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పీ చంద్రశేఖర్, మైనార్టీ నాయకుడు సయ్యద్ ఇబ్రహీంతో కలిసి మంత్రి మీడియాతో మాట్లాడారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే.. తెలంగాణ పరిశ్రమలన్నింటినీ కర్ణాటకకు తరలిస్తారని హెచ్చరించారు. హైదరాబాద్‌లో నెలకొల్పనున్న ఐఫోన్ పరిశ్రమను తరలించేందుకు కర్ణాటక ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని తెలిపారు.

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మహబూబ్‌నగర్‌లో నీచులు, దౌర్భాగ్యులు ఉన్నారని, వారితో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం సయ్యద్ ఇబ్రహీం మాట్లాడుతూ.. కాంగ్రెస్ నాయకులు బీసీలకు ఇవ్వాల్సిన టికెట్లను అమ్ముకొని.. బడుగు, బలహీన వర్గాలకు తీవ్ర అన్యాయం చేశారని దుయ్యబట్టారు. మాజీ మంత్రి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. బీజేపీలో డబ్బులు ఉన్న వారిని మాత్రమే పలుకరిస్తారని, బీసీలను సీఎం చేస్తామని చెప్తున్న బీజేపీ నేతలు.. బీసీ అభ్యర్థులకు మాత్రం టికెట్లు కేటాయించలేదని విమర్శించారు. బీజేపీ సోషల్ మీడియాకు చెందిన యువకులు 50 మంది మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

# టికెట్లు అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్‌దే

### మాయమాటల పార్టీని నమ్మొద్దు

### బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల



కరీంనగర్, నవంబర్ 4: ఎన్నికల వచ్చాయంటే చాలు బీ ఫాంలు, టికెట్లను అమ్ముకునే సంస్కృతి కాంగ్రెస్ పార్టీదేనని, మాయమాటలు చెప్పే ఆ పార్టీ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ సూచించారు. శనివారం కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్‌రూరల్ మండలం చేగుర్తి, నల్లగుంటపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు మంత్రికి ఘన స్వాగతం పలికారు.

మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో బీఆర్‌టీయూ అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సాయంత్రం కరీంనగర్‌లోని 9, 11, 32 డివిజన్లలో ఇంటింటి ప్రచారం సాగించారు. ఆయాచోట్ల మంత్రి గంగుల ప్రసంగిస్తూ.. కర్ణాటక ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అక్కడి ప్రజల్ని మోసం చేసిందని విమర్శించారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటుతోపాటు సాగునీరు, రైతుబంధు, రైతుబీమా ఇస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి కింద రూ.3 వేలు, రూ.400లకే గ్యాస్ సిలిండర్‌ను అందించనున్నామని చెప్పారు. అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలిచి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమాల్లో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, నగర బీఆర్ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సంరక్షణకు చట్టం అవసరం

### రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

హనుమకొండ, నవంబర్ 4: విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న ప్రైవే ట్ ఉపాధ్యాయులకు సంరక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందు కు బీఆర్ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్ అండగా నిలుస్తారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని ఎస్వీ కన్వెన్షన్‌లో విద్యావంతుల ఆత్మీ య సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో ప్రైవేట్ విద్యా సంస్థల యజమానులు, ఉపాధ్యాయు లు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న వినోద్‌కుమార్ మా ట్లాడుతూ.. ప్రైవేటు విద్యాసంస్థలు, ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలపై తనకు అవగాహన ఉందని, తాను ఎంపీగా ఉన్నప్పుడు ప్రైవేటు ఉపాధ్యాయుల సంరక్షణ చట్టం కోసం ప్రయత్నించానని, రాబోయే రోజుల్లో ఈ దిశగా కృషి చేస్తానని చెప్పారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ బాసర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. చీఫ్ విప్ దాస్యం విన య్ బాసర్ మాట్లాడుతూ.. కరోనా కష్ట కా లంలో ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా నిలిచానని గుర్తుచేశారు. ప్రతి ఉపాధ్యాయుడు తన గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. సమ్మేళనంలో కుడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మన పరిశ్రమపై కర్ణాటక కన్ను

**తెలంగాణ నుంచి ఫాక్స్‌కాన్‌ను గుంజుకుపోయే కుట్ర**
**బెంగళూరుకు తరలించేందుకు కర్ణాటక కాంగ్రెస్ ఎత్తులు**
**డిప్యూటీ సీఎం లేఖతో వెల్లడి: కేటీఆర్.. అది ఫేక్: డీకే**
**కేసీఆర్ లేకపోతే తెలంగాణకు రక్షణ కరువు: కేటీఆర్**
**తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హైదరాబాద్ కంపెనీలన్నీ బెంగళూరుకే వస్తయ్**
**కాంగ్రెస్ సహకారంతో ఇక్కడికే తెచ్చుకుంటాం**
**ఫాక్స్‌కాన్‌కు లేఖలో డీకే శివకుమార్ స్పష్టం**
**కాంగ్రెస్ దుర్మార్గాలకు ఇదే ఓ ఉదాహరణ**
**తెలంగాణ న్యాయవాదుల సమ్మేళనంలో కుట్ర లేఖను బయటపెట్టిన మంత్రి కేటీఆర్**

**హైదరాబాద్ నవంబర్ 4 (అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని లక్ష మంది యువతకు ఉద్యోగాలొస్తాయనే ఆశతో నాలుగేండ్లు కష్టపడి, అనేక వేదికలపై విజ్ఞప్తి చేసి, ఎన్నో ప్రయాసలు పడి తెచ్చుకున్న ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు తరలించే కుట్ర జరుగుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. కంపెనీని బెంగళూరుకు తరలించాలని ఫాక్స్‌కాన్ కంపెనీ సీఈవోకు కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రాసిన లేఖను ఆయన బయటపెట్టారు. శనివారం జలవిహార్‌లో జరిగిన తెలంగాణ న్యాయవాదుల ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ ఈ లేఖను బయటపెట్టడం సంచలనం సృష్టించింది. సీఎం కేసీఆర్‌కు రెండుసార్లు అవకాశమిచ్చాం కదా.. ఒకసారి ఇంకొకరికి అవకాశమిస్తే ఏమైతుందనుకునే వాళ్లకు ఇదొక గుణపాఠం అని కేటీఆర్ అన్నారు. డీకే శివకుమార్ రాసిన లేఖను అందరికీ సర్క్యులేట్ చేయడంతో పాటు మీడియాకు కూడా ఇవ్వాలని సూచించారు. లేఖలోని అంశాలను కేటీఆర్ చదివి వినిపించారు.

కంపెనీని రప్పించేందుకు ఎంతో కష్టపడ్డాం
ఫాక్స్‌కాన్ పెద్ద కంపెనీ అని, యాపిల్ ఉత్పత్తులన్నీ ఈ కంపెనీయే తయారు చేస్తుందని మంత్రి కేటీఆర్ తెలిపారు. యాపిల్ ఫోన్లు, స్పేర్ పార్ట్స్, చాలా ఎలక్ట్రానిక్ వస్తువుల్ని ఆ సంస్థ ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. ఈ సంస్థ చైనాలో 15 లక్షల మందికి ఉద్యోగాలు ఇచ్చిందని వెల్లడించారు. ఇంత పెద్ద కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ఒప్పించేందుకు చాలా శ్రమించామని తెలిపారు. దాదాపు నాలుగేండ్లు వెంటపడి మరీ ఆ సంస్థను ఒప్పించామని చెప్పారు. మా రాష్టంలో పెట్టుబడులు పెట్టాలని అమెరికా, చైనా, తైవాన్ వంటి వేదికలపై పదేపదే విజ్ఞప్తి చేసి, చాలా ప్రయాసపడ్డామని గుర్తుచేశారు. ఆ శ్రమ ఫలించి ఫాక్స్‌కాన్ చైర్మన్ స్వయంగా వచ్చి సీఎం కేసీఆర్‌ను కలిసి, ఇక్కడ పెద్ద ఫ్యాక్టరీ పెట్టి లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రకటించినట్టు తెలిపారు. ప్రభుత్వంతో పరస్పర అవగాహన ఒప్పందం చేసుకున్న తర్వాత రంగారెడ్డి కలెక్టర్ సమీపంలోనే కొంగరకలాన్‌లో 200 ఎకరాలు కూడా కేటాయించినట్టు గుర్తుచేశారు. కంపెనీ నిర్మాణ పనులు ప్రారంభించారని, ఇప్పటికే రెండంస్థుల భవనం కూడా పూర్తయింద వివరించారు.

కాంగ్రెస్ దుర్మార్గానికి సాక్ష్యమిది
కష్టపడి తెచ్చుకున్న ఫాక్స్‌కాన్ కంపెనీని బెంగళూరుకు తరలించేందుకు కుట్ర చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఫాక్స్‌కాన్ సీఈవోకు డీకే శివకుమార్ రాసిన లేఖను ఆయన చదివి వినిపించారు. 'కాంగ్రెస్ వాళ్లు ఎంత దుర్మార్గులనేది ఈ లేఖ ద్వారా స్పష్టమవుతున్నది. కర్ణాటక ప్రభుత్వం తరపున డీకే శివకుమార్ లేఖ రాస్తూ%ొౕ% మీ ఫాక్స్‌కాన్ కంపెనీని హైదరాబాద్ నుంచి బెంగళూరుకు తరలించండి. తద్వారా పరస్పర ప్రయోజనాలుంటాయని చెప్పాడు. ఒక కంపెనీని తెచ్చుకునేందుకు ఆయన చేసిన ప్రయత్నం బాగానే ఉన్నది. కానీ ఆ తర్వాత రాసిందే ఆశ్చర్యమేస్తుంది. హైదరాబాద్‌లోని



అనేక అంతర్జాతీయ కంపెనీలు బెంగళూరుకు తరలివచ్చేందుకు ఆసక్తి చూపుతున్నాయి.. తెలంగాణలో త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాబోతున్నది.. అది మాకు ఫ్రెండ్లీ గవర్నమెంట్..అందుకే కంపెనీల తరలింపునకు ఆ ప్రభుత్వం సహకరిస్తుంది అని రాశారు. అంటే తెలంగాణకు కేసీఆర్ లేకపోతే ఏం జరుగుతుందనేందుకు ఇదొక చిన్న ఉదాహరణ మాత్రమే' అని కేటీఆర్ వివరించారు.

భయపెట్టడానికి కాదు%ొౕ% వాస్తవమిది
డీకే శివకుమార్ రాసిన లేఖ, దాని అంశాలను చదువుతూ%ొౕ% ఇదేదో భయపెట్టడానికి చెప్పడం లేదని, కేసీఆర్ లేకపోతే తెలంగాణకు ఏం జరుగుతోందో వివరించే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ చేతిలో లేకపోతే రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడి, కొట్లాడే వ్యక్తి లేకుండా పోతారని ఆందోళన వ్యక్తంచేశారు. కాంగ్రెసోళ్లకు ఇప్పుడు బెంగళూరు కొత్త అడ్డాగా మారిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లు కేవలం ఢిల్లీలోనే కాదు.. బెంగళూరులో కూడా డిసైడ్ అవుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్‌కు పైసలన్నీ బెంగళూరు నుంచే తెలంగాణకు వస్తున్నాయని ఆరోపించారు. పైసలన్నీ బెంగళూరులో కార్పొరేటర్ల ఇండ్లల్లోనే దొరుకుతున్నాయని, రూ.42 కోట్లు, రూ.50 కోట్లు, రూ.90 కోట్లు ఇలా%ొౕ% సిద్ధరామయ్య, డీకే శివకుమార్ సంపాదించిన పైసలన్నీ తెలంగాణకు తరలిస్తున్నారని అన్నారు.

ఫాక్స్‌కాన్‌పై కర్ణాటక కన్ను: ఎమ్మెల్యే మంచిరెడ్డి
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కొంగరకలాన్ వద్ద ఏర్పాటు కొబోతున్న ఫాక్స్‌కాన్‌ను తమ రాష్ట్రానికి తరలించుకుపోయేందుకు కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు కుట్రలు చేస్తున్నదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కర్ణాటక ఉప ముఖ్యమంత్రి ఫాక్స్‌కాన్ కంపెనీ ప్రతినిధులకు లేఖ రాయడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ఇబ్రహీంపట్నంలోనే ఫాక్స్‌కాన్ కంపెనీ ఉంటుందని తెలిపారు. కర్ణాటకలోని కాంగ్రెస్ సర్కారు తెలంగాణ ప్రభుత్వాన్ని ఇరుకులో పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నదని, దాన్ని ప్రజల సహకారంతో తిప్పికొడతామని పేర్కొన్నారు.
కాంగ్రెస్ దుర్నీతికి నిదర్శనం: మన్నె క్రిషాంక్
ఫాక్స్‌కాన్ కంపెనీని హైదరాబాద్ నుంచి కర్ణాటకకు తరలించాలని కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ లేఖ రాయడాన్ని టీఎస్ఎండీసీ చైర్మన్ మన్నె క్రిశాంక్ తప్పుబట్టారు. ఈ మేరకు క్రిశాంక్ ట్వీట్(ఎక్స్) చేశారు. డీకే శివకుమార్ తీరుతో కాంగ్రెస్ విధానమేంటో తెలిసిపోయిందని అన్నారు. రాజకీయాల్లో కాంగ్రెస్ దుర్నీతికి ఇదే నిదర్శనమని తెలిపారు.

# నిరాధారం.. అవాస్తవం

**డ్యామ్ సేఫ్టీ నివేదిక తప్పులతడక**
**వాస్తవాలను గ్రహించకుండానే రిపోర్టు**
**17అంశాలపై సమాచారమిస్తే 11 ఇచ్చామంటారా?**
**వాటిని పరిశీలించకుండా హడావుడిగా నివేదిక**
**పరీక్షించకుండానే కారణాలు ఎలా నిర్ధారిస్తారు?**
**ఎన్‌డీఎస్‌ఏ చైర్మన్‌కు రజత్‌కుమార్ ఘాటు లేఖ**
**కమిటీ నివేదికపై తెలంగాణ సర్కారు మండిపాటు**
**రిపోర్టులోని అంశాలపై తీవ్ర అభ్యంతరాలు**
**పునరుద్ధరణకు సహకరించాలని విజ్ఞప్తి**

**హైదరాబాద్ నవంబర్ 4 (అక్షరం న్యూస్):**
మేడిగడ్డ లక్ష్మీబరాజ్ కుంగిన ఘటనపై పరిశీలనకు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నియమించిన కమిటీ పూర్తిగా నిరాధారమైన అంశాలతో, హడావుడిగా నివేదిక ఇచ్చిందని రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు పూర్తిగా చేయకుండా, వాస్తవాలు గ్రహించకుండానే బరాజ్ కుంగుబాటుకు కారణాలపై కమిటీ నిర్ధారణకు వచ్చిందని పేర్కొంటూ ఎన్‌డీఎస్ఏ చైర్మన్ సంజయ్‌కుమార్ సిబల్‌కు శనివారం లేఖ రాశారు. నివేదికలోని అంశాలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రిపోర్టులోని అంశాలు చాలా వరకు నిరాధారమైనవని, వాస్తవాలను పూర్తిగా అర్థం చేసుకోకుండానే నివేదిక ఇచ్చారని తెలిపారు. ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.

%ఞుఎంప్రఎఱ దీుతీతీుస్రవ

%లేఖలోని అంశాలు ఇలా
20 అంశాలపై సమాచారం అడిగితే 11 మాత్రమే ఇచ్చామనడం పూర్తిగా అబద్ధం. ఇంటరాక్టివ్ సమావేశాల్లో కమిటీ కోరిన అన్ని పత్రాలు చూపించాం. 29లోగా అన్ని పత్రాలను ఇవ్వాలని చెప్పి 27నే లేఖ రాశారు. సమయం లేకున్నా సరే 20 పత్రాల్లో 17 పంపించాం.మిగిలిన మూడింటిని నవంబర్ 1న మెయిల్ చేశాం.వాటిని పరిశీలించకుండానే హడావుడిగా నివేదిక ఇచ్చారు.
ఎన్‌డీఎస్ కమిటీ ఎలాంటి అధ్యయనం, భూగర్భ పరీక్షలు లేకుండానే పిల్లర్ కుంగుబాటును ఎలా నిర్ధారిస్తారు. బరాజ్ పునాది పూర్తిగా నీటితో నిండి ఉంది. నీటిని మళ్లించి బరాజ్ నిర్మాణాలను క్షుణ్ణంగా పరిశీలించేందుకు వీలుగా కాఫర్ డ్యాం నిర్మాణం చేపట్టాం. ఆ పరిశోధనాత్మక పని పూర్తయిన తర్వాత మాత్రమే పియర్ల మునకకు కారణాలు అంచనా వేయగలుగుతాం. అప్పటి వరకు కమిటీ నివేదికను అంగీకరించబోం.
అప్‌స్ట్రీమ్ సెకాంట్ పైల్స్ వైఫల్యం సహా రాఫ్ట్ తదితర కారణాలు బరాజ్ వైఫల్యానికి ప్రాథమిక కారణమని రిపోర్టులో పేర్కొన్నారు. ఇది పూర్తిగా విరుద్ధం.మేడిగడ్డ బరాజ్‌లోని అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ సెకాంట్ పైల్స్‌కు మెయిన్ రాఫ్ట్‌తో ఫ్లెక్సిబుల్ జాయింట్ ఏర్పాటు చేశాం. ఆ ఫ్లెక్సిబుల్ జాయింట్ కోసం ప్రోటోటైప్‌ను సీడబ్ల్యూసీనే అభివృద్ధి చేసింది. దీనిని ఉత్తరాఖండ్‌లోని తపోవన్ ప్రాజెక్ట్‌లోనూ ఉపయోగించారు.
బీఐఎస్ సూచించిన ప్రమాణాలు, సంబంధిత మార్గదర్శకాలకు అనుగుణంగా సెకాంట్ పైలింగ్ కార్యకలాపాలు నిర్వహించాం. బ్లాక్‌ల అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్‌లో సెకెంట్ పైలింగ్, డబుల్ పియర్లలో క్రాస్ కటాఫ్‌ల అమరిక, గైడ్‌వాల్ ఆర్‌సీసీతో నిర్మించాం. సెకాంట్ పైల్స్ పొడవునా ఆర్‌సీసీ గైడ్‌వాల్‌ను కూడా నిర్మించాం. సెకాంట్ పైలింగ్‌లో వినియోగించిన సిమెంట్, రా కంకర, ఫైన్ కంకర, స్టీల్‌ను ఐఎస్ కోడ్‌ల ప్రకారం ఫీల్డ్ ల్యాబ్‌లలో క్రమం తప్పకుండా పరీక్షించాం. రాఫ్ట్, కటాఫ్ మధ్య సెకాంట్ పైల్స్, ప్లింత్ కనెక్షన్‌ని అమలు చేస్తున్నప్పుడు పకడ్బందీగా నాణ్యత నియంత్రణ తనిఖీలు నిర్వహించాం. కాబట్టి ప్రాజెక్ట్ అమలు సమయంలో నాణ్యత నియంత్రణకు సంబంధించిన ఎన్‌డీఎస్ఏ కమిటీ తన రిపోర్ట్‌లో చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాధారమైనవి.
ఆప్ లిఫ్ట్‌ను ఒత్తిడిని పరిగణనలోకి తీసుకుని ఐఎస్ కోడ్ 6966 %--% పార్ట్ 1(1989), సీబీఐపీ మాన్యువల్ నంబర్ 179-వాల్యూమ్ 1, 2ని అనుసరించి బరాజ్ స్టిల్లింగ్ బేసిన్ ఫ్లోర్‌ను ఆర్‌సీసీ రాఫ్ట్‌గా రూపొందించాం. స్టిల్లింగ్ బేసిన్ రాఫ్ట్‌పై ఉన్న ఒత్తిడిని తగ్గించడానికి ప్రెజర్ రిలీఫ్ వాల్వ్‌లు, డ్రైనేజీ అమరిక ఏర్పాటు చేశాం.
రివిజన్ ఆప్రాన్ డిజైన్ ఏర్పాటు అంశం ఇప్పటికే ఎస్‌డీఎస్‌వో, ఫీల్డ్ స్టాఫ్ నోటీసులో ఉంది. అందుకు సంబంధించిన మోడల్ స్టడీస్‌ను ఐఐటీ హైదరాబాద్‌తో కలిసి సంయుక్తంగా నిర్వహించాం. దీనికి సంబంధించిన తుది సిఫార్సులను ఎన్‌డీఎస్‌ఏకు అందిస్తున్నాం. వాటిపై నిర్దిష్ట వ్యాఖ్యలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గత మూడేండ్లుగా బేసిన్‌లో నిరంతర వర్షాలు, బరాజ్‌లో ప్రవాహాలతో రివిజన్ ఆప్రాన్‌ను అమలు చేయడానికి అవకాశం లేకుండా పోయింది.



13.12.2021 నుంచి డ్యామ్ భద్రతా చట్టం అమలులోకి వచ్చింది. నిర్మాణాల ఎత్తు, ఇతర వివరాలకు సంబంధించిన నిబంధనలు పేర్కొన్నా ఇప్పటికీ స్పష్టత ఇవ్వలేదు. తెలంగాణ ఎస్‌డీఎస్‌వో ఈ విషయంలో ఎన్‌డీఎస్‌ఏ నుంచి అనేక వివరణలను కోరింది. వాస్తవానికి సవరించిన మార్గదర్శకాల అభివృద్ధిలో తెలంగాణ ఎస్‌డీఎస్‌వో పాత్రను ఎన్‌డీఎస్‌ఏనే ప్రశంసించింది. ఆ వివరణల ప్రకారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు 12-07-2023న మాత్రమే నిర్దేశిత ఆనకట్టల జాబితాలో చేర్చారు. మేడిగడ్డ బరాజ్‌ను నవీకరించిన జాబితాలో జూలై, 2023 నెలలో ఉంది. రుతుపవనాల ముందస్తు తనిఖీని నిర్వహించడం సాధ్యం కాలేదు.. చట్టం కింద అవసరమైన ఇతర తనిఖీ చేశాం, ఆ నివేదికలు ఇప్పటికే అందజేశాం.
అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించిన వ్యాఖ్యలు నిరాధారమైనవి, నిపుణుల కమిటీ రెండు బరాజ్‌లనూ సందర్శించలేదు. ఆ రెండూ ఎన్‌డీఎస్ చట్టం కింద పేర్కొన్న ఆనకట్టల జాబితాలో చేర్చారు. చట్టంలోని నిబంధనలను పూర్తిగా పాటించేందుకు ఎస్‌డీఎస్‌వో అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటుంది.
బరాజ్‌ల వంటి నీటి మళ్లింపు నిర్మాణాలు ఉపరితల ప్రవాహాలు, ఉప-ఉపరితల ప్రవాహాలు, ఒత్తిడి, సోర్స్, నిష్క్రమణ ప్రవణతలు, టెయిల్‌ఎండ్ నీటి మట్టం వంటి అనేక రకాల లోడింగ్ పరిస్థితులకు లోబడి ఉంటాయి. ఈ సవాళ్లను వ్యక్తిగతంగా, సమిష్టిగా పరిగణిస్తారు. బీఐఎస్, సీబీఐపీ బ్యారేజీల మాన్యువల్స్‌ను దేశంలోని ఒక ప్రముఖ సంస్థగా పరిగణిస్తున్న తెలంగాణ రాష్ట్ర సీడీవో మార్గదర్శకాలను పక్కాగా అనుసరించాం. హైడ్రాలజీ, కాస్టింగ్, ఇరిగేషన్ ప్లానింగ్, పర్యావరణ అనుమతులు తదితర అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత 06.06.2018న జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన సాంకేతిక సలహా కమిటీ కాళేశ్వరం ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది.
తెలంగాణ అగ్రగామి
2018 ఏప్రిల్ 9న అప్పటి కేంద్ర జల సంఘం చైర్మన్ మసూద్ హుస్సేన్ సీడబ్ల్యూసీ చీఫ్ ఇంజినీర్లతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం పనులను వేగవంతంగా పూర్తి చేసినందుకు అభినందించారు. ప్రాజెక్ట్ ను 'ఇంజనీరింగ్ మార్వెల్'గా అభివర్ణించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ, జీవావరణంపై అద్భుతమైన సానుకూల ఫలితాలు వస్తున్నాయి. రాష్ట్రంలో వ్యవసాయోత్పత్తి 300 శాతం పెరిగింది. ఉపరితల నీటి సరఫరా, భూగర్భ జలాశయాల రీచార్జ్ కారణంగా సగటు భూగర్భజల మట్టం 7 మీటర్లకు పైగా పెరిగింది. మత్స్య, పర్యాటక రంగాల్లో విపరీతమైన వృద్ధి నమోదవుతున్నది. కాళేశ్వరం ప్రాజెక్ట్ మొత్తం సానుకూల ప్రభావం ఫలితంగా రాష్ట్రం ఏర్పడే సమయానికి 1.28 లక్షల నుంచి అత్యధిక తలసరి ఆదాయం రూ. 3.17 లక్షలతో దేశంలో తెలంగాణ అగ్రగామిగా నిలిచింది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా సమర్థ సిఫారసులు చేసేందుకు, ప్రాజెక్టు పునరుద్ధరణకు రాష్ట్ర ఏజెన్సీలతో సహకరించాలి.

త్వరలో బరాజ్ పునరుద్ధరణ
నిపుణుల అధ్యయనం అనంతరం చర్యలు.. నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ ప్రకటన
హైదరాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ): మేడిగడ్డ లక్ష్మీబరాజ్‌లోని 7వ బ్లాక్‌లో కుంగిన పిల్లర్ల పునరుద్ధరణ పనులు త్వరలో చేపడతామని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ తెలిపింది. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశిత డిజైన్ ప్రకారం బరాజ్‌ను నిర్మించి 2019లో ప్రభుత్వానికి అప్పగించినట్టు పేర్కొంది. బరాజ్ వరుసగా ఐదు వరద సీజన్లను తట్టుకుని నిలబడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసింది. పిల్లర కుంగుబాటు అంశంపై అధికారులు అధ్యయనం చేస్తున్నారని తెలిపింది. అధికారుల సిఫారసులకు అనుగుణంగా దెబ్బతిన్న బరాజ్ భాగాన్ని పునరుద్ధరిస్తామని వివరించింది.



## ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచింది కేసీఆరే

**పాలకుర్తి అభ్యర్థి, మంత్రి దయాకర్‌రావు**



పెద్దవంగర, నవంబర్4: ఎస్టీలకు రిజర్వేషన్లు పెంచి, తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని పాలకుర్తి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పేర్కొన్నారు. గిరిజన తండాలు ఉమ్మడి రాష్ట్రంలో ఎట్లుండె.. స్వరాష్ట్రంలో ఎట్లట్లైనవో ఆలోచించాలని సూచించారు. శనివారం పాలకుర్తి నియోజకవర్గం పెద్దవంగర మండలం కాన్వాయిగూడెం, కొత్తతండా, మేఘ్యా తండా, బలుసుల తండా, అమర్‌సింగ్ తండా, రంగి తండా, బత్తాయితోట తండా, శంకర్ తండా, సర్పంచ్ తండాల్లో మంత్రి ప్రచారం నిర్వహించారు.

ఆయా తండాల్లో వేర్వేరుగా జరిగిన సభలలో మంత్రి మాట్లాడారు. ఆదివాసీల ఏండ్ల గోసను సీఎం కేసీ ఆర్ తీర్చితే.. అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్టీల్లో వర్గీకరణ చిచ్చుపెట్టడానికి కాంగ్రెస్, బీజేపీలు కుట్ర పన్నుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్ముకుంటే నట్టేట మునిగినట్టేనని, ఆ పార్టీలను తరిమికొట్టాలని గిరిజనులకు పిలుపునిచ్చారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నామినేషన్ ఖర్చుల నిమిత్తం తొర్రూరు మండలం మడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సాయిలు-మాధవి దంపతులు రూ. 10 వేలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి, ధన్యవాదాలు తెలిపారు. కాగా.. కాన్వాయిగూడెంలో ఓట్లు అభ్యర్థిస్తున్న క్రమంలో వృద్ధురాలు కా సాని మల్లమ్మను 'అవ్వా బాగున్నావా? పింఛ న్ వస్తున్నదా? ఓటు ఎవలికి వేస్తావు? అని ఎర్రబెల్లి అడగగా.. వస్తుందయ్యా.. నీకే ఓటు వేస్తాను.. కారు గుర్తుకే.. మళ్లా గెలుపు నీదే.. సీఎం కేసీఆర్ మళ్లా రావాలే.. ఆయనొస్తేనే మాలాంటోళ్లకు ఆసరా' అని బదులిచ్చింది.

# కేసీఆర్‌దే హ్యాట్రిక్

**పథకాలపై ప్రజల్లో సంతోషం**
**సెఫాలజిస్టుల ముక్తకంఠం**
**ఢిల్లీలో రౌండ్ టేబుల్ సమావేశం**
**బీఆర్ఎస్‌కు సంపూర్ణ మెజార్టీ**
**సీ-వోటర్ డైరెక్టర్ యశ్వంత్ దేశ్ ముఖ్**
**బీఆర్ఎస్, కాంగ్రెస్ ఓట్ల తేడా 18%**
**సీఎస్‌డీఎస్ బాధ్యుడు సంజయ్**
**కేసీఆరే అత్యంత ప్రజాదరణ ఉన్న నేత : సీనియర్ జర్నలిస్టు పర్స**

హైదరాబాద్, నవంబర్ 4 (అక్షరం న్యూస్):
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ప్రముఖ సెఫాలజిస్టులు తేల్చి చెప్పారు. ఇప్పటికీ తెలంగాణలో సీఎం కేసీఆరే అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సంపూర్ణ మెజార్టీతో మూడోసారి అధికారం చేపట్టడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ మెజార్టీకి దరిదాపుల్లోకి రావని స్పష్టం చేశారు.

దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులపై 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ గవర్నెన్స్, పాలసీస్ అండ్ పాలిటిక్స్' (ఐజీపీపీ) ఆధ్వర్యంలో ఢిల్లీలో రౌంట్‌టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలే ఎజెండాగా 'పాలిటిక్స్ ఇన్ సౌత్ ఆఫ్ వింధ్యాస్' పేరుతో ఈ సమావేశం నిర్వహించారు. ఇందులో ఢిల్లీకి చెందిన సెంటర్ ఫర్ ద స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (సీఎస్‌డీఎస్) నుంచి ప్రొఫెసర్ సంజయ్‌కుమార్, యాక్సిస్ మై ఇండియా సీఎండీ ప్రదీప్ గుప్తా, సీ-ఓటర్ డైరెక్టర్ యశ్వంత్ దేశ్‌ముఖ్, ది హిందూ పత్రిక ఢిల్లీ రెసిడెంట్ ఎడిటర్ వర్గీస్ కే జార్జ్, తెలంగాణ రెసిడెంట్ ఎడిటర్ రవిరెడ్డి, ఢిల్లీ జేఎన్‌యూ అసోసియేట్ ప్రొఫెసర్ అజయ్ గుధవర్తి, సీనియర్ జర్నలిస్టు పర్సా వెంకటేశ్వర్‌రావు, ఢిల్లీకి చెందిన పీఎం మ్యూజియం అండ్ లేబొరేటరీకి చెందిన డాక్టర్ సజ్జన్ కుమార్ పాల్గొన్నారు. ఐజీపీపీ డైరెక్టర్ మనీశ్ తివారీ ఈ సమావేశానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా తెలంగాణలో బీఆర్ఎస్ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని ముక్తకంఠంతో చెప్పారు. గతంతో పోల్చితే కాంగ్రెస్‌కు కాస్త హైప్ కనిపిస్తున్నా అధికారంలోకి వచ్చే అవకాశం లేదని తెలిపారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు, కాంగ్రెస్‌కు ఓట్ల తేడా 18 శాతం ఉన్నదని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రజాదరణ, కాంగ్రెస్‌లో జరుగుతున్న అంతర్గత కుమ్ములాటల నేపథ్యంలో 18 శాతం లోటును కాంగ్రెస్ దాటడం అత్యంత కష్టమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై ప్రజల్లో అత్యంత సానుకూలత ఉన్నదని వెల్లడించారు. పదేండ్లపాటు కొనసాగిన ప్రభుత్వాలపై కొంత అసంతృప్తి ఉండటం సహజమని, తెలంగాణలో అది తక్కువగా కనిపిస్తున్నదని తెలిపారు.

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను కాంగ్రెస్ కూడగట్టడం కూడా కష్టమని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బీజేపీ మధ్య చీలిపోతుందని, ఇది బీఆర్ఎస్‌కు మరింత మెజార్టీ రావడానికి ఉపకరిస్తుందని విశ్లేషించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో, దేశ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తాయని రాజకీయ నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఐజీపీపీ 'సౌత్ ఆఫ్ వింధ్యాస్' పేరుతో దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయ పరిస్థితులపై వరుసగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నది. ప్రముఖ సెఫాలజిస్టులు, రాజకీయ విశ్లేషకులు, స్కాలర్లు, జర్నలిస్టులు, విదేశీ రాయబారులు, దేశ విదేశీ ప్రతినిధులు, తదితరులను భాగస్వాములను చేస్తున్నది. అధికార పార్టీల పనితీరు, ప్రతిపక్షాల తీరు, ఆయా రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ పరిణామాలను విశ్లేషిస్తున్నది.

అనుమానం అవసరమే లేదు
తెలంగాణలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడానికి రెండు కారణాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ పదేండ్లుగా అధికారంలో ఉన్నది. అంతమాత్రాన ప్రభుత్వంపై ప్రజలు అసంతృప్తితో ఉండాలని లేదు. దేశ చరిత్రను పరిశీలిస్తే అనేక మంది ముఖ్యమంత్రులు రెండుమూడుసార్లు, అంతకన్నా ఎక్కువగా వరుసగా ప్రభుత్వాలను నడిపిన చరిత్ర ఉన్నది. తెలంగాణలోనూ ఇదే పునరావృతం కానున్నది. ఇందులో ఎలాంటి అనుమానం అవసరం లేదు.
%--% సంజయ్ కుమార్, సీఎస్‌డీఎస్, ఢిల్లీ

ప్రచారంలోనూ బీఆర్ఎస్‌దే ముందంజ
గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 46 శాతం ఓట్లు వస్తే, కాంగ్రెస్‌కు 28 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే తేడా 18 శాతం ఉన్నది. దేశ చరిత్రలో ఏ పార్టీ కూడా ఐదేండ్లలోనే 18 శాతం ఓట్ల లోటును దాటి, అధికారంలోకి రాలేదు. పైగా బీఆర్ఎస్‌కు ఓట్ల శాతం తగ్గే అవకాశం కనిపించడం లేదు. గతంతో పోల్చితే ప్రచారం పరంగా కాంగ్రెస్ కాస్త మెరుగ్గా కనిపిస్తున్నా, బీఆర్ఎస్ పార్టీయే అందరికన్నా ముందున్నది.
%--% ప్రదీప్ గుప్తా, సీఎండీ, యాక్సిస్ మై ఇండియా

బీఆర్ఎస్‌కు అదే బలం
తెలంగాణ రాష్ట్రం పాలనా సంబంధ సమస్యలు, ఉనికి సమస్యలు, సంక్షేమ రంగ సమస్యలతో ప్రస్థానం మొదలు పెట్టి ఈ స్థాయికి చేరింది. ఇదే బీఆర్ఎస్‌కు బలం. తెలంగాణ అభివృద్ధికి ఏం చేశారో చెప్పుకోవడం ద్వారా 2018లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది. ఈసారి అదే జరగనున్నది. ఇదే సమయంలో కాంగ్రెస్ నేతలు ప్రభుత్వ వ్యతిరేక ఓటును తమవైపుకు తిప్పుకోవడంలో విఫలం అవుతున్నారు.
స
%--% యశ్వంత్ దేశ్ ముఖ్, డైరెక్టర్, సీ-వోటర్

బీజేపీ ఎజెండా పనిచేయదు
తెలంగాణలో ఇప్పటికీ అత్యంత ప్రజాదరణ ఉన్న నాయకుడు సీఎం కేసీఆరే. ప్రజలు ఇప్పటికీ 'మనవాడు' అనే భావన ఉన్నది. ఇదే సమయంలో బీజేపీ ఓబీసీ ఓటర్లకు గాలం వేయడంపైనే దృష్టి పెట్టింది. ఈ ఎజెండా సార్వత్రిక ఎన్నికల్లో పనిచేస్తుందేమోగానీ, అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఫలితం ఇవ్వదు.
%--% పర్సా వెంకటేశ్వర్‌రావు, సీనియర్ జర్నలిస్టు

# అధిక దిగుబడులు పొందాలంటే కాస్పియన్ సీడ్స్‌తోనే సాధ్యం...

**మార్కెటింగ్ హెడ్ (కెటిఆర్) కొండేటి తిరుపతి రెడ్డి.**



హన్మకొండ జిల్లా /ఐనవోలు /అక్టోబర్ 04/అక్షరం న్యూస్.

ఐనవోలు మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో క్యాస్పియన్ సీడ్స్ వారి అభినవ్ వరి రకం మెరుగు సురేష్ గౌడ్ రైతు చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన క్షేత్రానికి నలుమూలల గ్రామాలు ( నగపురం, ఉడుతగూడెం, గర్మిళ్లపెల్లి, లక్ష్మి పురం,) గ్రామాల నుండి 102 మంది రైతులు పాల్గొన్నారు. ఈ రకమైన వరి గొలుసు పెద్దగా ఉండి, దోమ ఫోటు మెడ విరుపు, తాలు శాతము తక్కువగా ఉన్నందున ఎకరానికి 45 బస్తాల నుండి 50 బస్తాలు వస్తుందని రైతులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా క్యాస్పియన్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ అదరసాని రాజేశ్వరరావు పాల్గొని నాణ్యమైన విత్తనాలు వాడి రైతులు అధిక దిగుబడి పొందాలని సూచించారు. ఈ రకమైన వరి వంగడంలో దోమపోటు తక్కువగా ఉంటుంది, గంట దుబ్బు ఎక్కువగా వచ్చి అధిక పిలకలను కలిగి ఉండడం వల్ల దిగుబడి ఎక్కువగా వస్తుందని తెలియజేశారు.ఈ వరి ఒక్కో గొలుసులో 320 నుండి 350 గింజలు ఉండటం వల్ల అధిక దిగుబడి వస్తుందని తెలియజేశారు. అభినవ్ అనే పరిశోధిత వరి రకానికి దోమపోటు మరియు మెడ విరుపు లేదు కనుక దిగుబడి అధికంగా వస్తుందని తెలియజేశారు. కాస్పియన్ సీడ్స్ లో మొక్కజొన్నలో మూడు రకాలు ఉన్నాయి, అవి సి ఎస్ 9090, సి ఎస్ 7272,అలాగే సి ఎస్ 5252, మార్కెట్లో అందుబాటులో ఉన్నవి, కావున రైతులు ఈ మేలైన హైబ్రిడ్ మొక్కజొన్న వేసి అధిక దిగుబడులు పొందాలని సూచించారు. క్యాస్పియన్ సీడ్స్ కంపెనీలో పత్తి,మిరప, కూరగాయల విత్తనాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.అనంతరం రైతుకు శాలువతో సత్కరించి,బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐనవోలు డిస్ట్రిబ్యూటర్ కీర్తి సీడ్స్ అండ్ పెస్టిసైడ్, కొట్టం రాజు, మోహన్ పాల్గొని రైతులకు కాస్పియన్ సీడ్స్ కు సంబంధించిన విత్తనాలు అన్ని తమ షాపులో అందుబాటులో ఉంటాయని రైతులకు సూచించారు. కొట్టం రాజు మాట్లాడుతూ..గత మూడు సంవత్సరాల నుండి కాస్పియన్ సీడ్స్ వేసిన రైతులు అధిక దిగుబడి పొందుతున్నారనీ, అభినవ్ అనే వరి బియ్యము తినడానికి మంచి అనువైన రకం అని, అలాగే నేను కూడా ఇవే రకం బియ్యం తింటున్నామని తెలియజేశారు.అలాగే కొట్టం మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతులు అధిక దిగుబడి పొందాలి అంటే కాస్పియన్స్ సీడ్స్ తో మాత్రమే సాధ్యం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఎంప్లాయ్ లక్ష్మీనారాయణ,మరియు తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నియామకం...

**సంఘటిత అసంఘటిత కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్‌గా పెంచాలా తిరుపతి**



గోదావరిఖని ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 4 అక్షరం న్యూస్–:

సంఘటిత అసంఘటిత కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గా పెంచాల తిరుపతి ని నియమిస్తూ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేసి నియమకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ అధ్యక్షులు మక్కా సింగ్ రాజ్ ఠాకూర్ కు కృతజ్ఞతలు తెలిపారు టీబీజీకేఎస్ నాయకుడుగా కొనసాగిన పెంచాలా తిరుపతి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆయనను పెద్దపెల్లి జిల్లా సంఘటిత అసంఘటిత కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం కన్వీనర్ గా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను మక్కాన్సింగ్ అందజేశారు.

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు భానుకిరణ్ రావు, బీఆర్ఎస్ శ్రేణులు



కొడకండ్ల, నవంబర్04(అక్షరం న్యూస్):

పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ దౌపతి నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరగడంతో మండల ఎన్నికల పరిశీలకులు భాను కిరణ్ రావు ఆయన స్వగ్రామం మొండ్రాయి గ్రామంలో ఆయనను పరామర్శించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన బేతి ఐలమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేసారు. ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య,రైతు కమిటీ మండల కోఆర్డినేటర్ ధీకొండ వెంకటేశ్వర రావు,తండా రమేష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ గునిగంటి వెంకన్న,స్థానిక నాయకులు,యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు భారీ షాక్,కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



కొడకండ్ల, నవంబర్04(అక్షరం న్యూస్):పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొంగరి హరికిషన్ (మాజీ జెడ్పిటీసీ దొంగరి సుజాత హరికిషన్) బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## పరకాలలో చల్లాకు ఎదురు లేదు...

**ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్, కౌన్సిలర్లు.**



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 04,అక్షరం న్యూస్.

పరకాల మున్సిపాలిటి పరిధిలోని 6వ, 15వ, 14వ ,13 వ వార్డులలో పరకాల స్థానిక కౌన్సిలర్లు దామెర మొగిలి, చందుపట్ల సుజాత సాయి తిరుపతి రెడ్డి, మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్, శనిగీరపు రజిని నవీన్ ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను సంక్షేమ పథకాల గురించి స్థానిక ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి పనులను ఇంటింటికి తిరుగుతూ ధర్మారెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ డాక్టర్. మడికొండ శీను, సమన్వయ కమిటీ, మెంబర్లు, మాజీ కౌన్సిలర్, సింగిల్ విండో వైస్ చైర్మన్, కోఆప్షన్ నెంబర్ యూత్ ఇన్చార్జి అధ్యక్షులు కార్యదర్శి వార్డు కమిటీ యూత్ కమిటీ మహిళా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



హనుమకొండ/ పరకాల/ నవంబర్ 04,అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గం నడికూడ మండలం నర్సక్కపల్లె గ్రామానికి చెందిన తాళ్లపెల్లి రవి గౌడ్ గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ సాంబశివరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ నాగూర్ల ధర్మారావు, రైతు సంఘం నాయకులు వరికెల కిషన్ రావు, సూరవు రాజయ్య, శివరావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

**ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కే రాజేష్ రెడ్డి**



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 4(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన,అల్ప సంఖ్యాక వర్గాల అభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 6 గ్యారెంటీ ప్రజా ఆకర్షిత పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసిలు సుమిత్ర, రోహిణి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, మాజీ ఎంపీటీసీ మొగిలి నిరంజన్, మాజీ సర్పంచ్ లు వంశవర్ధన్ రావు, బాలగౌడ్, మనోహర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గుగ్గిళ్ళ ప్రకాష్, బుచ్చిరెడ్డి,ఖదీర్, రంగారెడ్డి నారాయణ గౌడ్ రవీందర్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మురంగా బి ఆర్ ఎస్ ఇంటింటి ప్రచారం



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/నవంబర్ 4 (అక్షరం న్యూస్)

మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో శనివారం బి ఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారాన్ని బిఆర్ఎస్ మండల నాయకులు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాగర్ కర్నూలు ఎమ్మెల్యేగా మరొకసారి మర్రి జనార్ధన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. మరోసారి బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని సంక్షేమ పథకాలను కొనసాగాలంటే కెసిఆర్ ప్రభుత్వం రావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణయ్య, ఎంపిటిసిలు లక్ష్మమ్మ, విజయలక్ష్మి, పెట్రోల్ రాములు, నరసింహ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, బి లక్ష్మణ్, ఎత్తపు రవి, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.



## బి.ఎస్పి పార్టీ అభ్యర్థి ప్రజ్ఞ కుమార్ నామినేషన్

మద్నూర్ / నవంబర్ 03 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

జుక్కల్ నియోజక వర్గం అసెంబ్లీ అభ్యర్థి గా బి. ఎస్పి పార్టీ అభ్యర్థి ప్రజ్ఞ కుమార్ నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది. శనివారం రోజున బి. ఎస్పీ కార్యకర్తలు పెద్ద ఎత్తున మద్నూర్ తహసీల్ కార్యాలయానికి చేర్కొని అక్కడ నామినేషన్ పత్రాలు సమర్పించడం జరిగింది. బి. ఎస్పీ. పార్టీ అభ్యర్థి ప్రజ్ఞ కుమార్ (మాజీ ఎంపీపీ ) ప్రెస్ మిట్ ద్వారా మాట్లాడుతు జుక్కల్ నియోజక వర్గం లో అన్ని వర్గాల వారు మార్పుకోరడం జరుగుతుందని తెలిపారు. ఈ నియోజక వర్గంలో బహుజన పార్టీ అభ్యర్థి ప్రజల ఆశీర్వాదం తో భారీ మెజారిటీతో గెలుపొండటం జరుగుతుందని తెలిపారు. స్థానిక బి. ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే నేను లోకల్ అని ఎన్నికల ప్రచారంలో చెప్పుకుంటూ ఓట్లు అడగటం జరుగుతుందని తెలిపారు. బి. ఎస్పి పార్టీ నుండి నేను కూడా లోకల్ అని సవాల్ విసర్జించడం జరిగింది. నియోజక వర్గంలో బహుజన రాజ్యం కోసం యువత తో పాటు అన్ని వర్గాల ఆశీర్వాదంతో బహుజన జెండా రేప రేపా లాడేటట్లు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు నియోజక వర్గం సమస్యలు పరిష్కారం కాకా ప్రజలు అందరు తీవ్రద్రిగ్భందిగా ఉన్నారని తెలిపారు. బహుజన పార్టీ తో గెలిచి నియోజక వర్గం ప్రతి సమస్యలు పరిష్కరించే విధంగా నియోజక వర్గం ప్రజల మధ్య ఉండి వారికీ బి. ఎస్పీ. పార్టీ నుండి సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే ఈ నెల 30వ తేదీన అందరు నన్ను ఏనుగు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించి నన్ను జీవించాలని కోరారు. మీ యొక్క మేలును నేను ఎప్పటికి మర్చిపోలేనని తెలిపారు. బి. ఆర్. ఎస్. పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు అధికారంలోకి ఉన్న నియోజక వర్గం అభివృద్ధి కోసం ఏనాడూ కృషి చేయలేనని వారి యొక్క వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకోవెల్లి నియోజక వర్గం నుండి భారీ మెజారిటీతో గెలవడం జరుగుతుందని తెలిపారు. కార్యకర్తలు పెద్ద ఎత్తున బహుజన్ పార్టీ జిందాబాద్, ప్రజ్ఞ కుమార్ గెలుపు సులభం అని నినాదనలు చేస్కుంటూ మద్నూర్ కేంద్రంలోని ఆయా విధులలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ నామినేషన్ కార్యక్రమం లో అభ్యర్థి ప్రజ్ఞ కుమార్, తుకారం , రాములు యాదవ్ ( మాజీ ఎంపీటీసి ), నియోజక వర్గం బి. ఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## సిపిఐ ఎంఎల్ అమరవీరుల సంస్కరణ సభ

**నర్సంపేట జోనల్ కమిటీ నాయకులు రామచందర్**

వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/ నవంబర్ 4 అక్షరం న్యూస్/ మండలంలోని బుధరావుపేట గ్రామ నాయకులు జనగం దేవస్వామి అధ్యక్షతన అమరవీరుల సంస్మరణ సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమిటీ నాయకులు కామ్రేడ్ రామచందర్ మాట్లాడతు .భూమి భుక్తి విముక్తి కోసం పోరాడి అసువులు బాసిన అమరవీరులందరికీ విప్లవ జోహార్లు నవంబర్ ప్రజా ఉద్యమంలో ఒరిగిన అమరవీరులందరికీ విప్లవ జోహార్లు తరిమెళ నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, కొల్లా వెంకయ్య, చంద్ర పుల్లారెడ్డి ఎత్తిపట్టిన ప్రజా ఉద్యమాల విప్లవోద్యమాల ప్రజా ప్రతిఘటన ఉద్యమాల పతాకాన్ని ఏ త్తిపడద్దాం విప్లవ సాధన కొరకు 19 46 జూలై 4 నుండి 1951 అక్టోబర్ వరకు సాగిన వీరోచిత తెలంగాణ విప్లవ పోరాట బాటన 1967 మార్చి మే 4 రైతంగా ఈ చేపట్టిన వ్యవసాయక విప్లవోద్యమ బాటన పీడితవర్గాలను చేయడానికి కమ్యూనిస్టు విప్లవకారుల శ్రేణులందరము ఐక్యంగా సాగుదాం 1920 లలో తొలి కమ్యూనిస్టు యోధులు అమరనాయకులు అందరూ ఎత్తిపట్టిన అరుణ పతాకాన్ని చేబుని నూతన ప్రజాస్వామిక విప్లవ సాధన కొరకు భారతదేశం యొక్క ఔనత్యాన్ని నిలబెట్టడం కొరకు పురోగమనము వైపు సాగిపోవటము కొరకు కమ్యూనిస్టు ఉద్యమాన్ని ఐక్యం చేద్దాం వివిదవర్గాలను ప్రజా సమూహాలను ఐక్య పోరాట మార్గంలో నడిపించడానికి కమ్యూనిస్టు విప్లవకారులు అందరము సంఘటితంగా సాగుదాం మార్క్సిజమ్ లెనినిజం,మావో ఆలోచన విధానం పథకం వర్ధిల్లాలి కమ్యూనిస్టు విప్లవాకరుల ఐక్యత వర్ధిల్లాలి తమ మాతృభూమి కొరకు ఆవాసాల కొరకు తమ దేశపు ఉనికిని కాపాడుకోవడానికి పాలస్తీనా ప్రజలు సాగించుతున్న పోరాటానికి సంఘీభావాన్ని తెలియచేద్దాం యూరాపులో పచ్చిమాసియాలో తూర్పు ఆశయాలు అమెరికా ప్రజాస్వామ్యవాద పాలకులు రేపుతున్న యు ద్ధాజ్వాలను వ్యతిరేకిద్దాం జనన వనరుల విద్వాసగా ప్రగతి నిరోధక ప్రపంచ యుద్ధం వైపు భూగోళని తీసుకొని వెళుతున్న అమెరికా పాలకుల పాలకవర్గాల ఆలోచనలను ప్రయత్నాలను వ్యతిరేకిద్దాం పోరాటంలో అమరులైన అమరులకు విప్లవ జోహార్లు తెలుపుదాం బత్తుల వెంకటేశ్వరరావు కామ్రేడ్ నీలం రామచంద్రయ్య కామ్రేడ్ రామ నరసయ్య కామ్రేడ్ సామా అంతిరెడ్డి సత్తన్న మధుసూదన్ రాజు వినోద్ అన్న పురుషోత్తమ రాజు దుబ్బాక సంజీవరెడ్డి ఎం వి ప్రసాదు కంది రాజరత్నం పంచాయతీ కృష్ణమూర్తి ఆదిభట్ల కైలాసం వెంకట్రావు సత్యం కామ్రేడ్ పాణిగ్రహి కామ్రేడ్ పంచాయతీ నిర్మల కామ్రేడ్ గణపతి ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ ఎంఎల్ మండల నాయకులు గ్రామ కార్యదర్శి కామ్రేడ్ కొత్తపెల్లి యకాంబ్రం గారే శేఖర్ జనగం అశోక్ గద్దల యాకయ్య సమ్మయ్య గద్దల వెంకట స్వాములు జీడి ప్రకాష్ టేక్ చిన్ని రామ్ అక్క ఐత బిక్షం మరికొంతమంది పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ గిరిజన గ్రామాలకు మహర్దశ



భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబర్ 4ం ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న మారుమూల గిరిజన గ్రామాలకు ఎన్నికల పుణ్యమా అంటూ మహర్దశ పట్టింది. ఎన్నో ఏండ్లుగా ఆదివాసీ గ్రామాలకు సరైన రవాణా సౌకర్యాలు లేక ఆదివాసీలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నికల పుణ్యమాని ఆదివాసీల కష్టాలు తీరనున్నాయి. వివరాల లోనికి వెళితే మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన బక్కచింతలపాడు రామచంద్రాపురం కందిపాడు మరియు మరికొన్ని మారుమూల గిరిజన గ్రామాలలో రోడ్లు రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి పనులను ప్రారంభించారు. ఎన్నికల వేళ ఎన్నికల నియమావళి అమలులో ఉండగా అభివృద్ధి పనులను కొనసాగించడం ఏమిటని ప్రతిపక్ష నాయకులు ఘాటుగా ప్రశ్నలు సంధిస్తున్నారు. ఎన్నో ఏండ్లుగా కానరాని గిరిజనుల అభివృద్ధి ఎన్నికల వేళ గుర్తుకు రావడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో అధికారులే తెలపాలని ప్రతి ప్రక్షాలు ఘాటుగా ప్రశ్నిస్తున్నాయి.

# ఆశీర్వదించండి.... అభివృద్ధి కోసం....

- **పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తా..**
- **బిజెపి కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంలో డాక్టర్. పగడాల కాళీ ప్రసాదరావు.**



హనుమకొండ /పరకాల /నవంబర్ 04, అక్షరం న్యూస్.

నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మీ దీవెనలు ఇవ్వండి.. పరకాల నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని పరకాల నియోజకవర్గ బీజేపీ పార్టీ అభ్యర్థి పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. పరకాల పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సమావేశంలో పాల్గొన్న డాక్టర్ కాళీ ప్రసాద్ రావు. పరకాల పట్టణంలో శనివారం బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ రతన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, గొర్ల కాపర్ల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్, పరకాల నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో తనకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపెడతానని తెలిపారు. ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకొని మన బిజెపి రాష్ట్ర ప్రభుత్వంలో జెండా ఎగురవేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మీ అందరి కృషి ఉంటే భారీ మెజార్టీతో గెలుపొందుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు తుపాకీ రాముడు కథలు చెప్పిన సీఎం కేసీఆర్ లక్ష కోట్ల ఆస్తులు సంపాదించుకున్నారని ఆరోపించారు. ఈ పదేళ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ ఐదు లక్షల కోట్ల అప్పుల పాలు చేశారన్నారు. పరకాల ఎమ్మెల్యే దోచుకుని దాచుకోవడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని ఎద్దేవా చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా సంపాదించినది సరిపోలేదని ఇంకా మన ప్రాంతంలో ఏమైనా మిగిలి ఉంటే దోచుకునేందుకు మూడోసారి పోటీ చేస్తున్నడని అన్నారు. ప్రజలందరూ బాయ్ బాయ్ ధర్మరెడ్డి అని విడుకోలు పలుకుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి గురించి మాట్లాడుతూ ఇంతకు మునుపు మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సరిపోలేదని మరో మారు ప్రయత్నం చేస్తున్నాడని, నాకు మాత్రం ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండి మీకు సేవ చేసుకుంటానని అన్నారు.ప్రతి కార్యకర్త ఒక కాళీ ప్రసాద్ అనుకొని 25 రోజులు కష్టపడితే బీజేపీ జెండా లక్ష మెజారిటీతో గెలుస్తుందని అన్నారు.రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని, ఈ ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి చూడండి.. నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలల్లో పాలుపంచుకుంటూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, అసెంబ్లీ కన్వీనర ముల్క ప్రసాద్, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతి లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న,సీనియర్ నాయకులు, పిట్ట వీరస్వామి ,దుబాసి వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపీటీసీ శ్రీమతి భయ్యా రమారాజు,ఆత్మకూరు మండలాధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం నడి కూడా అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్ పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి , పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష్,పట్టణ ఉపాధ్యక్షులు నాగెల్లి రంజిత్, సంఘ పురుషోత్తం మారేడు కొండ భాస్కరాచారి, మామిండ్ల సారంగపాణి, దారుణ నారాయణదాసు బలబద్ర రాజు, చెరుపల్లి సునీల్ ఒంటేరు వీరేష్,బొచ్చు దయాకర్,బొచ్చు సుమన్, మంద రామేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు షాక్....

- **చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి...**
- **బిఆర్ఎస్ పార్టీ నుండి ముగ్గురు మాజీ ఎంపీటీసీలు చేరిక..**
- **బిజెపిలో చేరిన ముదిరాజులు, యూత్ నాయకులు.**




హనుమకొండ/ పరకాల/ నవంబర్ 04,అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలో చాప కింద నీరుల దూసుకెళ్తున్న బిజెపి పార్టీ. పరకాల నియోజకవర్గంలో ప్రతి గ్రామ గ్రామాన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుండి భారీగా బిజెపిలో చేర్చుకుంటున్న బిజెపి నాయకులు, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి. మాజీ ఎమ్మెల్యే మొలుగూరి చాకచక్యంగా వ్యవహరిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ దళిత వర్గాలను బిజెపిలో భారీగా చేర్చుకున్నారు. పరకాలలో అన్ని వర్గాల ప్రజలను ఐక్యమత్యం చేస్తూ టిఆర్ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలను నిర్వీర్యం చేస్తూ ప్రజలలో ఒక చైతన్యం నింపి బిజెపి పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తున్నారు. శనివారం పరకాల బిజెపి పార్టీ కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ముగ్గురు మాజీ ఎంపీటీసీలు నార్లపూర్ గ్రామానికి చెందిన బండ రవీందర్, ధనంజయ, పరకాల మండలం మల్లకపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధూమల కిషోర్, అదేవిధంగా పెద్ద రాజుపేటకు చెందిన ముదిరాజులకు, యూత్ నాయకులకు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి నాయకుడు, గొర్ల కాపరుల సంఘం చైర్మన్ రాజయ్య యాదవ్ పార్టీలో చేరిన గువ్వ శరత్, గువ్వ గణేష్ ,యాట శ్రీకాంత్, గువ్వ తిరుపతి, వీర్ల రాజు, పల్లె రాజేష్, పాలకుర్తి అఖిల్, బొచ్చు శ్రీకాంత్, గువ్వ అనిల్ ,గువ్వ రాజేష్, గువ్వ దీక్షిత్, దామ అనిల్ లకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను తన కంటికి రెప్పలా కాపాడుకుంటానని పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గొర్ల కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు కన్నబోయిన రాజయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు దేవ్ సాంబయ్య, దేవునూరి మేఘనాథ్, అసెంబ్లీ కన్వీనర ముల్క ప్రసాద్, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజు వీరు, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న,సీనియర్ నాయకులు, పిట్ట వీరస్వామి ,దుబాసి వెంకటస్వామి, ఆత్మకూరు ఎంపీటీసీ శ్రీమతి భయ్యా రమారాజు,ఆత్మకూరు మండల ధ్యక్షుడు ఇరుసడ్ల సదానందం, నడికూడ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షులు పుట్ట రవీందర్ ,పరకాల పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, పరకాల కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి ,పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు ప్రగతి ప్రస్థానం పుస్తకం ఆవిష్కరించిన బాల్క సుమన్




- **7న మందమర్రిలో సిఎం బహిరంగ సభకు ప్రజలు తరలి రావాలి**
- **ఎమ్మెల్యే బాల్క సుమన్,ఎంపి వెంకటేష్ నేత ప్రసంగం**

మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,నవంబరు4, (అక్షరం న్యూస్): చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల క్యాతనపల్లి మున్సిపాలిటీలోని చెన్నూర్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే బాల్క సుమన్ స్వగృహంలో శనివారం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో చెన్నూర్ ప్రగతి ప్రస్థానం అభివృద్ధి యొక్క పుస్తకంను ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆవిష్కరించారు.ఆ నేపథ్యంలో పెద్దపల్లి ఎంపీ బొర్ల కుంట్ల వెంకటేష్ నేతతో కలిసి చెన్నూరు ప్రగతి ప్రస్థానం యొక్క అభివృద్ధి పుస్తకంను ఆరోజు విడుదల చేశారు.ఆ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ..చెన్నూరు అసెంబ్లీ నియోజక వర్గంకు కోట్లాది రూపాయలు నిధులు తీసుకువచ్చి ముఖ్యమంత్రి కేసీఆర్ అండ దండలు ఇంకా సీఎం సహాయంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలలో మూడవసారి కల్వకుంట్ల చంద్రశేఖర రావును తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన కోరారు.అలాగే చెన్నూర్ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను ఎన్నికల పోటీలో ఉన్న దృష్ట్యా ఆయనను కూడా భారీ మెజార్టీతో ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఈ నెల 7న మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల మందమర్రిలో భారీఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆ సభకు ముఖ్యమంత్రి కెసిఆర్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు వివరించారు.ఆ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.అనంతరం పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట్ల వెంకటేష్ నేత ప్రసంగించారు.ఆ సమావేశంలో క్యాతనపల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు,టీబిజికేఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లాకు అపూర్వ స్పందన...



హనుమకొండ /పరకాల /నవంబర్ 04, అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లాకు అపూర్వ స్పందన లభిస్తుందని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ అన్నారు.శనివారం పరకాలలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో పెద్ద ఎత్తున 20 వార్డులో మహిళలు ,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రజల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి కెసిఆర్ చేపట్టారని బీసీ బంధు ,దళిత బంధు, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ అయిన మహిళలకు ఆర్థిక సహాయం, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మారెడ్డికి అపూర్వ స్పందన లభిస్తుందని, ఆయన పరకాలలో కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి చేశారని ఇలాంటి ఎమ్మెల్యేను మనం గెలిపించుకుంటే పరకాల అభివృద్ధి ఎంతో జరుగుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు ప్రజలు, మహిళలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి చల్లా ధర్మారెడ్డికి తగిన బుద్ధి చెబుదాం- కాంగ్రెస్ రాజ్యం తీసుకొద్దాం

- **కాంట్రాక్ట్ కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల మీద లేకపాయె.**
- **కాంగ్రెస్ రోజులు మళ్లీ రావాలి- అక్రమ బీఆర్ఎస్ పాలన పోవాలి.**



హనుమకొండ /పరకాల /నవంబర్ 04, అక్షరం న్యూస్.

పరకాలలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి రెండవ రోజు ఎన్నికల ప్రచార యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఎక్కడికెళ్లినా జనం భారీగా తరలివస్తున్నారు. యువకులంతా దండు కట్టి జననేతకు జై కొడుతున్నారు. మహిళలు మంగళ హారతులతో రేవూరే గెలవాలని కోరుకుంటున్నారు. ఉదయం ముస్తాలపల్లిలో మొదలైన ప్రచార యాత్ర తక్కలపాడ్, ఒగులాపూర్, దమ్మన్నపేట మీదుగా సాగింది. ప్రజలనుద్దేశించి రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తీరుపై మండిపడ్డారు. కాంట్రాక్టు కమిషన్లకు కక్కుర్తిపడి చెరువులను ఇష్టారాజ్యంగా తవ్వి బొందలమయంగా మార్చి ఎందరో వ్యక్తుల ప్రాణాలు పోవడానికి కారణం అయ్యాడని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోని ఎమ్మెల్యే అవసరమా అంటూ ప్రశ్నించారు. రిజర్వేషన్లతో ఉద్యోగాలు పొందిన దళిత అధికారుల వల్లే వ్యవస్థ అద్వాన్నంగా మారిందని ఆనాడు ధర్మారెడ్డి మాట్లాడిన మాటలను గుర్తు చేశారు. దళితులు లేనందువల్లే గంగదేవిపల్లి అభివృద్ధి చెందిందని, మిగతా గ్రామాల్లో దళితులు ఉన్నారు కాబట్టి అవి అభివృద్ధికి నోచుకోలేదన్న ధర్మారెడ్డి అంకారపూరిత మాటలను ఎలా మర్చిపోగలమని అన్నారు. అన్ని కులాలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన బాధ్యతాయుతమైన ప్రజా ప్రతినిధి ఈ రకంగా చిల్లర వ్యాఖ్యలు చేయడం తగునా అని ప్రశ్నించారు. ఇలాంటి సంకుచిత మనస్తత్వం ఉన్న ప్రజా ప్రతినిధి వైఖరితో ప్రజలు విసిగిపోయి ఉన్నారని ప్రత్యామ్నాయం కోరుకుంటున్నారని చెప్పారు. ఇంటికో ఉద్యోగం అన్న మాయల మరాఠీ కేసీఆర్ మాటలు అబద్ధమని తేలిపోయాయని ఇకనైనా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు. ఈసారి ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో తనను గెలిపించి అభివృద్ధికి బాటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మళ్లీ బీఆర్ఎస్ మోసపూరిత పాలనను నమ్ముకుంటే ఎవరి గొయ్యి వారే తవ్వుకున్నట్లు అవుతుందని చెప్పారు. వచ్చేది కాంగ్రెస్ రాజ్యమే అని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు.

## తనిఖీ సమయాల్లో అప్రమత్తంగా వుండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



వరంగల్ జిల్లా/ఖానాపురం మండలం/నవంబర్ 4 అక్షరం న్యూస్/ మండలంలోని మంగళవారి పేట చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీల సమయాల్లో పోలీసులు అప్రమత్తం వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. నర్సంపేట, ఖానాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మంగలవారిపేట బుధరావుపేట వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ ల వద్ద పోలీసులు వాహనాల తనిఖీల తీరును పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు నిర్వహించాల్సిన తీరు తెన్నులపై పోలీస్ కమిషనర్ చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ తనిఖీలో నర్సంపేట ఏసీపీ తిరుమల్, దుగ్గొండి సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ పుల్లాల కిషన్, ఖానాపూర్ ఎస్.ఐ మాధవ్ గౌడ్. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అందరికీ అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు

ఎమ్మెల్యేరాజయ్య



జనగామ జిల్లా /రఘునాథపల్లి /( అక్షరం న్యూస్ ) నవంబర్ 4 : ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటి కొండ రాజయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ క్రాస్ రోడ్ లో ఆర్ ఎం. హెచ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాటికొండ క్రాంతి రాజ్ సిందూరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య మల్టీ స్పెషాలిటీ క్లినిక్ ను స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ తాటికొండ రాజయ్య ప్రారంభి%శీ%చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథపల్లి మండల ప్రజలకు, పిల్లలకు అత్యాధునిక వైద్య సేవలు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఆసుపత్రిని ప్రారంభిం చడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ ఆసుపత్రిలో పిల్లలకు, పెద్దలకు అన్నిరకాల వైద్య సేవలు,అన్ని రకాల ల్యాబ్ పరీక్షలు అందించడం జరుగు తుంది అని అన్నారు. అదేవిదంగా అత్యవసర వైద్యం అవసరమైన వారికీ సైతం వైద్యం అందుబాటు లో ఉండే విదంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఆన్లైన్ ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్ల చేత ఆధునిక వైద్యం అందించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫాతిమా మేరీ, డాక్టర్ విరాజ్- శీతల్, జనగామ జిల్లా జడ్పిటిసిల పోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు పోకల శివకుమార్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రోళ్ల కుమార్ గౌడ్, జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, నియోజకవర్గ మహిళా ఇన్చార్జ్ మడ్లపల్లి సునీత,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వారాల రమేష్ యాదవ్, జిల్లా రైతుబంధు సమితి సభ్యురాలు దోనికెలా రమాదేవి, బిఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు తిప్పారపు మమత, మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, ఆసుపత్రి ఇంచార్జి తిప్పారపు బాబురావు రమ్య, నాయకులు నామాల బుచ్చయ్య, బొంగు అయిలయ్య, దుబ్బాక హరీష్,శాగ సురేష్, ముసిపట్ల అశోక్, సర్పంచు లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల కుల వృత్తి అభివృద్ధి కోసం సీఎం దృష్టికి తీసుకు వెళ్తా..

మాజీ ఎమ్మెల్సీ నారదాసు



జ్యోతి నగర్. నవంబర్4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గాండ్ల కుల వృత్తిని వృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి వివరిస్తానని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు అన్నారు, శనివారం సాయంత్రం ఎన్ టి పి సి సమీపంలోని ప్రగతి నగర్ కాలనీలో రామగుండం నియోజకవర్గం గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు, యాంత్రిక విధానంలో గానుగలు మూతపడడంతో స్వచ్ఛమైన మంచి నూనె అందుబాటులో ఉండటం లేదని అన్నారు, నూనె ఉత్పత్తి చేసే గాండ్ల కులస్తుల కులవృత్తిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ కు వివరించి ప్రతి గాండ్ల కులస్తులు మళ్లీ నూనె మిల్లులు ఏర్పాటు చేసుకునే విధంగా సహకరిస్తామని అన్నారు, కెసిఆర్ ను మూడోసారి కూడా గెలిపించి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు, ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గాండ్ల తెలికుల, దేవ తేలి కుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెక్కల నగేష్ గాండ్ల కుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రమేష్, లెక్కల శేఖరయ్య, శివ,నర్మిటి శేఖరయ్య పాల్గొనగా అనంతరం నారదాసు లక్ష్మణరావు ఘనంగా సన్మానించారు

## బిఆర్ఎస్ కు కవ్వ లక్ష్మారెడ్డి చేసింది ఏమీ లేదు

బుర్ర శ్రీనివాస్ గౌడ్



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 04(అక్షరం న్యూస్)కవ్వ లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీలో ఏనాడు పనిచేసిన దాఖలాలు లేవు జేఏసీ చైర్మన్ గా చలామణి అయి ఉన్నత పదవులు అనుభవించి తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే విధంగా ప్రవర్తించడం మానుకోవాలి రైతు రుణ విమోచన సమితి డైరెక్టర్ పాపిరెడ్డి ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా పదవులు అనుభవించ హుస్నాబాద్ వచ్చి మరి బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడడానికి వస్తున్నారా వ్యతిరేకంగా మాట్లాడానికి వస్తున్నారా స్పష్టం చేయాలని బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే కవ్వ లక్ష్మారెడ్డి అంటే ముఖ్యమంత్రి కేసీఆర్ కు అత్యంత దగ్గర వ్యక్తిగా ఎక్కడున్నా లక్ష్మారెడ్డి అని పలకరించే స్థాయిలో ఉన్న లక్ష్మారెడ్డి మరి కెసిఆర్ ప్రభుత్వంలో పదవులు అనుభవించి ఇవాళ హుస్నాబాద్ కి వచ్చి బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా మాట్లాడడానికి వ్యతిరేకంగా మాట్లాడడానికా స్పష్టం చేయకపోతే కచ్చితంగా మిమ్మల్ని అడ్డుకొని తీరుతాం పాపి రెడ్డి మీరు కూడా ఉన్నత విద్యా మండలి చైర్మన్గా చేసి ఇయ్యాల బిఆర్ఎస్ పార్టీ మీద బురద చల్లడానికి మీరు చేస్తున్న ప్రయత్నాన్ని మేము వ్యతిరేకించడానికి బుర్ర శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిమ్మల్ని అడ్డుకోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్న ఈ కార్యక్రమంలో పోతారం ఎంపీటీసీ హుస్నాబాద్ మండల ఫోరం అధ్యక్షులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ గౌడ సంఘం స్టేట్ జేఏసీ మహిళ నాయకురాలు పూదరి రాజేశ్వరి బిఆర్ఎస్ నాయకురాలు బొమ్మగాని అనురాధ పాల్గొన్నారు.

# బాన్సువాడలో పోచారం శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖాలు



మద్నూర్ / నవంబర్ 04(అక్షరం న్యూస్ - కామారెడ్డి ) కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజక వర్గం బి.ఆర్. ఎస్. పార్టీ అభ్యర్థిగా పోచారం శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖాలు చేశారు. శనివారం రోజున పోచారం శ్రీనివాస్ రెడ్డి నామినేషన్ దాఖాలు చేస్తున్న సందర్బంగా నియోజక వర్గం నుండి అన్ని వర్గాల వారు నామినేషన్ ర్యాలీలో మద్దతుగా పాల్గొనడం జరిగింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి కుటుంబ సభ్యుల యొక్క ఆశీర్వాదలు తీస్కొని దేవాలయం లో ప్రత్యక పూజలు నిర్వహించి తనకు కలిసి వచ్చే అంబసేటర్ (ఏ. టి. జె. 7007) నంబర్ కారు లో వెళ్లి నామినేషన్లు దాఖాలు చేసే కార్యాలయానికి భారీ మద్దతు దారులతో వెళ్లారు. నామినేషన్ రిటర్నింగ్ అధికారి బుజంగ్ రావు ( ఆర్డీఓ ) నామినేషన్ సమర్పించడం జరిగింది. పోచారం శ్రీనివాస్ రెడ్డి పత్రిక మిత్రుకులతో మాట్లాడుతూ బాన్సువాడ నియోజక వర్గం అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదంతో మరో సారి ఎన్నికలో విజయం సాధించడం జరుగుతుందని తెలిపారు. నా యొక్క రాజకీయ జీవితంలో నేను బాన్సువాడ అభివృద్ధి, నియోజక వర్గం ప్రజల యొక్క అభ్యున్నతి కొరకు పాటుపడటం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి కేసీర్ సహాకారం తో వేల కోట్ల రూపాయలు మంజూరు చేసి బాన్సువాడ పట్టణ అభివృద్ధి తో పాటు నియోజక వర్గంలోని అన్ని మండలాల గ్రామాలకు మహర్దాషలు ఏర్పడే విధంగా కృషి చేయడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ కు మున్సిపాలిటీ గా తొర్చిదిడటం తో పాటు ప్రజలకు అన్ని రకాలుగా సౌకర్యాలు , సదుపాయాలు కల్పించి ప్రజలకు సేవాలు అందించడం జరిగిందని తెలిపారు. బాన్సువాడ కేంద్రంలో విద్యా హాబ్ గా మారే విధంగా నర్సింగ్ కాలేజు, అగ్రికల్చర్ కాలేజు, డిగ్రీ కళాశాల (ఉర్దూ ) మీడియం, ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం కలుగే విధంగా వైద్యుల ద్వారా వైద్య సేవాల యొక్క సౌకర్యాలు , మాత శిశు ఆసుపత్రి ద్వారా చిన్న పిల్లలకు మెరుగైన వైద్య సేవాలు, పేద వారికీ గూడు ఉండాలని 11,000 (పద కొండూ) వేల డబుల్ బెడఉరూం ఇండ్లు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ గ్రామాన రోడ్ల వ్యవస్థ , మురికి కాలువల వ్యవస్థ , రైతులకు మేలు కాలుగే విధంగా సహాకారం అందించడం జరిగిందని తెలిపారు. రాబోయే ఎన్నికలో అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో గెలిచి బాన్సువాడ నియోజక వర్గంలో ప్రజల సంక్షేమం కొరకు పాటు పడటం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 30వ తేదీన కారు గుర్తుకు ఓటు వేసి మరో సారి ఆశీర్వాదం అందించాలని కోరారు. బాన్సువాడ నియోజక వర్గం నుండి పోచారం శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీ తో గెలుపుందుతారని విశ్లేషకులు , ఓటర్లు వ్యక్త పర్చడం జరుగుతుంది. ఎన్నికల నామినేషన్ ర్యాలీలో బాన్సువాడ నియోజక వర్గం ప్రజా ప్రతినిధులు , అన్ని వర్గాల కుల సంఘాలు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారాస ప్రభుత్వంలోనే దివ్యాంగులకు భరోసా

మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:-ధర్మపురి భారాస పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపుకై ప్రచారంలో భాగంగా ఎండపెల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నాగేందర్ అనే దివ్యాంగుడిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్బంగా పత్తిపాక వెంకటేష్ భారాస ప్రభుత్వం హయాంలోనే దివ్యాంగుల సంక్షేమానికి ఆసరా మరియు అనేక పథకాలతో ఆర్థికంగా చేయుతనందిస్తూ, మనవత దృక్పథంతో లోపాలను రూపుమాపెందుకు స్కూటీలు, ట్రై సైకిల్, వినికిడి, కృతిమ పరికరాలు, విద్యార్థులకు ల్యాప్ టాప్ లను అందిస్తూ భరోసా కల్పిస్తుందని, మళ్లీ భారాస ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆసరా పథకం ద్వారా రూ.6000 పెంచుతూ మ్యానిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మహ్మద్ రియాజ్, భారాస పార్టీ ఎస్.సి సెల్ కన్వీనర్ చొప్పదండి బుచ్చిలింగం, భారాస పార్టీ సీనియర్ నాయకులు పడిదం వెంకటేష్, గాదెం బాస్కర్, గౌరి చిరంజీవి, యువ నాయకులు దుర్గం క్రిష్ణ, బత్తిని భరత్, ఆరెల్లి బాబారాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ ఝాన్సీ రెడ్డి



జనగామ/పాలకుర్తి/ నవంబర్ 04/ అక్షరం న్యూస్/ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్వి రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని, కార్యకర్తలు సైనికుల పనిచేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.మండలంలోని ముత్తారం గ్రామ శివారు గుట్ట కింది తండాకు చెందిన వార్డు సభ్యులు భూక్య మల్లేష్, నాయకులు కునుసోత్ జలంధర్ ఆధ్వర్యంలో 100 మంది , దర్దేపల్లి గ్రామానికి చెందిన 30 మంది గ్రామ పార్టీ అధ్యక్షుడు భూమండ్ల దండయ్య, మాజీ సర్పంచ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో శనివారం బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలను ఝాన్సీ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు.నెల రోజులు కార్యకర్తలు యశస్విని రెడ్డి గెలుపు కోసం సైనికుల పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ లో భారీగా యువకుల చేరిక గులాబీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి...

వరంగల్ జిల్లా / మున్సిపాలిటీ 17వ డివిజన్ / అక్షరం న్యూస్ :పరకాల నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయి. తాజాగా 17 వ డీవిజన్ పరిధిలోని బొల్లికుంట గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిజెపి పార్టీల నుండి పలువురు యువనాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి గెలుపునకు కృషి చేస్తామని వారు వెల్లడించారు. రాష్ట్రంలో కూడా బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత,బిజెపి మత రాజకీయాలు నచ్చకనే ఆ పార్టీని వీడుతున్నట్లు వారు తెలిపారు.బి.ఆర్.ఎస్.పార్టీపై నమ్మకంతో పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని సూచించారు.పార్టీలో చేరిన వారిలో..పసునూరి కుమారస్వామి, ఎల్లయ్య, రాజు,దయాకర్,పుచ్చ రాజు,గజవెల్లి ధనుంజయ,సిఎచ్బిట్టు,ఎస్ నవీన్,ఎస్ అవీఫ్ ,పి అరుణ్,పి బాబు,నవనీత్,జి వరప్రసాద్,పి ఏలీయా,పి ఇమ్మానియల్,పుచ్చ బాబు,బొజ్జమ్ సదానందం,గట్టికొప్పుల గంగులు బొజ్జమ్ సంజీవ కుమార్,చవ్వా కుమారస్వామి లతో పాటు పలువురు చేరారు.కార్పొరేటర్ గద్దె బాబు,సోసైటీ వైస్ చైర్మన్ సోల్తి భూమాత,బారాస నాయకులు కత్తెరపల్లి దామోదర్, బెంబిరి బాబురావు,పసునూరి భాస్కర్,సోల్తి నరేందర్,రాము తదితరులు పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ గ్రామపంచాయతీలో మెడికల్ క్యాంప్ ఏర్పాటు...



మహబూబాబాద్/కేసముద్రం /నవంబర్ 4/అక్షరం న్యూస్:- కేసముద్రం మండలం సబ్ స్టేషన్ గ్రామపంచాయతీలో శనివారం నాడు యాక్షన్ యాడ్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సుమారు వందమందికి పైగా టెస్ట్ లను నిర్వహించి మందులను అందజేశారు.సబ్ స్టేషన్ తండాలో మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేసిన యాక్షన్ యాడ్ ఆర్గనైజేషన్ సభ్యులకు ఈ సందర్భంగా ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్,ఏఎన్ఎం రజిత,కోమలత,ఆశావర్కర్ శిరీష, మహబూబాబాద్ జిల్లా కమ్యూనిటీ ట్రైనర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు...

## స్నేహమేరా జీవితం..పదవి విరమణ వీడ్కోలు



జ్యోతి నగర్ నవంబర్ 4 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్నేహమేరా జీవితానికి వెలుగునిచ్చే వెన్నెల అనే విధంగా తోటి మిత్రులు స్నేహితుడు పదవి విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ లో కండక్టర్ గా సుదీర్ఘ సేవలందించి ఇటీవల పదవి విరమణ పొందిన బలరాం ప్రసాద్ కు శనివారం ఎన్టిపిసి రామగుండం అన్నపూర్ణ కాలనీలోని ఆయన నివాసంలో స్నేహితులు ఘనంగా సన్మానించారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో శేష జీవితం గడపాలని అన్నారు కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు జక్కం సత్యనారాయణ రామ శంకర్ పి. సత్యనారాయణ ఎం. కుమార్ స్వామి కోడెం రఘు అరిగేల విద్యాసాగర్ యాదవ్ తోపాటు మిత్ర బృందం పాల్గొన్నారు

# ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తి

- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- కేసీఆర్ తెలంగాణ అని రంగాలలో అభివృద్ధి చేశారు. ఎంపీ నామ......



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 4 అక్షరం న్యూస్ ఖమ్మం నగర ప్రజలు వేలదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలి అని అన్నారు.

ఈ సభ నా నియోజకవర్గంతో పాటు ఇతర అభ్యర్థులకు కూడా ఉపయోగపడుతుంది అని తెలిపారు.

ప్రజా ఆశీర్వాద సభలు ఎలా విజయవంతం అవుతున్నాయో మీకు తెలుసు. ఈ సభ కూడా విజయవంతం అవుతుంది. అందుకే ఈ స్థలం ఎన్నుకున్నాం, ప్రజలు ఆశించిన స్థాయి కంటే ఎక్కువ మంది వస్తారనే అంచనాతో ఉన్నాం. ఇక్కడ వాకర్స్ కోసం ఒక సభా స్టేజ్ నీ ఏర్పాటు చేశాం, సీఎం కెసిఆర్ భద్రతా దృష్ట్యా చిన్న వేదికను తొలగించాం, తిరిగి ఆ స్టేజ్ ని యధా ప్రకారం నిర్మిస్తాంఅని పేర్కొన్నారు. దాని కోసం లక్ష రూపాయలు డిపాజిట్ ను కళాశాల అకౌంట్ లో కూడా చేశాం. అది తెలియని కొందరు పిచ్చి వాళ్ళు నోటికి ఏదోస్తే అదే మాట్లాడుతున్నారు. కొంతమంది నన్ను సైకో అంటున్నారు, ఖమ్మం చుట్టూ పక్కల చాలా మంది పిచ్చి వారు, సైకో లుతిరుగుతున్నారు అని అన్నారు. ఎన్నికల తర్వాత ఆ పిచ్చి వాళ్ళ కోసం ప్రత్యేకంగా ఒక పిచ్చి వాళ్లందరికి ఆసుపత్రి నిర్మిస్తాం. అందులో వాళ్లకు ఆధునిక వైద్యం ఇప్పిస్తాం అని వారు తెలిపారు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశమే నాశనం అయ్యింది, ఇందులో మొదటగా కూల్చింది బాబ్రీ మసీదు. మేమేమైనా గుడిని కానీ, చర్చిని కానీ, మస్జీద్ లను కానీ కూల్చామా, లేదా తిరిగి మేము ఆ స్టేజ్ నిర్మించమని చెప్పామా.. ఎందుకు పనికిరాని మాటలు ఊక దంపుడు మాటలు.

ఖమ్మంలో ఇసుక, మట్టి మాఫియా చేస్తున్నాం అంటున్నారు. ఖమ్మంలో అస్సలు ఇసుక ఎక్కడ ఉంది. గోదావరి, గంగ కృష్ణా నదులు ఉన్నాయా,ఉన్నది మున్నేరు అది కూడా రాళ్లతో ఉంది. రెండు గంటలకే ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు హాజరు కావాలి, 4 గంటల వరకు సభ ముగుస్తుంది అని తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ

బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాటు చేస్తున్నాంఅని అన్నారు.

సీఎం కెసిఆర్ తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించాం ఘనత కెసిఆర్ దేఅని తెలిపారు.

ఖమ్మం ఎంతలా అభివృద్ధి చెందిందో రాష్ట్రం మొత్తం అధే విధంగా అభివృద్ధి చెందిందిఅని అన్నారు. సీఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున ప్రజలు వస్తారు అని అన్నారు ఎన్నికలు వచ్చాయి అంటే కాంగ్రెస్ వాళ్ళు ఊపుకుంటూ వస్తారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా తెలంగాణ ప్రజల గురించి ఆలోచించలేదు. వాళ్ళ పదవులు, అధికారం కోసం తప్పా,కాంగ్రెస్ మంచిగా ఉండి ఉంటే దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీ వచ్చేది కాదు అని అన్నారు. దేశంలో కేవలం తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే అభివృద్ధి జరిగిందిఅని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పోటీ చేసే బీఆర్ఎస్ అందరినీ ప్రజలు గెలిపించాలి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ నీరజ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఆర్ జె సి కృష్ణ, దోకుపర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు..

**పాలకుర్తిలో గెలిచేది కాంగ్రెస్సే.... -కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీరెడ్డి**



మహబూబాబాద్/ పెదవ%శీ%గర/ నవంబర్04/ అక్షరం న్యూస్/.

పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం అవుతాపురం గ్రామంలో తోటకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన కుమ్మరి సంఘం, గౌడ సంఘం, యాదవుల సంఘం, మైనార్టీ సంఘం, రజాకా సంఘం నుండి సుమారు 150 కుటుంబాలు బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ హామీ కార్డులను ప్రజలకు తీసుకెళ్లి అమలు చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసనిసురేష్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల కుమారస్వామి, పిఎస్ సి ఎస్ మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు కమ్మగాని ఐలయ్య, ఉపాధ్యక్షులు కొండయ్య, మాజీ సర్పంచ్ గద్దల వెంకట నరసింహ, బెల్లంకొండ,వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి బిక్షం రామచంద్రం సంపత్ రెడ్డి పెద్దల పద్మ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మరబోయిన రేణుక ఉపాధ్యక్షు రాలు గద్దల పద్మ కాంగ్రెస్ నాయకులు సోమాచారి, స్వామి,కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## ఐదేళ్ల భవిష్యత్తుకి 23రోజులు కష్టపడండి..పొంగులేటి, తుమ్మల..

**- ఎన్ని పనులున్నా ఓపికచేసుకుని ఎన్నికలపై దృష్టిపెట్టండి.**

ఖమ్మం జిల్లా/ఖమ్మం రూరల్/ నవంబర్ 4 అక్షరం న్యూస్ :/ నేలకొండపల్లి,లోని సీతారామ ఫంక్షన్ హాల్ లో కూసుమంచి మండలంలో బివి రెడ్డి ఫంక్షన్ హాల్ లో శనివారం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సభ్యుల అవగాహన సమావేశం జరిగింది. వేర్వేరు సమయంలో జరిగిన ఈ సమావేశాలకు తుమ్మల పొంగులేటి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూనేలకొండపల్లి, కూసుమంచి ఎన్నికల కురుక్షేత్రానికి ఇంకా తక్కువ రోజులే మిగిలి ఉన్నాయిఅని అన్నారు. ఎన్ని పనులున్నా ఓపిక చేసుకుని ఎన్నికలపై దృష్టి పెట్టండిఅని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం కృషి చేయాలని తెలిపారు. తద్వారా ఐదేళ్ల భవిష్యత్తు ఉంటుందని మేము హామీ ఇస్తున్నాంఅని తెలిపారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో యావత్ తెలంగాణ రాష్ట్రం తీవ్రంగా వెనుకబాటుకు గురైందని విమర్శించారు. రెండు సార్లు మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఈసారి కూడా ప్రజలను మోసగించేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ప్రధానంగా ఈసారి జరగబోయే ఎన్నికల్లో డబ్బు ఎరగా చూపి ప్రజలను మభ్యపెట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. వీటన్నింటిని తిప్పికొట్టాలంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అమలుచేయబోయే ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. దాంతో పాటు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కల్పించిన సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనిఅన్నారు. లబ్ధి పొందిన వారి వివరాలను సేకరించి ప్రజలకు ఉదాహరణగా చూపాలని సూచించారు. కొత్తపాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, మానుకొండ రాధాకిషోర్ తో పాటు ఆయా మండలాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతనంగా నియమించిన బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం.....



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్/ నవంబర్ 4 అక్షరం న్యూస్:/ ఉద్యమకారుల ఫోరం స్టీరింగ్ కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు ఆధ్వర్యంలో తెలంగాణలో సామాజిక న్యాయం కోసం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాపర్తి నగర్ బి.సి కాలనీ, వివేకానంద కాలనీలలో గడప గడపకు ప్రచారాన్ని మరియు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కరపత్రాన్ని అందరికీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల జీవితాలు మెరుగుపడాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావాలని అన్నారు. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ కాబట్టి హస్తం గుర్తు పైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలు మారుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ బచ్చాల పద్మాచారి, ఉద్యమకారులు, షేక్ మస్తాన్, బట్టు రాజేందర్, దాసరి శ్రీనివాస్, సాయి, ప్రణయ్, కామ ప్రభకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు ప్రజలకే నా జీవితం అంకితం..కందాల

- నా 25 ఏళ్ల రాజకీయ జీవితచరిత్రలో కందాల వంటి మంచి మనసున్న నాయకుని చూడలేదు.... ఎంపీ నామ
- మా ఎమ్మెల్యే కందాలని చెప్పుకునేందుకు పాలేరు గర్వపడుతుంది... ఎమ్మెల్సీ తాతా మధు.....



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 4 అక్షరం న్యూస్ :/

సాయి గణేష్ నగర్ నందు ఎంపీ నామా నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తో విలేకరుల సమావేశంలో కందాల మాట్లాడుతూ పాలేరు ప్రజలకే నా జీవితం అంకితమనిఅన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా, ఎన్ని జగన్నాటకాలు ఆడిన నా ప్రజల నుండి నన్ను విడదీయలేరు అని అన్నారు. నమ్ముకున్న వారి కోసం శ్రమించడం నా నైజం అని పేర్కొన్నారు. నమ్మిన వాళ్లను వదిలి రాజకీయ అవసరాలకు వెళ్లడం ప్రత్యర్థుల నైజం అని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అజాతశత్రువు కందాల ఉపేందర్ రెడ్డిఅని అన్నారు. నా 25 ఏళ్ల రాజకీయ జీవిత చరిత్రలో కందాల వంటి మంచి మనసున్న నాయకుడిని చూడలేదు అని అన్నారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ మా ఎమ్మెల్యే కందాల అని చెప్పుకునేందుకు పాలేరు గర్వపడుతుందని అన్నారు. మట్టిని పట్టుకుంటే ఇక్కడ బిడ్డలు కాలేరని ఆనాడే కందాల చెప్పారని తెలిపారు. నమ్మకద్రోహులు ఒకవైపు నమ్ముకున్న వారి కి తన జీవితం అంకితం చేసిన ఒకవైపు ఉన్నాడని తెలిపారు. వలసవాదుల అవకాశ రాజకీయ నాయకులకు పాలేరు ప్రజల చేతిలో కొనడం తప్పదు అని పేర్కొన్నారు. రూరల్ జడ్పిటిసి వరప్రసాద్, వేముల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కు భారీ షాక్..

**..బిఆర్ఎస్, పార్టీ మండల ఉపాధ్యక్షులు తో పాటు ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు మరికొన్ని కుటుంబాలు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్లో చేరిక.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / నవంబర్ 4 అక్షరం న్యూస్ :/

పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాలేరు నియోజవవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ లమీద షాక్ లు ఇస్తూ వస్తున్నారు. తాజాగా ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసిన మండల ఉపాధ్యక్షులు వెంపటి రవి, ఎస్సీ సెల్ రూరల్ మండల ఉపాధ్యక్షులు వడ్లకుండ భుజంగరావుతో పాటు వరంగల్ క్రాస్ రోడ్, ఏదులాపురం గ్రామాలకు చెందిన ఆ పార్టీ నాయకులు మెట్టి వీరయ్య, పొన్నం రాము, మాతంగి వినోద్, కొక్కురాజు, వెంపటి వీరయ్య, వెంపటి నర్సింహారావు, గంధం నాగేశ్వరరావు, వేర్పుల వీరయ్య, ఏపూరి ఉపేందర్, గుండెపూడి భాస్కర్, నూనె ఉమేష్, జూశెట్టి విజయలక్ష్మి, అప్పారావుతో పాటు సుమారు 150 కుటుంబాలు శనివారం కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఏదులాపురం గ్రామశాఖ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నాయకులు రాయల నాగేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకేరోజు రెండు కండువాలు....ఖమ్మంలో విచిత్రమైన రాజకీయానికి తెర..





ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ నవంబర్ 4 / అక్షరం న్యూస్ :/ తుమ్మల నాగేశ్వరరావు ప్రధాన అనుచరుడు ముదిగొండ సహకార సంఘం అధ్యక్షులు తుపాకులు ఎలిగొండ స్వామి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. సాయంత్రం తుమ్మల నాగేశ్వర రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకేరోజు రెండు కండువాలతో ఖమ్మం జిల్లాలో విచిత్రమైన రాజకీయానికి తెర లేపారు.

## పాలేరు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీనివాసరెడ్డి నామినేషన్

**పొంగులేటి తరఫున పత్రాలు దాఖలు చేసిన సోదరుడు ప్రసాద్ రెడ్డి...**



ఖమ్మం జిల్లా / ఖమ్మం రూరల్ / నవంబర్ 4 అక్షరం న్యూస్ :/

పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరఫున ఆయన సోదరుడు పొ%శీ%గులేటి ప్రసాద్ రెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల రిటర్ని%శీ%గ్ అధికారి రాజేశ్వరికి ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో నామినేషన్ ప్రతులు అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, జిల్లా నాయకులు బైరు హరినాథబాబు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడిత్యా పెట్రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు చేశాక, విలేకరులతో పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడారు. పాలేరు ప్రజలు శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకోబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు.

## మణికొండ లో ఉపందుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ ప్రచారం : గండిపేట బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 04/ అక్షరం న్యూస్ : గండిపేట మండల పరిధిలోని మణికొండ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని గండిపేట బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ బషీర్ అన్నారు. 4వ రోజు మణికొండ మున్సిపాలిటీ గోల్డెన్ టెంపుల్, విజేత సూపర్ మార్కెట్ తదితర ప్రాంతాల్లో వినూత్నంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణాల నిర్వహకుతో పాటు ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్కు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందింది అన్నారు. దేశం లో ఏక్కడ లేని విదంగా సంక్షేమ పథకలు అమలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుంది అన్నారు. రాజేంద్రనగర్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, భారీ మెజారిటీ తో గెలవబోతున్నరున్నారు. కార్యకర్తలు నాయకులు అందరం బీఆర్ఎస్ వెంటే ఉన్నామని తప్పకుండా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంభగల ధనరాజ్ దిలీప్, తదితరులున్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు : కాంగ్రెస్ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 04/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని మాజీ సర్పంచ్ మన్నె గండయ్య అన్నారు. శనివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధి లోని ఖానాపూర్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాల్లో ప్రజలకు 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. ఒక్క దళిత బంధు కూడా ఇప్పించలేని ఎమ్మెల్యే ఓట్లు ఎలా అడుగుతారని నిలదీశారు.

ప్రజలు ఈ ఎన్నికల్లో ఆయనకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అధికార దాహంతో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ విర్రవీగిపోతున్నారన్నారు. ప్రజలు ఒక్కసారి తిరస్కరించి గద్దె దించినే మాములు స్థితికి వస్తారన్నారు. ఖానాపూర్ గ్రామానికి ఎమ్మెల్యే, ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. ఏదైనా అభివృద్ధి జరుగుతుంది అంటే అది కేవలం కౌన్సిలర్ కోటా కింద వచ్చిన నిధులతో జరుగుతున్నవేనన్నారు. ఇప్పుడు ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ కొత్త నాటకానికి తెరలేపారన్నారు. మరోసారి గెలిపిస్తే అన్ని చేస్తామని చెప్పి మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారన్నారు. ప్రజలు అంతా కలిసి తరిమికొట్టాలన్నారు. ఈ అబద్ధపు హామీలను, వాగ్ధానాలను ఆచరణకు నోచుకోని బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మి మోసోపోవద్దు న్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు

ఈ కార్యక్రమంలో ఎం.నరేంధర్, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆర్.స్వామిధానీ, సి.యాదయ్య, సత్యనారాయణ, సి.గణేష్, ఎ. శ్రీకంతి గౌడ్, పి. ఉపేందర్, ఎం.మహేష్, ఆన్సర్ బీ.నాగరాజ్, పి. శంకర్, ఎస్.మల్లేష్, ఎస్. శ్రీధర్, టి.రవి, కె.శ్రీనివాస్, రామక్రిష్ణ రెడ్డి, ఎం.భిక్షపతి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ లో బీఆర్ ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 04/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీఆర్ ఎస్ పార్టీకి విశేష స్పందన లభిస్తుందని మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మణికొండ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 5వ వార్డు అయిన గోల్డెన్ టెంపుల్ నుంచి ప్రారంభమై, లాలమ్మ గార్డెన్ ఫ్రెండ్స్ కాలనీ, సాయిరాం మీదుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాష్‌గౌడ్ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి పనులకు ప్రజల మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ గెలుపు ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి తలారి మల్లేష్, కౌన్సిలర్లు శైలజ, కావ్య శ్రీరాములు, మైనారిటీ అధ్యక్షులు బషీర్, రాజేంద్రనగర్ బీ ఆర్ ఎస్వి ఇంచార్జి శ్రావణ్, తెలంగాణ ట్రేడ్ యూనియన్ సెల్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మి శ్రీ , శ్రీకాంత్, కుమార్, రాజేంద్రప్రసాద్, విజయ లక్ష్మి, శివగాంగ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధర్మాజిపేట లో ప్రతి ఒక్కరి మనసులో బిజెపి మాటనే...

**మళ్లీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావే...**



**దుబ్బాక/సిద్ధిపేట్, నవంబర్ 04, (అక్షరం న్యూస్ )**

అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ధర్మాజీపేట్ 6,7,8,9, వార్డులోని దుబ్బాక అసెంబ్లీ బిజెపి పార్టీ అభ్యర్థి రఘునందన్ రావు ఆదేశాల మేరకు అసెంబ్లీ కన్వీనర్ అంబటి బాలేశ్ గౌడ్ అధ్వర్యంలో ఇంటింటి ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్ రావు ను గెలిపించుకుందామని అన్నారు.గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమి చేయలేదు రఘునందన్ రావు ఈ రెండున్నర సంవత్సరాలలో అభివృద్ధి వైపు దూసుకు వెళుతుంది ఎన్ని సంవత్సరాల నుండి రాని డబుల్ బెడ్ రూమ్ లు దుబ్బాక బస్టాండు వంద పడకల ఆసుపత్రి 70.మంది సిబ్బంది భు%శీ%పల్లి అక్బర్పేట్ మండల ఏర్పాటుకు గ్రామాలకు రోడ్లు డ్రైవింగ్ లైసెన్స్ లు యువతి యువతి యువకులకుఉపాధి కల్పన ఇటువంటి కార్యక్రమాలకు ఎంతో కృషి చేశాడు.ప్రశ్నించే గొంతుకై మరెన్నో కార్యక్రమాలు చేశాడు మరొక్కసారి పువ్వు గుర్తుకు ఓటేసి రఘునందన్ రావు శాసనసభకు పంపిస్తామని ప్రజలు నోట వస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి మచ్చ శీను లోకని రాజేందర్ తిరుమల రెడ్డి ఎల్లారెడ్డి రవి బాలకిషన్ కనకరాజు గట్టు ప్రసాద్ వెంకట్ రెడ్డి జ్యోతిరాజు బూతు అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# గోదావరి జలాలతో మండలం సస్యశ్యామలం





- **నాడు 50వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు**
- **నేడు మూడు లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు**
- **ఎలక్షన్ టూరిస్టులు వస్తారు, పోతారు.. వారి మాయమాటలు నమ్మకండి**
- **ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబడ్డ నియోజకవర్గాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి**
- **బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్**

చిగురుమామిడి,నవంబర్ 04(అక్షరం న్యూస్)

గోదావరి జలాలతో చిగురుమామిడి మండలం సస్యశ్యామలం చేశామని, గోదావరి జలాల కన్నా ముందు 50 వేల క్వింటాళ్ల ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తే,నేడు గోదావరి జలాలు మండలానికి వచ్చాక మూడు లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మండల రైతన్న ముఖంలో ఆనందం కనిపిస్తుందని ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం చిగురుమామిడి మండలంలోని నవాబుపేట, గాగిరెడ్డిపల్లి అలాగే అనుబంధ గ్రామాలు బొల్లోనిపల్లె, బరిగెలపల్లె, గునుకుల పల్లె, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లె, సీతారాంపూర్ గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణను దేశంలో నెం.1స్థానంలో నిలబెట్టిన కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టాలని మూడవసారి ఘన విజయాన్ని అందించాలని, హుస్నాబాద్ నియోజ కవర్గాన్ని వేలకోట్లతో అభివృద్ధి చేసి ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తులు, గ్రామ, గ్రామానికి అంతర్గత రోడ్లు, మురికి కాలువలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్లు, గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశారని, హుస్నాబాద్ మున్సిపాలిటీని గణనీయంగా అభివృద్ధి చేశారని, సతీష్ కుమార్ అంటే అభివృద్ధికి చిరునామాగా నిలిచారని మంచి పనులు చేసే సతీష్ కుమార్ ను మూడోసారి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించలని, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ప్రతి గ్రామంలో ప్రజలు, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. అభివృద్ధి చేసి చూపించిన మీ వెంటే మేమంతా అంటూ ప్రజలు సతీష్ కుమార్ వెంట కదులుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్తవినీత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత, పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు తిరుపతి, వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెర మంజుల, మాజీ ఎంపీపీ అకవరం భవాని, సర్పంచులు సుద్దాల ప్రవీణ్, సన్నీల వెంకటేశం, బోయిని శ్రీనివాస్, బెజ్జంకి లక్ష్మణ్, ఉప సర్పంచ్ లు, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, తోట సతీష్, రైతు బంధు సమితి సభ్యులు చింతపూల అంజయ్య, మాజి మార్కెట్ కమిటీ డైరెక్టర్ సర్వర్ పాషా, అందే పోచయ్య, మాజీ ఎంపిటిసి ఆకుల మొగిలి,పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లి వేణు, సంపత్ రెడ్డి, ఎస్.కె. సిరాజ్ పాషా, వార్డు సభ్యులు విష్ణుమాచారి, ఆకుల శ్రీనివాస్, సుదగోని శ్రీనివాస్, సభ్యులు పార్టీ నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, కంది రాజశేఖర్ రెడ్డి, మారెళ్ళ చంద్రయ్య, అందే పరశురాములు, కత్తి స్వామి, అంబటి మోహన్, అప్సర్ పాషా, సాదా శ్రీలత రెడ్డి, తూముల మమత పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేకులకుంట ఆలయంలో బిఎస్పీ అభ్యర్థి ప్రత్యేక పూజలు

**దుబ్బాక గడ్డ మీద బిఎస్పీ జెండా ఎగరవేయడమే మా లక్ష్యం**




దుబ్బాక/సిద్ధిపేట,04నవంబర్(అక్షరం న్యూస్)

రేకులకుంట మల్లన్న ఆలయం లో బిఎస్పీ దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి సల్కమ్ మల్లేశం ప్రత్యేక పూజలు చేసి ప్రచార రథలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక గడ్డ మీద బిఎస్పీ జెండా ఎగురావేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా బిఎస్పీ పార్టీ ఉంటుందన్నారు.తెలంగాణ ప్రజలు తీవ్ర దు:ఖంలో ఉన్నారని, దోపిడి పాలకుల నుంచి విముక్తి కల్పించడం కోసం బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందన్నారు. తెలంగాణ పోరాటంలో త్యాగం ఒకరివైతే, భోగాలు మరొకరివి అయ్యాయన్నారు. రాష్ట్రాన్ని ప్రజా తెలంగాణగా మార్చడమే బిఎస్పీ లక్ష్యమని ప్రకటించారు. పార్టీ అధ్యక్షులు అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని మల్లేశం చెప్పారు. ఏనుగు గుర్తు పై ఓటు వేసి తనను అత్యంత మెజార్టీ తో గెలిపించాలన్నారు.

## దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడి గా ముత్తి శశి కుమార్...

**జనరల్ సెక్రెటరీ గా,డప్పు రాంప్రసాద్ నియామకం....**



దుబ్బాక/సిద్ధిపేట, నవంబర్ 04(అక్షరం న్యూస్)

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట 9 వ వార్డు చెందిన మూత్తి శశి కుమార్ గారికి మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రియతమ నేత చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఎస్సీ సెల్ అధ్యక్షులు ఇస్తారిగల్ల మల్లేశం చేతుల మీదుగా నియామక పత్రాన్ని ముత్తి శశికుమర్ కి అందజేయడం జరిగింది...కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారి గల్ల మల్లేశం, దుబ్బాక మున్సిపాలిటీ అధ్యక్షుడు నర్మెట ఏసు రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రటరీ బాస మధు ,ధర్మాజీపేట 9 వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుపాకి స్వామి,8 వార్డు అధ్యక్షులు నస్కంటి నర్సింలు దుబ్బాక మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కర్ణంపల్లి రమేష్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ విజయ్, కళాధర్ రెడ్డి,శివరాజంగౌడ్,బత్తుల నాంపల్లి, తలారి బాబు, గంట అశోక్, ఖాజీపురం బాబు, తాడిచెట్టు కాడి చంద్రయ్య కాస్తి మహేష్ కాజీపురం నాగులు,తదితరులు పాల్గొన్నారు..

## గీతా కార్మికుడి మృతి

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 04

(అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని భీమరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గీత కార్మికుడు శనివారం తన వృత్తి నిమిత్తమున తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో కింద పడిపోయి మృతి మృతి చెందాడు వివరాల్లోకి వెళితే స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు భీమరపల్లి గ్రామానికి చెందిన రంగు రాజమల్లు వయసు 60 సంవత్సరాలు శనివారం ఉదయం అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఒకేసారి వికట జీవిగా కనబడడం తోటి గ్రామంలో విషాద ఛాయాలనుకున్నాయి

## కొత్త ప్రభాకర్ రెడ్డి గెలుపుకై ప్రతి కార్యకర్త పని చేయాలి..

**బి యస్ పార్టీ కి భారీ మెజారిటీ యే లక్ష్యంగా**

**14వ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి..**



దుబ్బాక/సిద్ధిపేట,నవంబర్ 04(అక్షరం న్యూస్)

అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో దుబ్బాక అసెంబ్లీ బి ఆర్ యస్ పార్టీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి కి మద్దతుగా మున్సిపాలిటీ లోని 14వ లో మున్సిపల్ చైర్మన్ గన్నే వనిత భూం రెడ్డి ఆ వార్డు కౌన్సిలర్ ఆస యాదగిరి ల అధ్వర్యంలో ఎన్నికల ప్రచారంనిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బి ఆర్ యస్ పార్టీ కి బారి మెజారిటీ యే లక్ష్యంగా ఈ ఎన్నికల ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి షాదిముబరాఖ్ ఆసరా పించండ్లు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచి నీరు తో పాటు ఇళ్లులేని నిరుపేదలకు రెండు పడకల ఇండ్లు కట్టించి అందించిన సీఎం మన కేసీఆర్ అని అన్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవగాహన కలిపిస్తు ఎన్నికల ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కొత్త ప్రభాకర్ రెడ్డి నీ బారి మెజారిటీతో గెలిపించే విధంగా బి ఆర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ తమవంతు కర్తవ్యంగా భావించి ప్రభాకర్ రెడ్డి ఎన్నికకై ప్రతి కార్యకర్త పని చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## వరంగల్ తూర్పు అభ్యర్థి ప్రదీప్ రావు ఆధ్వర్యంలో బిజెపిలో చేరిన యువత



వరంగల్ జిల్లా/ తూర్పు నియోజకవర్గం / అక్షరం న్యూస్ : వరంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 27వ డివిజన్ గిర్మాజిపేట్ ప్రాంతానికి చెందిన గోడపెల్లి దత్తు ఆధ్వర్యంలో వారి మిత్రబృందం పార్టీలోకి చేరాడం జరిగింది. ఈ సందర్భంగా వారికి బిజెపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు అనంతరం మాట్లాడుతూ యువతకు బిజెపి చేస్తున్న అభివృద్ధిని గ్రహించి వారి వంతు బాధ్యతగా భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీలో చేరిన వారిలో అర్జున్, రినీత్, రిషికేష్, అవినాష్, రోహిత్, మనోజ్, వర్షిత్, కార్తీక్, వెంకటేష్, నగేష్, బాచి, సాయి నితిన్, కార్తీక్, శివ, సమీర్, వరుణ్, శ్రీ కళ్యాణ్, సాయిరాం, పిట్టల నాని, మణిశర్మ, లల్లు, హరీష్, మహేందర్, సాయికుమార్, వంశీ, నిహాల్, సాయి కళ్యాణ్, వినయ్, సిద్ధార్థ, అభి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపించాలని వాకర్స్ ని కోరిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 4 /అక్షరం న్యూస్ : పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ (రెడ్ క్రాస్) నందు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపించాలని వాకర్స్ లను అభ్యర్థించిన ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది సి ఎం కెసిఆర్ ప్రభుత్వమే నని అధికార పార్టీ అభ్యర్థిగా తెల్లం వెంకట్రావు విజయంతో భద్రాచలం నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునేందుకు బీజం పడుతుందని తెలిపారు. అనంతరం వాకర్స్ తో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వివేక్ సమక్షంలో బిఆర్ఎస్,బిజేపీ శ్రేణులు కాంగ్రెస్ లో చేరిక

**కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన వివేక్,ఓదెలు**



**మంచిర్యాలబ్యూరో,నవంబరు4, (అక్షరం న్యూస్):**

జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మంచిర్యాల జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి నివాసంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ నేత,పెద్దపల్లి మాజీ ఎంపీ జి.వివేక్ వెంకటస్వామి,ఆయన కుమారుడు వంశీకృష్ణలు ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.ఆ నేపథ్యంలోనే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఆ సందర్భంగా చెన్నూరు నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలు,గ్రామాలు,పట్టణాలకు చెందిన పలువురు అధికార బీఆర్ఎస్,బీజేపీ పార్టీల యొక్క నాయకులు, కార్యకర్తలు,ఆటో యూనియన్ కమిటీ సభ్యులు,కులసంఘాల బాధ్యులు ఆరోజు భారిసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఆ సందర్భంగా వివేక్ వెంకటస్వామి,నల్లాల ఓదెలు ఆ పార్టీ యొక్క కండువాలను కప్పి వాళ్లను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మందమర్రికి చెందిన బొలిశెట్టి కనుకయ్య,మాజీ సర్పంచి కిష్టరావు,చిర్రకుంట సర్పంచి ఓడ్నాల కొమురయ్య,మాజీ సర్పంచి గోదారి రాజేశ్,మాజీ ఎంపీటీసీలు రాంటెంకి విజయ్య,దుర్గం కుమార్,వార్డు మెంబర్లు ఓడ్నాల రజిత,బూనేని మంజుల,రాంటెంకి తిరుపతి,దుర్గం సమేందర్,రాష్ట్ర నాయకుడు గుడ్ల రమేశ్,అర్జున్,కాసర్ల శ్రీనివాస్,ఎండి.జలీల్,మంద తిరుమల్రెడ్డి,గజె రవి,మహాదేవుని రమేశ్,మందమర్రి టౌన్ బీజేపీ జనరల్ సెక్రటరీ గడ్డం శ్రీనివాస్,బిజేవైఎం ప్రెసిడెంట్ ఓరుగంటి సురేందర్,మేకల తిరుపతి,గద్దె రాములు,మందమర్రి ఆటో యూనియన్ డ్రైవర్స్,ఓనర్స్ బాధ్యులు,తదితరులు ఉన్నారు

# కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

- **కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్**
- **టిపిసిసి ఆర్గనైజింగ్ కార్యదర్శి చల్ల నారాయణరెడ్డి**



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 04/అక్షరం న్యూస్:-

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ నోముల ప్రశాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఆదేశాల మేరకు కొత్తగూడలో ఊపందుకున్న ప్రచారం భాగంగా పెగడపల్లి గ్రామం నుండి, కొమరం భీమ్ కాలనీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి, కొత్తగూడ మండల అభివృద్ధి జరగాలంటే కేవలం సీతక్క వలనే అవుతుందని భావించిన గ్రామస్తులు టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీలో చేరతున్నట్లు చెప్పారు ,సీతక్క నాయకత్వంలో మాత్రమే అభి వృద్ధి సాధ్యమ వుతుందనీ అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని చెప్పారు, కొత్తగూడ లో ఖాళీ అవుతున్న టిఆర్ఎస్ పార్టీ పెగడపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు జన్ను కట్టమలు, కల్తీ సందీప్, దీకొండ సాయికుమార్, రాగి పరిపూర్ణ చారి, వెనక బుజ్జి రాములు, వెనక వెంకటేష్, మండల నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుగంటి సాయి ముళ్ళు,బొల్లు రమేష్, ఇక శ్రీనివాస్, గుమ్మడి ఎర్రయ్య లు చేరారు వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండదండగా నిలుస్తుంది అని కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందని అన్నారు, కొమరం భీం కాలనీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి పసుల గట్టయ్య, రామ టంకి ప్రభాకర్, కన్నబోయిన లింగయ్య ఆధ్వర్యంలో 25 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి, గోగు సాంబశివరావు, వినయ్, మల్లాల సారయ్య, ఎస్ కే యాకుబ్ పాషా, మల్లెల రంజిత్, వల్లపు స్వామి, వల్లపు స్వాతి, మద్దిబోయిన రాజు, చింత పద్మ, మల్లల నరసయ్య, మల్లాల లక్ష్మి, ఆలం సారక్క, ఎస్కే నసీమా, లేదన్నా లక్ష్మి, కొట్టెం కౌసల్య, ఓర్సు నరసింహా, రజిత బుగ్గ, చింత సృజన, గట్టి వెన్నెల, గట్టి భాగ్యమ్మ కాంగ్రెస్ పార్టీలో చేరారు, వీరిని చల్లా నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీ లోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమాలలో లావణ్య వెంకన్న, విజయ రూప్ సింగ్, మండల యూత్ ప్రెసిడెంట్ ప్రశాంత్, కొత్తగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మడి సమ్మయ్య, వజ్జ బాలరాజు, అలెం గణేష్ తదితరులు పాల్గొన్నారు,

# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**సిపిఐ(ఎంల్ )న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బూర్క.వెంకటయ్య**



మహబూబాబాద్ /కొత్తగూడ /నవంబర్ 04/అక్షరం న్యూస్:- నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమం లో అమరులైన అమరవీరుల వారోత్సవాలను గ్రామ గ్రామాన సభలు సమావేశాలు నిర్వహిం చాలని సిపిఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా భూమి బుక్తి దేశ విముక్తి కోసం దున్నేవానికి భూమి దక్కాలని సమసమాజ స్థాపన కోసం పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రాణాలర్పించిన అమరులు చిరస్మరణీయులని వారిత్యాగం వెలకట్టలేనిదని వారి ఆశయ సాధనకై తుది వరకు పోరాడు దామని బుర్కా వెంకటన్న అన్నారు,కొత్తగూడ మండల కేంద్రంలో నీ స్థానిక సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం లో అమరవీరుల సంతాప సభ ను నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా కామ్రేడ్ పాల డుగు కృష్ణ స్మారక స్తూపం పై జెండా ఎగరవేసి ఘనంగా అమ రవీరులకు విప్లవ జోహార్లు అ ర్పించడం జరిగింది,అనంతరం జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకు లు బూర్కా వెంకటయ్య మాట్లాడుతూ పీడిత ప్రజల కోసం పోరాడుతున్న విప్లవ కారులను రాజ్యం ఎన్కౌంటర్ల పేరిట అనేక మందిని హత్య చేసిందని అన్నారు, అనారో గ్యంతో కొంతమంది అమరుల య్యారు అమరత్వం పొందే వరకు ప్రజల కోసం ప్రజా ఉద్య మాల కోసం చివరి వరకు తమ ప్రాణాలను విప్లవోద్యమానికి అంకితమిచ్చిన చంద్ర పుల్లా రెడ్డి, నీలం రామచంద్రయ్య, పొట్ల రామ నరసయ్య, దేవు లపల్లి వెంకటేశ్వరరావు, జం పాల చంద్రశేఖర్, ప్రసాద్, పైలా వాసుదేవరావు, తరిమెల నాగిరెడ్డి,ఎల్లన్న, గణేష్, మురళి, ముష్మి అమరులు సుజాత, ఎదునూరి వెంకన్న, సురేషన్న,మాధవన్న, ఎస్.కె ముక్తార్ పాషా,గొగ్గల లక్ష్మయ్య, దానం రాములు, పిట్టల ఐలయ్య, ఈసం జనార్ధన్, శేషయ్య, పొర్ల బయన్న, ఉల్లెంగుల సాయిలు, అక్రూ, బూర్కా పెద్ద వెంకటన్న, రాసూరు యాకన్న, చిన్నంకోటి లాంటి అమరులు ఎంతోమంది విప్లవద్యమానికి తమ జీవితా లను అంకితమిచ్చారనీ అన్నా రు,వారందరికీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ గంగా రం గూడూరు మండలాల సబ్ డివిజన్ కమిటీ పేరుపేరునా వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పించారు,నేడు రాష్ట్రంలో ఎన్నికల పండుగ మొదలై ప్రజలపై హామీలను గుప్పిస్తూ ఓట్లను దండుకోవడానికి ప్రయ త్నిస్తున్నా 10 ఏళ్లు అధికారం ఇస్తే కెసిఆర్ ప్రభుత్వం ప్రజల ను దోచుకుందనీ ప్రాజెక్టుల పేరుతో కాంట్రాక్టర్ల కమిషన్లతో డబ్బు దండుకునీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమ లు చేయలేకపోయిందనీ అన్నారు,దళితుల మూడెకరా లు ఇంటికో ఉద్యోగం గాలికి వదిలేశారనీ హెద్దెవా చేశారు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత బంధు టిఆర్ఎస్ కార్యకర్తలకే దక్కాయి తప్ప ఇంకేమి లేదని అన్నారు,పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్య త్తు అంధకారమైంది కానీ కెసి ఆర్ ఊహాదింపుడు మాటలతో మళ్ళీ ప్రజల ముందుకు వస్తు న్నాడు కావున ఓటు అమ్ముకో కుండా పాలకపక్షాలను నిలదీ యాలని ప్రజలకు పిలుపుని చ్చారు, ఎన్నికల ద్వారా ప్రజ లకు ఒరిగిందేమీ లేదని పోరా టం ద్వారానే ప్రజల బతుకులు మారుతాయని అవి విప్లవ పార్టీ ద్వారానే సాధ్యమవుతుం దని అన్నారు, భూమి బుక్తి విముక్తి కోసం సాగే పోరాటా లలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో శ్రీశైలం, యుగం ధర్, జీవన్,దేవులపల్లి మంగన్న,బుర్కా బుచ్చి రాములు,మద్దెల వెంకటేష్, సురేందర్, సోమన్న,పసునూరి రాజమల్లు,నరేష్, సమ్మక్క, సుభద్ర, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్లు వారి ఓటును స్వేచ్ఛగా వినియోగించుకోవాలి

**-సీఐ శశిధర్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 4(అక్షరంన్యూస్) గంభీరావుపేట మండలంలో నాగంపేట్,లింగన్నపేట్,కొత్తపల్లి,ముచ్చర్ల,గ్రామాల్లో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సీఐ,ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు బలగాలు కవాతు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసం కల్పించడానికి కవాతు నిర్వహించినట్లు తెలిపారు.శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఈ కవాతులో ఎస్సై మహేష్,పోలీస్ సిబ్బంది బిఎస్ఎఫ్ సాయుధ బలగాలు పాల్గొన్నారు.



## 8 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 4 (అక్షరం న్యూస్)**

పేకాట శిబిరం పై దాడి చేసి 8 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఈ ఘటన మండలంలోని ధర్మారం గ్రామ శివారు పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామ శివారులో పేకాట శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అందిన పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ మేరకు 8 మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.30,840 నగదు, 8 సెల్‌ఫోన్లు,6 ద్విచక్ర వాహనాలు, ప్లేయింగ్ కార్డ్సు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో ముల్కనూర్ గ్రామానికి చెందిన రాగిని కుమారస్వామి, సింగసారపు సురేష్, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన కాలేరు శంకరయ్య, దస్తరి రాజు,అత్తి కనకయ్య, ధర్మారం గ్రామానికి చెందిన రెడ్డి సమ్మయ్య, పప్పు వెంకటేశ్వర్లు, గుర్రపు వెంకన్న ఉన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609